సాహిత్యం
గత వారం రోజుల్లో వెలువడ్డ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 36, పేజీలు : 12 వెల : 6.50


తీహార్ జైలులో తొలిరోజు సిసోడియా 2లో

నాగాలాండ్, మేఘాలయ కొత్త సిఎంల ప్రమాణం

# లిక్కర్.. పిళ్లై అరెస్టు



## వారం రోజుల ఇడి కస్టడీ

### మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

### రిమాండు రిపోర్టులో కవిత పేరు ప్రస్తావన

### తాను కవిత బినామీగా ఉన్నట్లు అంగీకరించిన పిళ్లై

### సౌత్‌గ్రూపు నుంచి ఆప్ నేతలకు అందిన వందకోట్లు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ కేసుకు సంబంధించి 17వ నిందితుడుగా వున్న హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని ఈడీ అధికారులు సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరు వాత అరెస్టు చేశారు. మంగళవారం మధ్యాహ్నం పిళ్లైను ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి వారం రోజుల కస్టడీకి కోరగా అందుకు నా్యయస్థానం అంగీకరించింది. ఇదే సమయంలో ఈ కేసులో ఈడీ అధికారులు పిళ్లై అరెస్టుకు సంబంధించి కోర్టుకు సమర్పించిన రిమాండు రిపోర్టులో సిఎం కెసిఆర్ తన య ఎంఎల్‌సి కవిత పేరును మరోసారి ప్రస్తావించారు. తాను కవితకు బినామిగా వున్నట్లు పిళ్లై అంగీకరించాడని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈడీ అధికారుల అరెస్టుల పర్వం కొనసాగుతూనే వుంది, ఈ కేసుకు సంబంధించి ఇటీవలే ఎపికి చెందిన వైకాపా ఎంపిమాగుంట శ్రీ నివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డిని ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కేసులో ఓవైపు రాఘవ రెడ్డి విచారణ కొనసాగుతుండగానే సోమవారం రాత్రి ఈడీ అధికారులు హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లైని సుదీర్ఘ విచారణ తరువాత అరెస్టు చేశారు. ఇప్పటి వరకు పలు దఫాలుగా 39 సా ర్లు పిళ్లైను ఈడీ అధికారులు విచారించగా సోమవారం సాయంత్రం 40వ సారి విచారణకు పిలిచి అర్థరాత్రి సమయంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టు చే స్తున్నట్లు ప్రకటించారు. అనంతరం వెంట వెంటనే చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఈడీ అధికారులు భారీ భద్రత మధ్య పిళ్లైని ఢి ల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం పిళ్లై అరెస్టుకు సంబంధించిన రిమాండు రిపోర్టును కోర్టుకు సమర్పించి ఈ కేసులో అతన్ని మరింతగా వి చారించాల్సి వున్నందున వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది.కాగా పిళ్లై అరెస్టుకు సంబంధించి ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించిన 17 పేజీల ≫2



మహిళా సాధికారతే

# ప్రభుత్వ లక్ష్యం

### వారు అన్నిరంగాల్లో పురోగమిస్తేనే దేశాభివృద్ధి సంపూర్ణం

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి7:** సమాజంలో సగభాగమైన స్త్రీలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశాభివృద్ధి సంపూర్ణమౌతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. 'యత్ర నార్యస్తు పూజ్యంతే,రమంతే తత్ర దేవతాః' అనే ఆర్యోక్తికి అనుగుణంగా సామాజిక విలువలను మరింతగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. మార్చి 8 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహిళందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పురుషునితో సమానంగా అవకాశాలను అందిపుచ్చుకుంటూ విభిన్న రంగాలలో మహిళలు సాధిస్తున్న అపూర్వమైన విజయాలు నారీ శక్తిని చాటుతున్నాయని సిఎం అన్నారు. స్త్రీ శక్తిని చాటే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు,వారి గౌరవాన్ని పెంపొందిస్తూ, స్త్రీజనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తున్నదన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులైన మహిళలకు ప్రత్యేక సెలవును మంజూరు చేసి మహిళలను సమున్నతంగా గౌరవించుకుంటున్నామని తెలిపారు. తొమ్మిదేండ్ల పాలనలో ≫2

# మానేరు మింగేసింది

### నీట మునిగి ముగ్గురు విద్యార్థుల మృతి

### హోలీ వేడుకల్లో విషాదం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** వారు ముగ్గురు స్నేహితులు, తల్లిదండ్రులు 15 ఏళ్ళ క్రితం ఉపాధీ నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోనిఒంగోలు జిల్లా నుంచి కరీంనగర్‌కు వలస వచ్చారు. ≫2

# నేటి నుంచి 'ఆరోగ్య మహిళ'

### 100 పిహెచ్‌సిలలో ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 07, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నేటి(బుధవారం) నుంచి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రంలోని మహిళల ఆరోగ్య పరిరక్షణకై ముఖ్యమంత్రి కేసీఆర్ ఈవిప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)లో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రతీ మంగళవారం పీహెచ్‌సీల్లో మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అక్కడి కక్కడే తగు మందులు ఇవ్వడంతోపాటు అవసరమైన వారిని రెఫరల్ ఆసుపత్రులకు పంపిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ అన్ని వయస్సుల మహిళలకు 57 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తారు. ప్రధానంగా 8ప్యాకేజీలుగా విభజించిన ఈ ఆరోగ్య మహిళా ≫2

బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా

# వెంకట్రామిరెడ్డి, దేశపతి, నవీన్

### 9న నామినేషన్ దాఖలు


వెంకట్రామిరెడ్డి


దేశపతి శ్రీనివాస్


నవీన్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి7:** రాష్ట్ర శాసనమండలి ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. అభ్యర్థులుగా చల్లా వెంకట్రామిరెడ్డి, దేశపతి శ్రీనివాస్, కుర్మయ్యగారి నవీన్‌కుమార్‌లను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఖరారు చేశారు. ఈ మేరకు వీరిని ఈనెల 9వ తేదీన నామినేషన్ వేయాల్సిందిగా కెసిఆర్ సూచించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చూసుకోవాల్సిందిగా అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ≫3





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and corporate/ISL offer (wherever applicable). Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.

# నాగాలాండ్ సిఎంగా రియో ప్రమాణం

## హాజరైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, జెపి నడ్డా



మంగళవారం రియో ప్రమాణస్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ

**కోహిమా, మార్చి7:** నాగాలాండ్ ముఖ్యమంత్రిగా ఎన్‌డిపిపి నేత నీఫియు రియో మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణం చేయడం ఇది ఐదోసారి. ఉపముఖ్యమంత్రులుగా టిఆర్ జెలియాంగ్(ఎన్‌డిపిపి), యాన్‌తుంగో పాట న్(బిజెపి) ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర బిజెపి చీఫ్ టెమ్‌జెన్ ఇమ్నా అలోంగ్, నాగాలాండ్‌లో తొలిసారిగా ఎన్నికైన ఇద్దరు మహిళల్లో ఒకరైన సల్హౌతుయోనువో క్రూసేకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కోహిమాలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, అసోం సిఎం హిమంతబిశ్వశర్మ, నాగాలాండ్ గవర్నర్ ల గణేశన్ పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిపిపి,బిజెపి కూటమికి 37 స్థానాలు వచ్చాయి. ఆ రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాల సంఖ్య 60.

# మేఘాలయలో కొలువుతీరిన సంగ్మా సర్కార్

## హాజరైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా

**షిల్లాంగ్, మార్చి 7:** మేఘాలయలోనూ కొత్త సర్కార్ మంగళవారం కొలువుతీరింది. ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) చీఫ్ కాన్రాడ్ సంగ్మా ప్రమాణస్వీకారం చేశారు. షిల్లాంగ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు. కాన్రాడ్ సంగ్మా ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టడం వరుసగా ఇది రెండోసారి. సంగ్మా మంత్రి వర్గంలో ఎన్‌పిపికి చెందిన ప్రెస్టోన్ టిన్‌సాంగ్, ఎస్.ధర్‌లు ఉపముఖ్య మంత్రులుగా ప్రమాణం చేశారు. బిజెపికి చెందిన అలెగ్జాండర్ లాలూహెక్, యుడిపికి చెందిన పాల్ లింగ్డో, కిర్మెన్‌షిల్లా, హెచ్‌ఎస్‌పిడిపికి చెందిన షక్లియార్ వార్జ్రీ మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో ఆ రాష్ట్ర గవర్నర్ ఫాగు చౌహాన్ ప్రమాణం చేయించారు. 60 స్థానాలున్న మేఘాలయలో సంగ్మా పార్టీ ఎన్‌పిపి 26 స్థానాల్లో గెలవగా, 2 స్థానాలున్న బిజెపి, ఇద్దరు స్వతంత్రులు,11 స్థానాలున్న యుడిపి, 2 స్థానాలున్న పిడిఎఫ్,హెచ్‌ఎస్ పిడిపికి చెందిన ఇద్దరు సభ్యులు ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.



మంగళవారం మేఘాలయ సిఎంగా ప్రమాణం చేసిన సంగ్మాను అభినందిస్తున్న ప్రధాని మోడీ

# లిక్కర్.. పిళ్లై అరెస్టు

రిమాండు రిపోర్టులో అనేక సంచలన విషయాలను వెల్లడించారు. బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ కవితకు పిళ్లై బినామీగా వున్నాడని, ఈ విషయాన్ని అ తను అంగీకరించాడని అందులో ఈడీ అధికారులు వివరించారు. ఇండో స్పిరిట్ కంపె నీలో పిళ్లై భాగస్వామిగా వున్నాడని, ఢిల్లీ రాష్ట్ర లిక్కర్ పాలసీకి సంబం ధించి జ రిగిన అన్ని సమావేశాల్లో అతను పాల్గొన్నాడని ఈడీ అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కంపెనీలో పిళ్లై 3.5 కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టినట్లు కాగితాలపై వుందని ఈడీ అధికారులు కోర్టుకు వివరించారు. ఇలా చేయడం కవిత ఆదేశాల మేరకే జరిగిందని ఈడీ అధికారులు తెలిపారు. ఇందుకుగానూ ఈ స్కాంలో పిళ్లైకి కో టి రూపాయల నజరానాగా అందిందని ఈడీఅధికారులు తెలిపారు. నేరపూరిత ధనప్రవాహం గురించి పిళ్లైని మరింతగా విచారించాల్సి వుందని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో హవా లా ద్వారా డబ్బుల పంపిణీ జరిగినట్లు తేలినందున ఈ కోణంలోనూ పిళ్లైని విచారించాల్సి వుందని ఈడీ అధికారులు తమ రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో తాను కవిత ప్రతిని ధిగా వున్నట్లు పిళ్లై గతంలో అనేకసార్లు వెల్లడించాడని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. తాను కవిత ఆదేశాల మేరకే లిక్కర్ స్కాంలో పనిచేశానని పిళ్లై చెప్పినట్లు ఈడీఅధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు సమీర్ మహేంద్రుతో కలిసి పిళ్లై సమావేశాలకు హాజరయ్యాడని, గోరంట్ల బుచ్చిబాబుతో పిళ్లై వాట్సాప్ చాట్‌లు నిర్వహించా డని ఈడీ అధికారులు రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో కీల కమైన సౌత్ గ్రూప్ చెల్లించిన వంద కోట్ల రూపాయల కిక్‌బ్యాక్‌నిధుల పంపిణీలో పిళ్లై ప్రధాన పాత్ర వహించాడని ఈడీ అధికారులు తెలిపారు. ఈ నిధులు ఆప్ నేతలకు అందిందని తమ విచారణలో తేలిందని ఈడీ అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసులో బుచ్చిబాబు, పిళ్లైని ఏకకాలంలో విచారించా ల్సిన అవసరం వుం దని రిమా ండు రిపోర్టులో ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లైని ఇంతకు ముందు 39 రోజుల పాటు విచారణ జరిపినా అనేక విష యాలకు సంబంధించి అతను దాటవేత సమాధానాలు చెప్పాడని, తప్పిం చుకునే యత్నం చేశాడని ఈడీ అధికారులు తెలిపారు. ఈడీ అధికారుల రిమాం డు రిపోర్టు సమర్పణ సమయంలో పిళ్లై తరపు న్యాయవాది కూడా కోర్టులో హాజరై తన వాదనలను వినిపించారు. పిళ్లై అరెస్టు పూర్తిగా అక్రమమని, ఈడీ అధికారులు చెబుతున్నదంతా అబద్ధమని న్యాయవాది తెలిపారు. ఈడీ అధికారుల విచారణకు తన క్లయింట్ పూర్తిగా సహకరించాడని, వీటిని రికార్డు కూడా చేశారని, ఇప్పుడు సహకరించలేదనడం నిజం కాదని పిళ్లై తరపు నా య్యవాది తె లిపారు. తన క్లయింట్ థైరాయిడ్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, వైద్యం అందించాలని న్యాయవాది కోరారు. ఈ విషయం లో రౌస్ అవెన్యూ కోర్టు జోక్యం చేసుకుంటూ పిళ్లై అరెస్టులో ఎందుకు ఆలస్యం అయిందని ఈడీని ప్రశ్నించింది. ఈ ఆలస్యం కావాలని జరిగిందా..? మరేదైనా కారణం వుందా.? అని కోర్టు ప్రశ్నించింది. దీనికి ఈడీ అధికారులు సమాధానం ఇస్తూ ఈ కేసులో పిళ్లై లావాదేవీలకు సంబంధించిన సాక్షాలు తమకు అందడంలో ఆలస్యం అయ్యిందని, ఈ కారణంతోనే పిళ్లై అరె స్టు జరిగిందని ఈడీఅధికారులు తెలిపారు. పిళ్లై నేరం చేసినట్లు ఆధారాలు వున్నట్లు తేలితే వెంటనే అరెస్టు చేయకుం డా విచారణ కు రోజుల తరబడి పిలవడం ఎందుకని కోర్టుప్రశ్నించింది. పిళ్లైకి వైద్యసేవలుఅందించాలని, న్యాయ వాదులతో పాటు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతిం చాలని ఈడీఅధికారులను కోర్టు ఆదేశించింది. దీంతో పాటు భార్య, బావమరిది ని కలిసేందుకు కూడాకోర్టు అనుమతించింది. ఇదే సమయంలో పిళ్లై విచారణను పూర్తిగా వీడియో రికార్డు చేయాలని కోర్టు ఆదేశించింది. పిళ్లై అరెస్టుతో లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన వారి సంఖ్య 11కు చే రింది.

**మరికొందరు అరెస్టుకు రంగం సిద్ధం...?**

కాగా లిక్కర్ స్కాంలో హైదరాబాద్‌వాసి అరుణ్ రామచంద్ర పిళ్లై అరెస్టు తరువాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ కేసులో తెలంగాణకు చెందిన మరింత మంది అరెస్టయ్యే వీలుందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ కేసులో అరెస్టయిన వారిలోతెలంగాణకు చెందిన వారేఎక్కువగా వుండడం గమనార్హం. అభిషేక్ బోయినపల్లి, గోరంట్లబుచ్చిబాబు, శరత్‌చంద్రా రెడ్డిలు అరెస్టవగా వీరితోకలిసి గోల్‌మాల్ నిర్వహించిన ఢిల్లీవాసులు సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్‌లు కూడా అరెస్టవడం తెలిసిందే. కాగా ఇంతకు ముందు పిళ్లైకి సంబంధించి నగర శివార్లలోని వట్టినాగులపల్లిలో గల2.2 కోట్ల రూపాయల విలువైన భూమినిఈడీజప్తు చేసింది. ఆయన కార్యాలయంలో, ఇంట్లో అనేకసా ర్లు సోదాలునిర్వహించి పెద్దఎత్తున పత్రాలను జప్తుచేసింది. పిళ్లైఅరెస్టు సంద ర్భంగా ఈడీ అధికారులు బిఆర్‌ఎస్ ఎం ఎల్‌సి కవిత పేరును ప్రస్తావించడం గమనార్హం. ఈ కేసులో నిందితులుగా వున్న కొందరు ఇప్పటికే ముందస్తు బెయిలు పొందగా ఇంకొందరు ముందస్తు బెయిలు కోసం పిటిషన్లు దాఖలు చేశారు. వీరి విషయంలో ఈడీ ఎలా వ్యవహరిస్తుందనేది చూడాల్సి వుంది.

**SINGAM KUIL GREEN TUESDAY**
**DrawDate on:07/03/23**

| DAY - SINGAM SERIES Dr No:177 | DAY - KUIL SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 177736 | 1st Prize Rs.100000/- 649542 |
| 2nd Prize Rs.7000/- 30290 | 2nd Prize Rs.7000/- 38438 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13032 13618 36507 39668 47524 | 09106 17066 18712 20993 26705 |
| 48584 52634 61568 65867 70200 | 32720 38646 58613 62012 80694 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0042 0790 0969 2296 2914 2921 5722 | 0005 3527 5150 6119 6175 6696 6716 |
| 5782 6451 9201 | 6748 7569 9837 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0116 0372 1331 5633 7063 7551 7970 | 0110 1638 3882 4016 4221 7046 7328 |
| 8296 8502 9184 | 7770 7878 9625 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0169 1517 2908 4206 6079 7735 8962 | 0012 2090 4245 5181 6219 7825 8904 |
| 0192 1608 2930 4356 6153 7764 9063 | 0136 2133 4260 5189 6222 7975 9065 |
| 0360 1679 2974 4403 6273 7865 9151 | 0168 2360 4263 5228 6291 7981 9154 |
| 0387 1719 2975 4522 6372 7988 9214 | 0634 2543 4305 5251 6411 8001 9178 |
| 0643 1962 3116 4642 6550 8029 9349 | 0711 2808 4391 5377 6415 8045 9190 |
| 0725 2175 3191 4683 6574 8030 9588 | 0820 2974 4418 5416 6538 8066 9240 |
| 0864 2297 3195 4736 6645 8061 9769 | 0824 3332 4421 5428 6688 8154 9243 |
| 0949 2389 3202 4749 6749 8127 9812 | 1061 3361 4515 5523 6784 8320 9261 |
| 1023 2484 3309 4765 6831 8396 9880 | 1192 3539 4609 5550 6965 8356 9355 |
| 1094 2562 3327 4984 7003 8507 9998 | 1194 3634 4712 5716 6969 8529 9885 |
| 1109 2677 3528 4985 7025 8643 | 1206 3665 4713 5800 7142 8583 |
| 1250 2687 3813 5112 7198 8708 | 1725 3766 4740 5853 7149 8676 |
| 1265 2750 3940 5292 7288 8806 | 1747 3919 4813 5885 7205 8774 |
| 1424 2836 3963 5959 7326 8918 | 1830 3945 4839 6184 7287 8857 |
| 1480 2846 4133 6051 7720 8919 | 1877 4206 5138 6212 7526 8890 |

**ROSA DEAR SUPER TUESDAY**
**DrawDate on:07/03/23**

| DAY - ROSA SERIES Dr No:177 | DAY - DEAR SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 412975 | 1st Prize Rs.100000/- 783398 |
| 2nd Prize Rs.7000/- 11998 | 2nd Prize Rs.7000/- 65666 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01126 09574 15916 37683 49767 | 13319 15671 35988 37994 38263 |
| 52131 66568 76009 90926 95503 | 42924 54142 55998 68625 98559 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1541 2998 3497 3695 4629 4762 7160 | 3665 3832 4163 4576 4965 5082 6288 |
| 7242 9023 9781 | 6694 7099 9438 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1521 2339 3399 3600 6360 6479 7241 | 0188 0597 2965 3305 3668 3862 4275 |
| 8254 9124 9702 | 6268 7410 9355 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0138 1782 2967 3805 5404 6833 8588 | 0236 1347 2937 4482 6573 8154 9221 |
| 0191 1800 3006 3861 5413 6965 8736 | 0277 1594 2997 4736 6652 8304 9241 |
| 0234 1868 3036 3997 5560 7039 8973 | 0299 1828 3272 4829 6661 8780 9289 |
| 0301 2006 3117 4211 5709 7167 8981 | 0337 1990 3275 5030 6863 8840 9337 |
| 0354 2362 3125 4445 5726 7301 9266 | 0453 1992 3620 5089 7064 8859 9406 |
| 0401 2383 3227 4489 5736 7415 9415 | 0535 2129 3870 5101 7170 8881 9762 |
| 0419 2503 3230 4793 5737 7419 9433 | 0670 2188 3887 5155 7236 8883 9784 |
| 0759 2508 3347 4860 5820 7936 9810 | 1086 2280 3936 5185 7265 8904 9851 |
| 0812 2515 3427 5078 5920 8065 9828 | 1170 2343 4115 5492 7538 9048 9875 |
| 1207 2627 3462 5109 6145 8222 9842 | 1243 2581 4168 5547 7619 9090 9984 |
| 1244 2695 3504 5262 6167 8236 | 1246 2654 4284 5561 7705 9091 |
| 1267 2785 3615 5296 6226 8269 | 1273 2830 4288 5627 7732 9112 |
| 1444 2795 3666 5353 6228 8301 | 1280 2845 4413 6419 7735 9129 |
| 1454 2861 3760 5387 6343 8468 | 1283 2849 4425 6475 7983 9132 |
| 1780 2865 3804 5397 6561 8536 | 1318 2928 4470 6558 8134 9173 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
**DrawDate on:07/03/23**

| DAY - THANGAM SERIES Dr No:177 | DAY - VAIRAM SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.100000/- 539159 | 1st Prize Rs.50000/- 358247 |
| 2nd Prize Rs.7000/- 89736 | 2nd Prize Rs.7000/- 97613 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07277 18714 25376 34881 47806 | 04793 18708 30604 44985 59109 |
| 79937 81278 85259 91102 94278 | 73409 76784 78984 87954 90807 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0093 1359 3281 3426 3894 5899 6487 | 0483 0986 1166 2356 3969 8208 8498 |
| 7008 7184 8974 | 9477 9528 9843 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0114 0116 0738 0871 3344 4134 4581 | 1159 1903 2448 2842 5120 6047 6959 |
| 6586 6629 8559 | 7438 7669 8789 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 1361 2857 3739 5314 7030 8624 | 0015 1720 3171 5209 6173 7505 9173 |
| 0172 1457 2916 3750 5402 7049 8658 | 0116 1905 3248 5482 6223 7671 9205 |
| 0468 1649 2964 3878 5428 7143 8865 | 0362 1958 3253 5530 6420 8166 9237 |
| 0500 1682 3020 4037 5439 7320 8875 | 0502 1981 3330 5588 6482 8172 9362 |
| 0582 1860 3067 4162 5445 7325 9207 | 0632 2061 3365 5596 6688 8218 9409 |
| 0671 1959 3089 4412 5598 7364 9332 | 0767 2346 3598 5705 6696 8513 9468 |
| 0688 2215 3197 4467 5897 7466 9378 | 0890 2410 3664 5708 6703 8543 9514 |
| 0818 2255 3208 4574 5933 7538 9570 | 0944 2424 3783 5726 6711 8596 9620 |
| 0945 2416 3222 4645 6078 7727 9606 | 1037 2669 3821 5733 6924 8693 9665 |
| 0986 2557 3259 4878 6131 7978 9732 | 1142 2827 4188 5918 6946 8783 9746 |
| 1083 2642 3303 4948 6365 8016 | 1274 2957 4413 5935 7265 8828 |
| 1135 2700 3368 4976 6497 8326 | 1459 2982 4685 6033 7295 8894 |
| 1207 2775 3410 5036 6511 8331 | 1489 2990 4820 6049 7303 9051 |
| 1270 2807 3664 5101 6742 8521 | 1672 3000 5016 6075 7434 9133 |
| 1323 2856 3696 5277 6958 8564 | 1689 3152 5074 6114 7445 9172 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
**DrawDate on:07/03/23**

| DAY - NALLANERAM SERIES Dr No:177 | DAY - MANI SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 354913 | 1st Prize Rs.50000/- 682803 |
| 2nd Prize Rs.7000/- 17328 | 2nd Prize Rs.7000/- 45220 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04051 21357 29558 43331 46325 | 16901 19010 25628 54405 56642 |
| 54517 64758 69910 74922 94960 | 61074 61248 76296 87665 90993 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0531 0608 1224 1708 4813 5480 6105 | 2752 4649 4826 5363 6722 6928 7426 |
| 6778 7638 8603 | 8179 8784 9921 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0914 2372 3111 4232 4563 5034 5740 | 1469 2233 2682 3064 3230 5470 6802 |
| 7618 7997 9196 | 7135 8249 8481 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1873 3355 4639 6293 7909 9388 | 0025 1398 2921 4364 6230 7441 9165 |
| 0222 2052 3367 4658 6341 8081 9401 | 0052 1505 3013 4493 6232 7920 9315 |
| 0332 2100 3607 4667 6425 8110 9568 | 0102 1610 3058 4496 6979 7976 9461 |
| 0493 2297 3628 4999 6544 8125 9641 | 0139 1614 3168 4715 6998 8008 9499 |
| 0748 2545 3638 5094 6776 8141 9663 | 0275 1725 3384 5024 7008 8079 9528 |
| 1231 2571 3650 5369 6867 8251 9738 | 0531 1825 3390 5340 7100 8254 9620 |
| 1253 2647 3743 5378 7016 8312 9750 | 0736 1927 3444 5357 7110 8255 9680 |
| 1259 2769 3925 5496 7128 8343 9765 | 0791 2289 3710 5393 7174 8305 9699 |
| 1276 2773 3936 5549 7361 8537 9945 | 0823 2409 3774 5504 7186 8330 9748 |
| 1424 2860 3954 5624 7520 8662 9995 | 0916 2518 3801 5627 7187 8510 9924 |
| 1505 2958 3986 5760 7606 8710 | 1083 2568 3829 5652 7203 8580 |
| 1512 3130 4255 5830 7688 8753 | 1115 2614 3869 5694 7255 8825 |
| 1553 3273 4283 5988 7708 8898 | 1208 2728 4066 5931 7327 8874 |
| 1695 3303 4323 6194 7721 9116 | 1291 2822 4089 6053 7356 9114 |
| 1870 3329 4409 6207 7861 9208 | 1321 2881 4138 6113 7414 9127 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
**DrawDate on:07/03/23**

| DAY - KUMARAN SERIES Dr No:177 | DAY - VISHNU SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.50000/- 448330 | 1st Prize Rs.50000/- 752448 |
| 2nd Prize Rs.7000/- 37790 | 2nd Prize Rs.7000/- 37371 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03800 17227 21282 24874 26865 | 09102 22322 26127 27100 32105 |
| 32207 36769 57739 65351 78811 | 35351 36216 48564 81807 96714 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0471 0592 1028 5139 6755 7137 8053 | 0110 0720 0770 1485 1591 5192 5205 |
| 8355 9656 9825 | 7049 7862 8551 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0319 0758 1549 2172 2640 2855 2926 | 0041 1445 1903 3708 3820 6426 6792 |
| 6300 6800 9492 | 6923 7891 7951 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1265 3175 4727 5952 7488 8731 | 0129 1030 2842 4344 5909 7777 9040 |
| 0016 1303 3196 4789 6069 7510 9028 | 0152 1469 2864 4491 5999 7810 9131 |
| 0024 1554 3240 4961 6172 7600 9278 | 0178 1503 2928 4538 6044 7901 9169 |
| 0028 1765 3412 5095 6221 7695 9310 | 0192 1714 3575 4696 6055 8052 9497 |
| 0114 1798 3533 5159 6234 7717 9402 | 0258 1773 3654 4706 6209 8165 9627 |
| 0244 1866 3669 5176 6652 7782 9418 | 0410 1922 3672 4838 6224 8203 9700 |
| 0428 2034 3881 5228 6712 7926 9508 | 0431 2143 3746 4879 6229 8297 9715 |
| 0512 2176 3949 5321 6772 8012 9578 | 0629 2377 3782 4894 6295 8560 9778 |
| 0734 2327 4031 5426 6799 8051 9780 | 0702 2419 3995 5057 6562 8755 9882 |
| 0764 2523 4170 5470 7078 8069 9854 | 0714 2440 4115 5104 6868 8760 9991 |
| 0907 2586 4208 5621 7263 8185 | 0802 2476 4138 5191 6985 8851 |
| 0950 2656 4255 5643 7291 8331 | 0879 2488 4154 5250 7127 8963 |
| 0967 2831 4341 5757 7300 8369 | 0978 2512 4216 5386 7295 8964 |
| 1005 2950 4475 5855 7357 8471 | 0981 2517 4232 5583 7437 9001 |
| 1247 3000 4526 5898 7440 8473 | 1007 2554 4262 5882 7442 9004 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
**DrawDate on:07/03/23**

| SWARNALAXMI SERIES Dr No:177 | DAY - LION SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 514940 | 1st Prize Rs.50000/- 946349 |
| 2nd Prize Rs.7000/- 47117 | 2nd Prize Rs.7000/- 13730 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14626 25705 36530 47829 58423 | 13204 24449 35252 46452 57174 |
| 69746 71286 82304 93444 93926 | 57992 68540 79926 81891 92519 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0495 3148 3335 3570 4237 4965 7251 | 0118 1345 1548 2093 2617 3839 4021 |
| 8043 8568 8788 | 4903 5133 5403 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0835 1231 1332 1727 2627 3424 5824 | 0067 0462 1826 2654 6431 7655 8039 |
| 5980 6255 7763 | 8942 9238 9662 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 1285 2522 4147 5633 7744 9092 | 0108 1237 3297 4983 5894 6965 8853 |
| 0266 1345 2546 4203 5766 7747 9117 | 0128 1417 3308 5120 5926 6983 8897 |
| 0298 1372 2560 4205 6056 7793 9181 | 0183 1456 3496 5167 6003 7316 9041 |
| 0318 1500 2597 4290 6763 7854 9460 | 0334 1740 3830 5225 6121 7614 9045 |
| 0360 1537 2653 4337 6779 7907 9552 | 0589 2142 3900 5354 6347 7615 9172 |
| 0402 1591 2760 4547 6940 7997 9565 | 0644 2153 3908 5417 6355 7653 9464 |
| 0456 1693 2891 4578 7042 8002 9687 | 0730 2230 4125 5608 6464 7784 9525 |
| 0555 1879 2911 4647 7290 8215 9768 | 0772 2232 4139 5611 6541 7844 9579 |
| 0756 1882 2945 4731 7386 8498 9908 | 0945 2387 4219 5622 6585 7911 9882 |
| 0775 1941 2994 4831 7548 8582 9986 | 0969 2610 4276 5641 6590 7969 9984 |
| 0817 2003 3089 4863 7549 8642 | 0973 2621 4415 5667 6620 7978 |
| 1039 2404 3162 5384 7551 8678 | 1056 2666 4429 5717 6717 8108 |
| 1067 2466 3377 5492 7566 8681 | 1084 2752 4512 5847 6719 8237 |
| 1138 2475 3723 5494 7580 8750 | 1120 2822 4588 5855 6905 8349 |
| 1259 2479 4127 5540 7582 9083 | 1189 3146 4910 5876 6920 8612 |

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

మహిళల అభ్యున్నతి,సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ రాష్ట్రం మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని సిఎం తెలిపారు. ఆడబిడ్డ తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి ఆ బిడ్డ జననం,ఆరోగ్యం,రక్షణ, సంక్షేమం,విద్య,వివాహం, వికాసం,సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ ఆడబిడ్డను కంటికి రెప్పలా రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకుంటున్నదని సిఎం వివరించారు. మహిళా సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థవంతమైన కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సిఎం అన్నారు.

**ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలు**

గర్భిణులు,బాలింతల సంక్షేమానికి కెసిఆర్ కిట్ పథకం కింద లబ్దిదారులకు మూడు విడతలుగా మొత్తం రూ.12వేలు అందిస్తారు. ఆడపిల్లలకు జన్మనిస్తే ప్రోత్సాహకంగా ఆ తల్లికి మరో వెయ్యి రూపాయలు అదనంగా కలిపి రూ. 13వేలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం కింద ఇప్పటి వరకు ప్రయోజనం పొందిన లబ్దిదారులు 13,90,639 మంది కాగా, అందుకోసం చేసిన ఖర్చు రూ.1261.67 కోట్లు, గర్భిణుల్లో రక్తహీనత నివారణ, పోషకాహారం అందించే లక్ష్యంతో చేపట్టినే కెసిఆర్ న్యూట్రీషన్ కిట్ పథకం కింద గర్భిణులకు విడతల వారీగా పోషకాహార కిట్‌లను అందిస్తారు. మహిళల సంపూర్ణ రక్షణ కోసం,సామాజిక భద్రత కోసం దేశంలోనే ప్రప్రథమంగా షీ టీమ్ పేరుతో ప్రత్యేక పోలీస్ విభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గర్భిణులకు,బాలింతలకు,6 సంవత్సరాల లోపు చిన్నారులకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో 35,700 అండన్‌వాడీల ద్వారా ఆరోగ్య లక్ష్మీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఈ పథకం ద్వారా 1,73,85,797 మంది లబ్దిదారులు ప్రయోజనం పొందారు. గర్భిణులకు ఆసుపత్రులకు వెళ్లి రావడానికి అమ్మఒడి పేరుతో అమలు చేస్తున్న పథకం ద్వారా 22,19,504 మంది లబ్దిదారులు ప్రయోజనం పొందగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.166.19 కోట్లను ఖర్చు చేసింది. నేటి వరకు ఆసరా పెన్షన్ పథకం ద్వారా రాష్ట్రంలోని 1,52,050 మంది ఒంటరి మహిళలకు,రూ.1430 కోట్లను ప్రభుత్వం పెన్షన్‌గా చెల్లించింది. భర్తను కోల్పోయి వితంతువులగా మారిన 15,74,905 మంది మహిళలకు రూ.19,000.13 కోట్లు, 4,80,861 మంది మహిళా బీడీ కార్మికులకు రూ.5,393.19 కోట్లను పెన్షన్‌గా పొందారు.

కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ పథకం ద్వారా రూ.1,00,116లను ఆర్థిక సహాయంగా అందిస్తున్నది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 13,03,818 లబ్దిదారులకు రూ.11,775 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించింది. ఇప్పటివరకు 5,75,43,664 మంది మహిళలకు బతుకమ్మ చీరలను అందించింది. ఇందుకోసం రూ.1,536.26 కోట్లు ఖర్చు చేసింది. డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రాజెక్టులో పేద మహిళల పేరు మీద ఇండ్లను కేటాయిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.19,378.32 కోట్ల వ్యయంతో నిర్మితమైన 2.92 లక్షల గృహాలను మంజూరు చేసింది. స్థానిక సంస్థల్లో 50శాతం,మార్కెట్ కమిటీల్లో 33శాతం రిజర్వేషన్లను మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక మూలధన సహాయం, వ్యూహరచన, అభివృద్ధికి వీహబ్ ద్వారా సలహా,సూచనలు ఇవ్వడం జరుగుతున్నది. 2194 మంది మహిళల నేతృత్వంలో స్టార్టప్‌లతో పాటు చిన్న,మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ,గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.750 కోట్లకు పైగా వడ్డీలేని రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది. అభయహస్తం పథకం కింద రూ.546 కోట్ల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసి మహిళా వికాసం పట్ల తన చిత్తశుద్దిని రాష్ట్ర ప్రభుత్వం చాటుకున్నది.



రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సమక్షంలో మంగళవారం న్యూఢిల్లీలో కేడెట్ ట్రైనింగ్‌షిప్‌ల సేకరణ ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

# నేటి నుంచి 'ఆరోగ్య మహిళ'

కార్యక్రమంలో డయాగ్నస్టిక్స్, క్యాన్సర్ స్క్రీనింగ్, సరైన ఆహారం లేకుండా వచ్చే సమస్యలు, మూత్ర సంబంధిత సమస్యలు, మోనోపాజ్ సంబంధిత, కుటుంబ నియంత్రణ, ఇన్ఫర్టిలిటీ, మెన్స్టువల్ సమస్యలు, సుఖ వ్యాదులు, తక్కువ బరువు ఉన్న సమస్యలకు సంబంధించిన వైద్య పరీఓలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మొత్తం 20 పాథాలజికల్ లాబ్‌లలో నిర్వహిస్తారు. వీటితోపాటు బీపీ, షుగర్, అనీమియా పరీక్షలను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఈ పరీక్షల రిపోర్టులను 24 గంటల లోపే అందిస్తారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా 30 ఏళ్లపైబడ్డ మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేపడతారు. జిల్లా కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రుల్లో మమోగ్రామ్, కల్పోస్కోపీ, క్రియోథెరపీ, బయోప్సి, పాప్ స్మీయర్ పరీక్షలను నిర్వహిస్తారు. హైదరాబాద్‌లోని నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రుల్లో నిర్ధారిత క్యాన్సర్ మహిళలకు చికిత్సను అందిస్తారు. ఆరోగ్య మహిళా కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా హెల్ప్ డెస్క్ కియాస్కిలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎం, ఆశా వర్కర్‌లతోపాటు పేషంట్ కేర్ కార్యకర్తలను ఏర్పాటు చేస్తున్నారు. నేటి నుంచి ప్రారంభం కానున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారు.

# మానేరు మింగేసింది

ఇక్కడే పుట్టిన పిల్లలు కలిసి చదువుకుంటున్నారు. మంగళవారం హోళీ కావడంతో పండుగను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. రంగులు చల్లుకున్నారు. సాయంత్రం వరకు ఎంజాయ్ చేశారు. సాయంత్రం వేళ స్నానం చేసేందుకు మానేరు వాగు వద్దకు వెళ్ళారు. నదిలోని నీటి కుంటలో దిగగా లోతు తెలియకపోవడం, ఎవరికి ఈత రాకపోవడంతో ముగ్గురు నీట మునిగి మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం..... ఒంగోలు జిల్లా చిమకుర్తి మండలానికి చెందిన వారు 15 ఏళ్ళ క్రితం కరీంనగర్‌కు వచ్చారు. తల్లిదండ్రులు వలస కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వీరి పిల్లలు వీరాంజనేయులు (16), సంతోష్ (13), అనిల్ (14) స్థానికంగా చదువుకుంటున్నారు. మంగళవారం హోళీ పండుగ కావడంతో ముగ్గురు కలిసి పండుగ జరుపుకున్నారు. సాయంత్రం వరకు రంగులు చల్లుకున్నారు.

**స్నానం చేసేందుకు వెళ్లి..**

రంగులతో ఒళ్ళంతా నిండిపోవడంతో నగర శివారులోని మానేరు వాగులో స్నానం చేసేందుకు ముగ్గురు వెళ్ళారు. స్నానం చేసేందుకు బట్టలు ఒడ్డుపై నదిలో నీటి గుంతలో ఒకరి తర్వాత ఒకరు దిగారు. ఈ క్రమంలో లోతు ఎక్కువగా ఉండడంతో ఒక్కొక్కరుగా నీట మునిగారు. అక్కడే రివర్ ఫ్రంట్ పనులు చేస్తున్న కూలీలు వారిని గమనించారు.

రక్షించేందుకు ప్రయత్నించగా ఫలితం లేకపోయింది. స్థానికులు సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఈత గాళ్ళతో గాలించారు. ముగ్గురి మృతదేహాలు వెలికి తీశారు. ముగ్గురు విద్యార్థుల మృతి చెందిన వారి కొడుకులను చూసి రోదిస్తున్న కుటుంబ సభ్యులు.

## వారం - వర్జ్యం

**8-3-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర

పాడ్యమి రా.07-03; ఉత్తర తె.03-54

వర్జ్యం ఉ.09-50 ల 11-33

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సంతానాభివృద్ధి సంతృప్తిని స్తుంది. స్త్రీలకు ఖర్చులధికం.

**వృషభం:** సాహిత్య సభల్లో పాల్గొం టారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్ప ర్థలు. ధర్మ రక్షణకై కృషి చేస్తారు.

**సింహం:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం.

**తుల:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. మిత్రులను కలుసుకుంటారు.

**ధనస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవు తారు. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు స్వల్ప సమస్యలుంటాయి.

**మీనం:** కొత్త రుణాలు చేసి పాత రుణాలు తీరుస్తారు. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తీహార్ జైలులో తొలి రోజు సిసోడియా

## సీనియర్ సిటిజన్స్ సెల్‌లో ఏర్పాటు

### పొరుగునే కరుడు గట్టిన నేరస్తుల సెల్

**న్యూఢిల్లీ, మార్చి 7:** లిక్కర్ కుంభకోణంలో అరెస్టుచేసిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీ ష్ సిసోడియాను తీహార్‌జైలులోని సీనియర్ సిటిజన్ విభాగంలో ఉంచారు. 51 ఏళ్ల ఆప్ సీనియర్ నాయకుడు ఉన్న సెల్ పొరుగుననే కరుడుగట్టిన నేరస్తుల సెల్‌కూడా ఉందని తెలింది. అయితే ఆయన్ను ఉంచిన సెల్‌ను 24 గంటలపాటు సిసిటివి నిఘాలో ఉంచా రు. తీహార్‌ఒకటోనెంబరు జైలులోని తొమ్మి దోనంబరు వార్డులో సిసిటివిలు దండిగా ఉన్న సెల్‌లో ఉంచారు. సమీపభవిష్యత్తులో ఆయన తన సెల్‌లో మరొకరిని కూడా జతచేస్తామని అన్నారు. అదేవార్డులో కొందరు కరడుగట్టిన నేరస్తులు కూడా ఉన్నారని ఆప్ నేతలు ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నమే మనీష్‌ను తీహార్‌జైలుకు తీసుకువచ్చారు. కొన్ని వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయన్ను సెల్‌కు తరలించారు. ఆయనకు స్పర్శ్ కిట్‌ను అందచేసారు. ఆ కిట్‌లో టూత్‌పేస్టు, సోప్, టూట్‌బ్రష్ ఇతర రోజువారి అవసరాల ఉత్పత్తులు మాత్రమే ఉంటాయి. జైలులో మొదటిరోజు దినచర్యప్రకారం రాత్రి ఏడున్నర గంటలకు సిసోడియాకు చపాతి, అన్నం, ఆలూ కర్రీని అందించినట్లు జైలు అధికారులు తెలిపారు. జైలు నిబంధనావళిప్రకారం సిసోడియా ప్రస్తుతం విచారణ ఖైదీగానే కొనసాగుతారని, ఆయన తన వ్యక్తిగత దుస్తులు ధరించవచ్చని, మొదటిరోజు ఆయనకు అదనపు దుస్తులు కూడా అందచేసామన్నారు.



ల్యాండ్ ఫర్ జాబ్ కేసులో

## లాలూను ప్రశ్నించిన సిబిఐ

**న్యూఢిల్లీ, మార్చి 7:** ల్యాండ్ ఫర్ జాబ్ కేసులో ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్‌ను మంగళవారం సిబిఐ ప్రశ్నించింది. లాలూ కేంద్ర రైల్వేమంత్రిగా ఉన్నపుడు కొందరికి ఉద్యోగాలు ఇప్పించేందుకు వారి నుంచి లాలూ కుటుంబం భూములు, ఇతర ఆస్తులను లంచంగా తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. లాలూను విచారించేందుకు సిబిఐ అధికారులు ఆయన కుమార్తె మీసాభారతి ఇంటికి వెళ్లారు. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వంలో లాలూ రైల్వేమంత్రిగా పని చేశారు. 2008..2009 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామకాలు చేపట్టగా..లాలూ కుటుంబం లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. అందుకు సంబంధించి గతంలోనే సిబిఐ కేసు నమోదు చేసింది. లాలూతోపాటు ఆయన భార్య రబ్రీదేవి, మరో 14మంది నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేసింది. సోమవారం సిబిఐ..రబ్రీదేవిని ఆమె నివాసంలో ప్రశ్నించింది.

**మా నాన్నకు ఏమైనా అయితే**

**ఎవ్వరినీ వదలను : లాలూ కుమార్తె రోహిణి**

తన తండ్రిని సిబిఐ విచారించడం పట్ల లాలూ రెండో కూతురు రోహిణి ఆచార్య ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రికి ఏదైనా జరిగితే ఎవ్వరినీ వదలనని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు. తన తండ్రిని వేధిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇప్పుడు జరిగేదంతా గుర్తు పెట్టుకొని, టైం వచ్చినపుడు వాళ్ల పని పడ్తామని ఆమె హెచ్చరించారు. తన తండ్రికి ఏదైనా జరిగితే..ఢిల్లీ పీఠాన్ని కదిలించే శక్తి తమకు ఉందని రోహిణి అన్నారు. రోహిణి తన తండ్రి కిడ్నీలు చెడిపోగా, ఓ కిడ్నీని ఆయన కోసం ఇచ్చారు. సింగపూర్‌లో లాలూకు శస్త్ర చికిత్స జరిగింది. ప్రస్తుతం లాలూ తన పెద్ద కుమార్తె, ఎంపి మీసాభారతికి చెందిన ఢిల్లీ నివాసంలో ఉంటున్నారు.

## రామయ్య పెండ్లికొడుకాయెనే!

**భద్రాద్రి రామ.. వసంతరామ.. భద్రాద్రిరాముడి పెండ్లి పనులు ప్రారంభం**

**తొలిసారిగా మిథిలా స్టేడియం వద్ద తలంబ్రాల తయారీకి శ్రీకారం**

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా మంగళవారం డోలోత్సవం, వసంతోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి ముందుగా సోమవారం అంకురార్పణ చేశారు. ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు శోభకృత్‌నామకసంవత్సరం వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి నవాహ్నిక తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండగా అత్యంత ముఖ్యఘట్టమైన శ్రీసీతారామచంద్రస్వామి వారి వివాహ కార్యక్రమం అయిన శ్రీరామనవమి ఈ నెల 30వ తేదీన మిథిలాస్టేడియంలో నిర్వహించ నున్నారు. దీనిలో భాగంగా ఫాల్గుణ పౌర్ణమిని శుద్ధపౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం వసంతోత్సవం, డోలోత్సవం వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు తీర్ధబిందెలో పవిత్ర గోదావరి నదీ జలాలను మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి తీసుకుని వచ్చి అంకురారోపణ కార్యక్రమం నిర్వహించారు. అంతరాలయంలో అర్చక స్వాములు మూలవరులకు కుంభసంప్రోక్షణ గావించారు. తదుపరి ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకీలో దేవస్థాన అధికారులు, అర్చకులు ఆశేష భక్తజనం నడుమ గిరిప్రదక్షణ గావించి దేవస్థాన శ్రీస్వామి వారి కళ్యాణం జరిగే మిథిలాస్టేడియం ఎదురుగా గల ఉత్తరద్వారం తలుపుల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వేదికపై శ్రీస్వామి వారిని వేంచేపు చేశారు. ముందుగా ఆస్థాన హరిదాసులు రామదాసు, తూము నర్సింహాదాసు కీర్తనలను ఆలపిస్తుండగా అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు వసంతోత్సవ, డోలోత్సవ ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం కళ్యాణ తలంబ్రాలు కలుపు తంతును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం నవమి రోజు కళ్యాణ మహోత్సవంలో ఉపయోగించే కళ్యాణ తలంబ్రాల తయారీకి మంగళవారం రోజు శ్రీకారం చుట్టారు. ఆలయ పండితులు వారి సతీమణిలతో పాటు ముత్తయిదువులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. కళ్యాణానికి 180 క్వింటాల కళ్యాణ తలంబ్రాలను ఉపయోగించనుండగా తొలి రోజు అయిన సుమారుగా 20 క్వింటాల తలంబ్రాలను తయారు చేయనున్నట్లు దేవస్థాన అధికారులు తెలియజేశారు. అయితే రెండు దశాబ్దాల కాలం నుండి చిత్రకూట మండపంలో నిర్వహిస్తున్న ఈ తలంబ్రాల తయారీ కార్యక్రమం తొలిసారిగా మిథిలా స్టేడియం వద్ద నిర్వహించడం విశేషం. శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ ఏర్పాట్లకు ఆలయ వేదంపడితులు పసుపు కుమ్మలు రోటిలో కొట్టి శ్రీకారం చుట్టారు. శ్రీసీతారామచంద్రస్వామి వారిని పెళ్ళికూతురు, పెళ్ళి కొడుకుగా ముస్తాబు చేశారు. ఈ వేడుకను వందలాది మంది భక్తులు కనులారా తిలకించి పునీతులయ్యారు. అదేవిధంగా బేడా మండపంలో స్వర్ణలక్ష్మి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



భద్రాచలం రామయ్యను పుణ్యజలాలతో స్నానమాచరిస్తున్న దృశ్యం

## 13న జరగాల్సిన టిఎస్ సెట్ పరీక్ష 17న నిర్వహణ

ప్రకటించిన సెట్ సభ్యకార్యదర్శి మురళీకృష్ణ

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్- స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్)-2023కి సంబంధించి ఈ నెల 13న జరగాల్సిన పరీక్షను 17న నిర్వహించనున్నారు. ఈ నెల 13న హైదరాబాద్- మహబూబ్‌నగర్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పరీక్షను వాయిదా వేశారు.

వాయిదా వేసిన పరీక్షను ఈ నెల 17న నిర్వహించనున్నట్టు టీఎస్ సెట్-2023 సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ మురళీ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఈ నెల 14, 15 తేదిలోలన జరగాల్సిన పరీక్షలు యధావిధిగానే కొనసాగుతాయని స్పష్టం చేశారు. సెట్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 10 నుంచి తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చని ప్రకటనలో స్పష్టం చేశారు.

### పేదలకు ఔషధాల ఖర్చు తగ్గించడమే

## జనఔషధీ పథకం లక్ష్యం

● **కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



జనరిక్ మందుల దుకాణాన్ని పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త:** సామాన్యులకు వైద్యం,ఔషదాల ఖర్చు తగ్గించడమే ప్రధానమంత్రి భారతీయ జన ఔషదీపథకం లక్ష్యమని కేంద్రమంత్రికిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన జన ఔషది దివస్ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్రంలో అధికసేల్స్ చేసిన వారికి అవార్డులు అందజేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఏటా మార్చి 7వ తేదీన జన ఔషధి దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన జనరిక్ మందులను అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రధానమంత్రి భారతీయ జన ఔషది పథకాన్ని కేంద్రం ప్రారంభించిందన్నారు. పేదలకు,వెనకబడిన వర్గాలు, మధ్యతరగతి నరపజలకు నాణ్యమైన మందులు తక్కువ ధరకు అందించడమే దీని లక్ష్యమన్నారు. మొదట్లో ఒకజిల్లా కేంద్రానికి కనీసం ఒకజనరిక్ ఔషద కేంద్రం ఉండాలన్న సంకల్పంతో ప్రారంభించి ఆతర్వాత వాటి సంఖ్యను విస్తృతంగా పెంచిందన్నారు. 2017లో 3వేల జన ఔషధి కేంద్రాలు ఉండగా..మార్చి 2020 నాటికీ ఈసంఖ్య 6వేలకు పెరిగిందన్నారు. గత ఎనమిదేళ్లలో జన ఔషది కేంద్రాల ద్వారా ఔషదాల కొనుగోళ్లకు సంబంధించి ప్రజలకు దాదాపు 20వేల కోట్లు ఆదా అయ్యిందని తెలిపారు. పేదలకు తక్కువ ధరకే నాణ్యమై మందులు అందితంచాలన్న కేంద్ర ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమన్నారు. జన ఔషది సుగమ్ అనే మొబైల్ యాప్‌ద్వాఆ ..మన దగ్గర్లో ఎక్కడ ఈకేంద్రాలు ఉన్నాయో వాటి మందుల రేట్లు ఎంతో కూడా తెలసుకోవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో అనంతరం పక్కనే ఉన్న జనరికల్ మెడికల్ స్టోర్‌ను సందర్శించిన కిషన్‌రెడ్డి స్టోర్ యజమానితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బయట మెడికల్‌షాప్‌లో 200విలువ చేసే ఐసో సర్బైడ్ మందులను కేవలం 21రూపాయలకు కొనుగోలు చేసి ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించారు.

## ఫార్మా రాజధాని హైదరాబాద్

కేంద్ర సహాయమంత్రి డా. జితేంద్రసింగ్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 7, ప్రభాతవార్త:** ఆరోగ్యం, సంపదకు గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రసిద్ధి చెందుతుందని కేంద్ర సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. మంగళవారం తార్నాకలోని ఐఐసీటీలో వన్ వీక్ వన్ ల్యాబ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమాన్ని మంత్రి జితేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ ఫార్మాసిటి ప్రపంచంలోనే అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ ఫార్మా క్లస్టర్‌గా మారిందన్నారు. ఇది రీసర్చ్ అండ్ డెవలప్ మెంట్‌తో పాటు ఫార్మా ప్రొడక్ట్స్ తయారీపై మరింతగా దృష్టి సారించిందన్నారు. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 37 సీఎస్ఐఆర్ ల్యాబ్‌లల్లో ప్రతి ఒక్కటి విభిన్నమైన ప్రత్యేక రంగానికి అంకితం చేయబడిందన్నారు. 4500 మందికి పైగా సైంటిస్టుల సమూహంతో సీఎస్ఐఆర్ అమృత్ కాల్ లో గ్లోబల్ సెంటర్స్ ఆఫ్ ఇన్నోవేషన్‌గా ఉద్భవించగలదన్నారు. బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వాయురహిత గ్యాస్ లిఫ్ట్ రియాక్టర్ టెక్నాలజీ ఆధారిత ప్లాంట్ గురించి ప్రధాని ప్రముఖ రేడియో కార్యక్రమంలో మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐసీటీ సైంటిస్టులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

## థర్మల్ ప్లాంటుకు పునరుత్పాదక విద్యుత్ కొనాల్సిందే

నిబంధనలు సవరించిన కేంద్రం

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్లను కొత్తగా ఏర్పాటు చేయాలంటే ఇక నుండిపునరుత్పాదక విద్యుత్‌ను కొనడం తప్పనిసరి కానుంది. ఈ మేరకు వీటికి సంబంధించి ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003లోని టారిఫ్ పాలసీ 2016ని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సవరించింది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలను తాజాగా సవరించింది. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుండి ఏర్పాటు చేసే థర్మల్ పవర్ ప్లాంట్లకు ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. కొత్తగా థర్మల్ పవర్ ప్లాంటు ఏర్పాటు చేయాలంటే అందులో 40 శాతం వాటాకు సమానమైన పునరుత్పాదక విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది.

లేదంటే అంత మొత్తానికి సమానమైన విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుందని మారిన నిబంధనల్లో పేర్కొంది. వచ్చే ఏప్రిల్ 1 తర్వాత కోల్, లిగ్నైట్ ఆధారిత థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటే పునరుత్పాదక కొనుగోలు బాధ్యత కింద గ్రీన్ ఎనర్జీని ఉత్పాదక కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. లేదంటే థర్మల్ జనరేటింగ్ స్టేషన్ సామర్ధ్యంలో 40 శాతానికి సమానమైన పునరుత్పాదక విద్యుత్‌ను సేకరించి దాన్ని సరఫరా చేయాలని కేంద్ర మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ సవరించిన నిబంధనలు 2025 మార్చి 31 వరకూ అమల్లో ఉంటాయని తెలిపింది. 2025 సంవత్సరం తర్వాత ఏర్పాటు చేయబోయే ప్లాంట్లకు రెన్యూవబుల్ జనరేషన్ ఆబ్లిగేషన్ కింద 40 శాతం విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సి ఉండుటందని వెల్లడించింది. అయితే సొంత బొగ్గు గనులు కలిగిన విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఈ నిబంధన నుండి మినహాయింపు ఇస్తూ నిర్ణయం తీసుకుంది.

### శంకర్‌పల్లి మండలం జన్వాడలో దారుణం

## పెట్రోలు డబ్బు అడిగినందుకు కార్మికుడిపై దాడి

దెబ్బల ధాటికి ఘటనా స్థలంలోనే కుప్పకూలిన సంజయ్

**హైదరాబాద్ (నార్సింగి), మార్చి 7, ప్రభాతవార్త :** పెట్రోలు డబ్బులు అడిగిన కార్మికుడిపై దుండగులు దాడి చేయడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఈ దాడిలో ఒకరు దుర్మరణం చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దారుణం నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ శివకుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామంలో ఉన్న శ్రీ పద్మావతి పెట్రోల్ బంక్‌లో సంజయ్, చోటులు కార్మికులుగా పని చేస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి 12.గంటల ప్రాంతంలో జన్వాడ ప్రాంతానికి చెందిన మల్లేష్, అనూప్, నరేందర్‌లు ఈ పెట్రోల్ బంక్‌కు ఓ కారులో వచ్చి పెట్రోల్ పోయాలని అడిగారు. అప్పటికే బంక్‌ను బంద్ చేసిన కార్మికులు ముందు పెట్రోలు పోయలేమన్నారు. చాలా దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని, పెట్రోలు పోయాలని పదే పదే అడుగడంతో అక్కడ పని చేస్తున్న కార్మికులు సంజయ్, చోటులు పెట్రోల్ పోశారు. డబ్బులు అడుగడంతో డెబిట్ కార్డు ఇచ్చారు. అది పని చేయకపోవడంతో నగదు ఇవ్వాలని కోరారు. మమ్మల్నే డబ్బులు అడుగుతారా? అంటూ చోటుపై దాడి చేశారు. దీంతో పక్కనే ఉన్న మరో కార్మికుడు సంజయ్ అడ్డుకునేందుకు వెళ్లగా అతడిపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. ఈ దాడిలో బలమైన గాయాలైన సంజయ్ అక్కడే కుప్పకూలిపోయాడు. చోటుకు తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. దాడి అనంతరం ముగ్గురు వ్యక్తులు కారులో వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి సంజయ్,చోటులను చికిత్స నిమిత్తం నార్సింగిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా సంజయ్ స్పాట్‌లోనే చనిపోయాడని వైద్యులు ధృవీకరించారు. అతడి మృతదేహాంను ఉస్మానియా మార్చురీకి తరలించి, సదరు ముగ్గురు వ్యక్తులపై 304.సెక్షన్ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ముగ్గురు వ్యక్తులపై గతంలో కూడా దాడి, గొడవలకు సంబంధించిన కేసులున్నాయని, వాటన్నింటిని పరిశీలించి వీరిపై"పీడీ" యాక్టును పెట్టబోతున్నామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపారు.



సంజయ్ (ఫైల్)

**దాడి చేసిన వారిని శిక్షించాలని ధర్నా**

మంగళవారం ఉదయం జన్వాడ ప్రధాన రహదారిపై మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, హత్య చేసిన ముగ్గురు వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు బైఠాయించి ధర్నా చేశారు. దీంతో కొంత సమయం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. నా కొడుకు ఎవరి జోలికి వెళ్లడని, కొట్టవద్దని అడ్డు పడితే చంపేశారని సంజయ్ తల్లి బోరున విలపించింది. మనిషి ప్రాణాలంటే లెక్కలేదా? ఇంత అమానుషమా? అంటూ గ్రామస్తులు సైతం నిందితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి ఆగడాలకు హద్దే లేకుండా పోతుందని, వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ధర్నాలో పాల్గొన్న వారు డిమాండ్ చేశారు.


**"FORM IV"**
**[See Sub-Rule (2A) of Rule 5]**
**Summons under sub-section (4) of section 19 of the Recovery of Debts and Bankruptcy Act, 1993 read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**
**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-2**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad.**
**O.A. No.91 of 2020**
**Between:**
**PUNJAB NATIONAL BANK** ...Applicant
**And:**
**SHARE MICROFIN LIMITED & 33 OTHERS.** ...Defendants
**SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION**
Whereas, **OA 91/2020** was Listed before **Hon'ble Presiding Officer/Registrar** on 25-01-2023.
Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act.**(OA) filed against you for recovery of debts of Rs.15,19,50,633/- (Rupees Fifteen Crores Nineteen Lakhs Fifty Thousand Six Hundred Thirty Three Only)**.
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as Under.
(i) to show cause within Thirty days of the Service of Summons as to why relief prayed for Should not be granted;
(ii) to disclose particulars of Properties or assets other than properties and assets specified by the applicant under Serial Number 3A of the Original Application;
(iii) you are Restrained from dealing with or disposing of Secured Assets or such other Assets and properties disclosed under Serial Number 3A of the Original Application, pending hearing and disposal of the Application for attachment of Properties;
(iv) you shall not transfer by way of Sale, Lease or Otherwise, except in the Ordinary Course of his business any of the assets over which Security interest is created and/ or other Assets and Properties specified or disclosed under serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the Sale Proceeds realised by Sale of Secured Assets or other assets and properties in the ordinary Course of business and deposit such Sale proceeds in the Account maintained with the bank or financial institutions holding Security Interest over such Assets.
You are also directed to file the Written Statement with a copy thereof furnished to the Applicant and to **appear before Registrar on 23-03-2023 at 10.30 AM.** failing which the Application shall be heard and decided in your Absence.
Given under my hand and the Seal of this Tribunal on this date: **15-02-2023.**
**(Signature of the Officer Authorised to issue summons)**
**By order of the Tribunal,**
**Registrar, Debt Recovery Tribunal-II, Hyderabad.**


## బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా వెంకట్రామిరెడ్డి, దేశపతి, నవీన్

≫ ప్రశాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను కెసిఆర్ ఆదేశించారు. గవర్నర్ కోటాలో నామినేట్ చేసే అభ్యర్థుల విషయంలోనూ బిఆర్‌ఎస్ ఆచితూచి పరిశీలిస్తోంది. గతంలో పాడి కౌశిక్‌రెడ్డి పేరును కేబినెట్ సిఫార్సు చేసినప్పుడు.... గవర్నర్ ఆమోదించలేదు. దీంతో ఇప్పుడు ఎలా వ్యవహరించాలనే అంశంపై బిఆర్ఎస్ ఆలోచిస్తోంది. కాగా, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు గవర్నర్ ద్వారా నామినేట్ అయ్యే ఇద్దరి పేర్లను కేబినెట్ సమావేశం తర్వాత ప్రకటించనున్నారు. గవర్నర్ కోటాలో ప్రముఖ వైద్యుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. సుధాకర్‌రావు పేరును పరిశీలించే అవకాశం ఉందని తెలుస్తోంది.

గతంలో ఆయన తన స్థానిక నియోజకవర్గమైన పాలకుర్తి నుంచి పోటీకి బిఆర్ఎస్ టిక్కెట్ హామీ పొందినప్పటికీ చివరి క్షణంలో లభించలేదు. వర్దన్నపేట రిజర్వ్‌డ్ స్థానం కావడంతో అక్కడి నుంచి పాలకుర్తికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వచ్చి పోటీ చేసి గెలిచారు. ఈ నేపథ్యంలో సుధాకర్‌రావు పేరును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికకు అధిష్ఠానం పరిశీలించవచ్చునని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ఫిబ్రవరి 27న ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయిన విషయం తెలిసిందే. ఈనెల 29వ తేదీన తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ మూడు స్థానాలు,ఏపీలో 7 స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రంలో నవీన్‌కుమార్,గంగాధర్‌గౌడ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది.

ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటా ఎమెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల అయింది. మార్చి 13 వరకు ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 14న పరిశీలన ఉంటుంది. ఉపసంహరణకు ఈనెల 16 వరకు గడువు ఉంటుంది. ఒకవేళ పోటీ ఉన్న సమక్షంలో మార్చి 23న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అ రోజే సాయంత్రం ఐదు గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

**ముగ్గురు అభ్యర్థుల వివరాలు**

**దేశపతి శ్రీనివాస్**

గతంలో టీచర్‌గా చేసి ఉద్యమంలో చురుగ్గా వ్యవహరించిన ప్రస్తుతం సిఎం కార్యాలయం ఓఎస్‌డీ ఉన్న దేశపతి శ్రీనివాస్‌కు కెసిఆర్ గతంలో హామీ ఇచ్చారు. చాలా కాలంగా దేశపతికి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తారని భావించినప్పటికీ... పలు సామాజిక,రాజకీయ సమీకరణ వల్ల గతంలో అవకాశం ఇవ్వలేదు. తెలంగాణ కవి,గాయకుడైన దేశపతి శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని మునిగడప గ్రామంలో స్వర్గీయ దేశపతి గోపాలకృష్ణ శర్మ, బాలసర్వతి దంపతులకు 1970లో జన్మించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాటి ఉద్యమ నాయకుడు నేటి రాష్ట్ర సారథి సిఎం కెసిఆర్ నిర్వహించిన వేలాది సభలు, సమావేశాలు,ర్యాలీలో దేశపతి పాల్గొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆట,పాట,ప్రసంగాలతో భావజాల వ్యాప్తికి కృషి చేశారు.

**నవీన్‌కుమార్**

ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న నవీన్‌కుమార్‌కు కెసిఆర్ మరోసారి అవకాశం ఇచ్చారు. నవీన్‌కుమార్ 1978 మే 15న జన్మించారు. వారి తల్లిదండ్రులు కొండల్‌రావు, తిలోత్తమలు.నవీన్‌కుమార్ తాత రామచంద్రరావు గతంలో మంత్రిగా పనిచేశారు. నవీన్‌కుమార్ మేనమామ సుదర్శన్‌రావు టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. విద్యార్థి దశ నుంచే నవీన్ రాజకీయాలంటే ఆసక్తి, వ్యాపారం,. రాజకీయాలతో పాటు ఆధ్యాత్మిక కారక్రమాల్లో నీవన్ చురుగ్గా పాల్గొంటారు. 2019 మే నెలలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఈనెల 29న ఆయన పదవీకాలం పూర్తవుతుంది. ఈ క్రమంలో ఆయన సేవలను గుర్తించిన సిఎం కెసిఆర్ నవీన్‌కు మరోసారి ఎమ్మెలల్సీగా అవకాశం ఇచ్చారు.

**చల్లా వెంకట్రామిరెడ్డి**

జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మనవడు(కూతరి కొడుకు) చల్లా వెంకట్రామిరెడ్డి ఇటీవలే బిఆర్ఎస్‌లో చేరారు. తొలుత పుల్లూరు గ్రామ ప్రెసిడెంట్ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం 2004 నుంచి 2009 వరకు అలంపూర్ ఎమ్మెల్యేగా పనిచేశారు.

గతేడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ క్రమంలో వెంకట్రామిరెడ్డికి ప్రస్తుతం ఎమ్మెల్సీగా అవకాశం లభించింది. బిఆర్ఎస్ విస్తరణలో చల్లా వెంకట్రామిరెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించాలని కెసిఆర్ భావిస్తున్నారు. భిక్షమయ్యగౌడ్, దాసోజు శ్రవణ్, స్వామిగౌడ్ తదితర పేర్లు ప్రచారం జరిగినప్పటికీ... వారికి అవకాశం దక్కలేదు.


Organised by Ministry of Micro, Small and Medium Enterprises, Govt. of India
MSME -TECHNOLOGY DEVELOPMENT CENTRE,MEERUT
Government Certificate course on
CYBER SECURITY & ETHICAL HACKING
Course Dates: 11, 12 March 2023 Timing: 10.30 am To 5.30 pm
Venue: Hotel IK London Residency, 6-3-656, Kapadia Lane, Somajiguda, Hyderabad-82
Email ID : tcmeerut@dcmsme.gov.in Website : www.ppdcmeerut.com Land Line (0121) 3500091
Contents : Cyber crime & terrorism, Type of attacks, Goal of Security & computer Forensic, Social Media, Mobile Hacking, Cyber Hacking, Digital Forensic, Data Recovery.
Course fees: Rs. 5000/- + 18% + 100 Rs. Registration fees (include lunch and tea ) in the name of PPDC Meerut
QR code for Registration and payment.
After successful completion, certificate will be issued
Contact:9948543392,9533343392,9403566219
Documents required : 2 passport photos, Adhar card xerox, Education proof xerox

వార్త

మనిషికి, మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.

-అంబేద్కర్

# మాటల్లోనే మహిళా సంక్షేమం!

భారతదేశం సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళా రక్షణవిషయంలో చెప్తున్న మాటలకు ఇస్తున్న హామీలకు ఆచరణలో పొంతన లేకుండాపోతున్నది. రానురాను మహిళల భద్రత విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అలాంటి చట్టం తమను ఏమీచేయలేదనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ విజ్ఞానం ఆర్జించేకొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. మంచి ఏదో చెడు ఏదో తెలుసుకునే విచక్షణాజ్ఞానం పెంపొందాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించారు. ఒకపక్క దేశవ్యాప్తంగా మహిళా ఓటర్ల సంఖ్య పెరుగుతుంటే మరొకపక్క రానురాను చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం తగ్గిపోతున్నది. లోక్‌సభ, శాసనసభల్లో ముప్ఫైమూడు శాతం సీట్లను మహిళలకు కేటాయించడానికి ఉద్దేశించిన బిల్లును హెచ్.డి దేవగౌడ సారధ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 1996లో లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల కాలంలో కూడా ఈబిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు అనేక ఒత్తిళ్ల మేరకు 2010లో రాజ్యసభలో ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లో ఉండిపోయింది. 2014లో లోక్‌సభ రద్దు కావడంతో ఇక ఆబిల్లు ఎప్పటికి చట్టరూపం దాలుస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుత లోక్‌సభలో మహిళా సభ్యుల వాటా కేవలం 14.94శాతం మాత్రమే. ఇక రాజ్యసభలో 14.05 శాతానికే పరిమితమయింది. మొన్న జరిగిన గుజరాత్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధుల్లో మహిళల వాటా 8.2 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక మహిలా ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. తెలుగు రాష్ట్రాలతోసహా పంతొమ్మిది రాష్ట్రాల శాసనసభల్లో మహిళా ప్రతినిధుల వాటాశాతం పదిశాతంలోపే. కానీ దేశంలో అనేక రాష్ట్రాల్లో ఓటువేసే మహిళల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. అందుకు అనుగుణంగా చట్టసభల్లో వారి వాటా పెరగకపోవడం దురదృష్టకరం. 1962లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటువేసిన మహిళలు 46.7శాతంకాగా, 2019 ఎన్నికల నాటికి 67.18 శాతానికి పెరిగారు. అదే సమయంలో పురుషుల ఓటర్ల సంఖ్య కేవలం ఐదు శాతం మాత్రమే పెరిగింది. మహిళలు అభ్యున్నతే తమ ధ్యేయమని, సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పుకునే పాలకులు ఈ బిల్లు విషయానికి వచ్చేసరికి ఏదో ఒక కారణంతో వెనుకంజ వేస్తున్నారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లు ఆమోదింప చేయడం పెద్ద సమస్యకాకపోవచ్చు. ఇక మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు తదితర నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఆత్మహత్యలు కూడా తక్కువేమీ జరగడం లేదు. కొవిడ్ తర్వాత సమస్యలు మరింత పెరిగినట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అనేక ఆత్మహత్యలు రికార్డుల్లోకి ఎక్కడం లేదు. గృహహింసకు సంబంధించి సమస్యలపై మహిళలు స్వయంగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసే పరిస్థితులు నేటికీ ఏర్పడలేదనే చెప్పొచ్చు. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా దేశాల్లో మహిళల ఆత్మహత్యలకు సంబంధించిన సమాచారనిర్వహణ సమగ్రంగా లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవలే వెల్లడించింది. ఇక కుల, మత, వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం ఒకపక్క జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు, కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ మహిళా హత్యలు జరుగుతున్నాయి. కన్నతల్లిదండ్రులే ఈ హత్యలకు పాల్పడుతున్నారు. తమ అభిష్టానికి వ్యతిరేకంగా ప్రేమించి పెళ్లిచేసుకోవడం నచ్చక కన్నకూతుళ్లనే తల్లిదండ్రులే చంపుతున్న సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. ఇక తమ ప్రేమవివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువతులు ఎందరో ఉన్నారు. మరొకపక్క ప్రేమవివాహం పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీకావు. ఇక వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసు రికార్డులే అద్దంపడుతున్నాయి. చాలావరకు ఇవి పోలీసురికార్డులకు ఎక్కే అవకాశంలేదు. ఏయువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసం చేయడం లేదు. పోలీసు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువుచేయడం సాధ్యమయ్యేపని కాదు. ఒకవేళ అన్ని సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు తగ్గిపోతాయని ఏ ఆడపిల్ల నమ్మే పరిస్థితిలో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అందుకే అవి చాలావరకు వెలుగుచూడడం లేదు. అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడివేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అలాని పాలకులు ఏం చేయడం లేదని చెప్పడం లేదు. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకు నియంత్రించవచ్చునని ఆశించారు. కానీ నిరాశే మిగిలింది. ఆ తర్వాత కూడా ఈ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. బాధ్యులైన వారికి కఠిన శిక్షలు పడేలా చేయాలి. అప్పుడే పాలకులు మహిళారక్షణ విషయంలో చెప్తున్న మాటలకు, హామీలకు ఒక అర్థం ఉంటుంది.

బలహీనతను ఎదుర్కొనడానికి మార్గం దానిని గురించి విచారించడంకాక, బలాన్ని గురించి ఆలోచించడమే.



స్వామి వివేకానంద

బాధ్యతలను గుర్తించి వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

# మహిళా సాధికారత కాగితాల్లోనేనా?

**స్త్రీ పురుష అసమానతలు గతంతో పోలిస్తే పెరుగుతున్నాయని కూడా డబ్ల్యూఈఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. దీనికి పరిష్కారం మహిళా సాధికారత ఒక్కటే. ఆకాశంలో సగం, నేల నీదే నింగి నీదే అని నినాదాలు ఇస్తే సరిపోదు. సామాజిక చైతన్యంలో మహిళ సేవను గుర్తు చేసుకుంటూ సమకాలీన సమాజ నిర్మాణంలో మహిళ పాత్రను గుర్తెరిగి, మహిళ మేధను, నిష్ఠాతను, నైపుణ్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసిన నాడు మహిళాభ్యుదయం సాధ్యం అవుతుంది. స్త్రీ తనను ప్రత్యేకంగా గుర్తించాలని కోరుకోవడం లేదు. తనకు కావలసింది ప్రత్యేక రిజర్వేషన్ కూడా కాదు. తనకు అందే సమానావకాశాలు తనకు దక్కే విధంగా చూడమంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత అవుతుంది.**



రుద్రరాజు

అవనిలోసగం, ఆకాశంలో సగం నువ్వూ నేను చెరి సగం. ఇలా ఎన్నో తాయిలాల మాటలతో అనాదిగా స్త్రీలనుకొలుస్తున్నాం. అన్నింటిలో సగం మాట పక్కన పెడితే స్త్రీల అస్తిత్వానికే సవాలుగా మారిన పరిస్థితులు ఎన్నో కళ్ల ముందు కనిపిస్తున్నాయి. ఆది నుంచి స్త్రీ అంటే గౌరవంగా చెప్పడంలో మనం ఏమాత్రం తక్కువ కాదు. 'యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా:' అని మనుస్మృతిలో చెప్పుకున్నాం. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంతోషిస్తారని, స్త్రీ లేని పురుషుడు అసంపూర్ణుడు' అని మరోచోట స్త్రీని గురించి ఎన్నో గౌరవ ప్రస్తావనలు చేశాం. స్వతంత్ర భారతదేశాన్ని కూడా 'భారత మాత'గా కొనియాడుతూ, గౌరవిస్తూ, పూజిస్తూ ఉన్నాం. అయితే అతివలు అన్నిరంగాల్లో రాణించాలనే మాటలు కేవలం ఉపన్యాసాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవంగా అతివలకు అవమానాల్లో నిరంతరం అత్యాచారాల్లో భయం అనేది నేటి పరిస్థితి. మహిళలపై యేటేటా వేధింపులు పెరుగుతూనే ఉన్నాయి. అమ్మగా, చెల్లిగా, భార్యగా, వదినగా నిత్యం ఇంట్లో స్త్రీలను కొలుస్తూనే బయట మాత్రం చులకనగా చూస్తున్న దృశ్యాలు నిత్యకృత్యం అయిపోయాయి. నిత్యం బలవన్మరణాలు, ప్రేమపేరుతో మోసాలు, వరకట్న వేధింపులు, రెండో పెళ్లిళ్లు, హత్యలు, అత్యాచారాలు, అపహరణలు యాసిడ్‌దాడులు తదితరాలు రోజూ ఏదోక మూల జరుగుతూనే ఉన్నాయి. అటు ఆకతాయిలు, ఇటు ఇంట్లో భర్తలు, పనిచేసే చోట సాటిమగ ఉద్యోగులు ఇలా అంతటా స్త్రీకి అభద్రతా భావమే. సృష్టికి మూలం ఆమె అని చెప్పుకుంటూనే ఆమెను తల్లి గర్భం నుంచి బయటకు రాకుండానే చిదిమేస్తున్నాం. నవ నాగరికులం అని చెప్పుకుంటూ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని భ్రూణహత్యలు చేయడానికి ఉపయోగిస్తున్నాం. కూతురిగా, సోదరిగా, భార్యగా, తల్లిగా, ఇలా తమ జీవితంలో ఎన్నో పాత్రలను పోషిస్తున్నారు మహిళలు. వృత్తిపరంగానూ రాణిస్తూ అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. అయితే ఆర్థిక విషయాల్లో మాత్రం వారికి అవకాశం లేకుండా సాధికారత అనేది అందని ద్రాక్షలా చేస్తున్నాం. అయితే మన రాజ్యాంగం స్త్రీ పురుషులను సమానంగా గుర్తించింది. ఆర్టికల్ 15(3) ప్రకారం మహిళల అభివృద్ధి, ఉన్నతికి రాజ్యం ప్రత్యేక చట్టాలు చేయవచ్చు. ఆర్టికల్ 39(బి) ప్రకారం పురుషులతో సమానంగా మహిళలకూ వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39(ఎ) ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన జీవనఉపాధి కల్పించాలి. 15ఏ (ఈ) ప్రకారం స్త్రీ గౌరవ పరిరక్షణకు ప్రతిపౌరుడు కృషి చేయాలి. కానీ ఎవరు పాటిస్తున్నారు. చివరికి చట్టసభల్లోనూ వారి సంఖ్య తక్కువే. స్త్రీ పురుషుల మధ్య అసమానతల విషయంలో భారత్ పరిస్థితి మరీ దారుణం. భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అని గర్వంగా చెప్పుకుంటాం. కానీ లోక్‌సభలో 11 శాతం, రాజ్యసభలో 10.8 శాతం మాత్రమే మహిళలున్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి నోచుకోలేక మూలన పడేశాం. భారతదేశ చట్టాల్లో మహిళల రక్షణ కోసం, సంక్షేమం కోసం చేసినవిఎన్నో ఉన్నాయి. ఇన్ని పకడ్బందీ చట్టాలు చేసినట్లు పైకి కనిపిస్తున్నా వీటి ద్వారా శిక్షకు గురైనవారి సంఖ్య ఇలాంటి నేరాలకుపాల్పడే వారి సంఖ్యతో పోలిస్తే చాలా తక్కువనే చెప్పాలి. దానికి కారణం ఆయా చట్టాల్లోనే లొసుగులు అనే చెప్పవచ్చు. దీనికి కారణం చట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లేకపోతే వారి రక్షణ కోసం రూపొందించే చట్టాల్లో లోపాలు అలాగే ఉంటాయన్నది వారి అభిప్రాయం. అయితే చట్టాలే అన్నింటికీ పరిష్కారం కాదన్నది సత్యం. ఆలోచనల్లోనే మార్పురావాలి. అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా వారి పురోగతిని అణచివేసే పరిస్థితులు ప్రతీచోట కనిపిస్తున్నాయి. ప్రతీ ఇంట కనిపిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విషయంలో స్త్రీ పురుష సంతానంలో వివక్షత చూపే వాళ్లు అనేకులు.




తమ ఇద్దరి పిల్లల్లో మంచి విద్య అందించాలంటే మగ సంతానానికే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చేవాళ్లు లేకపోలేదు. ఆహారం అందించే విషయంలో కూడా స్పష్టమైన వివక్షతచూపే వాళ్లున్నారు. వివాహ ఎంపిక విషయంలో కూడా ఆడ పిల్లలకు స్వేచ్ఛ లేదు. 18 సంవత్సరాల నిండకుండానే నేటికీ వివాహాలు చేసేస్తున్నారు. వారి భవిష్యత్ వ్యూహాన్ని వాళ్ల నిర్ణయించుకునే స్వేచ్ఛలేని వాళ్ల ఎందరో. ఫలితంగా ప్రతిభ ఉండి కూడా ఎన్నో ఉన్నత అవకాశాలను వదులుకున్న మహిళలు ఎందరోఉన్నారు. ఎందుకంటే స్త్రీలు బాల్యంలో తండ్రిపై, యవ్వనంలో భర్తపై వృద్ధాప్యంలో కుమారులపై ఆధారపడి జీవిస్తున్నారు. దీని నుండి స్త్రీలు బయటపడిన రోజే స్త్రీజాతి విముక్తిని సాధిస్తుంది. స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిన నాడే దేశం అభివృద్ధిని సాధిస్తుంది. లేనియెడల ఆ దేశం వెనుకబడిపోతుంది. ఎందుకంటే ఇంటికి దీపం ఇల్లాలు. ఎలాగో దేశానికి వెలుగు స్త్రీజాతి అన్ని గ్రహించవలసిన అవసరం ఎంతో ఉంది. అవకాశాలు కల్పించడంలో ఎన్నో వివక్షతలు చూపుతున్నా కూడా మహిళలు చాలా రంగాల్లో దూసుకెళ్తున్నారు. పురుషులు తప్ప మహిళలు నిర్వహించలేరు అనే వృత్తులను కూడా సవాలుగా స్వీకరించి అద్భుతంగా నిర్వహిస్తున్నారు. ఓవైపు గృహిణిగా, మరోవైపు ఉద్యోగినిగా కుటుంబ, కెరీర్‌కు సంబంధించిన అన్ని రకాల బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. ఇన్ని చేసినా ఆర్థిక వ్యవహారాల్లో మాత్రం పురుషులతో సమానంగా మహిళలు పోటీపడే అవకాశాలు కలిగించడం లేదు. ఆకాశంలో సగం అంటూనే అవకాశాలలో సగం అవకాశాలు అందించడం లేదు. అవకాశాలు కల్పిస్తే వారిసామర్థ్యం తప్పక నిరూపించుకుంటారు. ఈ అవకాశాల కోసంచట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి. అప్పుడే పకడ్బందీ చట్టాలు ఏర్పాటుకు అవకాశం కలుగుతుంది. మనదేశంలోనే కాదు. చాలా దేశాల్లోను అదేపరిస్థితి. మహిళలకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇచ్చిగెలిపిస్తున్నా, వాళ్ల గెలిచాక, పదవులు చేపట్టాక పెత్తనం భర్తదో, కుమారుడిదో, మరిదిదో కావటం విచారకరం. దీనికి మహిళల ఆత్మన్యూనత, పురుషులపై ఆధారపడటం కూడా కొంతకారణంగా చెప్పవచ్చు. స్త్రీలుబాగా చదువుకున్నా, తమ పేరిట ఆస్తిపాస్తులున్నా, పురుషుల ఆధీనంలో పని చేయడం, సొంత వ్యక్తిత్వాన్ని అణచివేసుకోవడం అనేక రంగాల్లో చూస్తున్నాం. ఉద్యోగినులుగా ఆర్థిక స్వాతంత్ర్యం గల స్త్రీలు తమ ఉద్యోగ విధులలో భర్తప్రమేయాన్ని నిరోధించలేక పోవడం గమనార్హం. అంతర్జాతీయంగా వివిధదేశాలలో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం సగటు 22 శాతం. మనదేశంలో సగటు ప్రాతినిధ్యం కేవలం 12 శాతంమాత్రమే. రువాండా లాంటి చిన్నదేశంలో చట్టసభల్లో63.8శాతం సీట్లను మహిళలకు రిజర్వుచేశారు. ఈ కోణంలో ఈ చిన్నదేశం రువాండా ప్రపంచంలో అనేక పెద్దదేశాల కంటే ఎంతో బెటర్‌గా కనిపిస్తోంది. అదే సమయంలో చట్టసభల్లో మహిళల సగటు ప్రాతినిధ్యంలో భారతదేశం 103వస్థానంలో ఉండడం ఒకింత విచారించాల్సిన విషయం. ఈవిషయంలో ఆసియాఖండంలో మనస్థానం 13. సార్క్ దేశాల్లో 5వస్థానం కాగా బ్రిక్స్ దేశాల్లో 4వస్థానంలో హిందుస్తాన్ ఉంది. అల్జీరియా, దక్షిణ సుడాన్, లిబియా వంటి దేశాల్లో భారత్‌కంటే మెరుగ్గా మహిళలకు స్థానం కల్పిస్తున్నారు. సౌదీ అరేబియా, ఇతర మధ్య-తూర్పు దేశాల్లో కూడా మహిళలకు చట్టసభల్లో గణనీయ మైన ప్రాతినిధ్యం లభిస్తోంది. నేపాల్, అఫ్ఘానిస్థాన్, ఫిలిప్పీన్స్, సింగపూర్, వియత్నాం, చైనా, పాకిస్థాన్, కంబోడియా, బంగ్లాదేశ్ కూడా మహిళా ప్రాతినిధ్యంలో ముందంజలో ఉన్నాయి. ప్రపంచంలో ఏదేశం చూసినారాజ్యాంగం, చట్టాలు అన్ని మహిళలకు సమాన గుర్తింపు ఇస్తూ వారికి హక్కు, రక్షణ కల్పించాలనే నినాదంతో ముందుకు వెళ్తున్నాయి. కానీ ఆచరణ విషయానికి వచ్చేసరికి మాత్రం అంతరం చాలానే ఉంది. నేటికి వారి పట్ల వివక్ష పోవడంలేదు. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితేసమానత్వం కోసం మహిళలు వందేళ్ల నిరీక్షించాలట. అంతేకాదు స్త్రీ పురుష అసమానతలు గతంతో పోలిస్తే పెరుగుతున్నాయని కూడా డబ్ల్యు ఈఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. దీనికి పరిష్కారం మహిళా సాధికారత ఒక్కటే. ఆకాశంలో సగం, నేల నీదేనింగి నీదే అని నినాదాలు ఇస్తేసరిపోదు. సామాజిక చైతన్యంలో మహిళ సేవను గుర్తు చేసుకుంటూ సమకాలీన సమాజ నిర్మాణంలో మహిళ పాత్రను గుర్తెరిగి, మహిళ మేధను, నిష్ఠాతను, నైపుణ్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసిన నాడు మహిళాభ్యుదయం సాధ్యం అవుతుంది. స్త్రీ తనను ప్రత్యేకంగా గుర్తించాలని కోరుకోవడం లేదు. తనకు కావలసింది ప్రత్యేక రిజర్వేషన్ కూడా కాదు. తనకు అందే సమానావకాశాలు తనకు దక్కే విధంగా చూడమంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత అవుతుంది. ●

# యుద్ధాన్ని ఎగదోస్తున్న అమెరికా!

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. ఇది దీర్ఘకాలం కొనసాగినా కొనసాగవచ్చు. రెండు దేశాల వైఖరిని చూస్తుంటే ఎవరు తగ్గేటట్లు కనిపించడం లేదు. పైగా ఉక్రెయిన్‌లో అమెరికా అధ్యక్షుడు పర్యటించడం రష్యాకు ఆగ్రహం తెప్పించినట్లు అయింది. ఉక్రెయిన్, అమెరికా సహాయం కోరడం, దానికి బైడెన్ వేనువెంటనే ఆమోదం చేయడం జరిగింది. ఈనేపథ్యంలోనే ఉక్రెయిన్‌కు అమెరికా యుద్ధ విమానాలను పంపించడం జరిగింది. ఉక్రెయిన్ భారీ సహాయం కోరితే బైడెన్ ఎందుకు అంగీకరించినట్లు. ఒక అమెరికా నుండే కాక ఉక్రెయిన్‌కు ఫ్రాన్స్ నుంచి కూడా సహాయం అందుతోంది. అందుకే యుద్ధం సమాప్తి కాలేదు. ఉక్రెయిన్ కూడా ఇప్పుడు బాగా పుంజుకుంది. రాటుతేలింది. ఇదే రష్యాకు మింగుడుపడని విషయంగా పరిణమించింది. అసలు యుద్ధం ఎలా ముగించాలో రష్యాకు అర్థం కాకుండా ఉన్నట్లు ఉంది. పశ్చిమ దేశాలు సైతం ఉక్రెయిన్ పక్షం ఉన్నాయి. పైగా అమెరికా నుంచి భారీ సైనిక సహాయం, యుద్ధ విమానాలు, 'కీవ్'కు చేరుతుండడం చూస్తుంటే ఇది ఇప్పట్లో సద్దుమణిగేటట్లు కనిపించడం లేదు. శాంతి సంస్థ అయిన ఐక్యరాజ్యసమితి కూడా ఏమి చేయలేని స్థితిలో ఉంది. అలాంటప్పుడు దానికి శాంతి అని పేరుఎందుకు? దాని ఆశయాలు ఏమి? ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో పేర్కొన్న విధంగా యుద్ధభయాన్ని తొలగించాలి. దేశాల మధ్య సయోధ్యకు ఐక్యరాజ్య సమితి శక్తివంచన లేకుండా కృషిచేయాలి. సహకారం, మైత్రి దేశాల మధ్య పెంపొందించాలి అనేవి ఐక్యరాజ్య సమితి సూత్రాలు. వాటికోసం కృషిచేస్తేనే శాంతిసంస్థ అనిపించుకుంటుంది. మరి ఎందుకో రష్యా, ఉక్రెయిన్ విషయంలో ఐక్యరాజ్య సమితి మౌనంగా ఉండటం, ఎటువంటి శాంతిచర్యలు చేపట్టకపోవడం పలు దేశాలను ఆశ్చర్యపరుస్తోంది. అటువంటప్పుడు ఐక్యరాజ్యసమితి ఉండి ఏమి ప్రయోజనం? వాటి నిర్వహణ ఖర్చులు దండగ. అసలు ఐక్యరాజ్యసమితి కార్యాలయమే వృథా. దానికొక సెక్రటరీ. ఎందుకింత బిల్డప్. ఐక్యరాజ్యసమితి అన్ని బేరీజు వేసుకుంటే ఐక్యరాజ్యసమితి అంతా అగ్రరాజ్య కనుసన్నలలో మెలగుతోంది. అగ్రదేశం భారీగా నిధులు ఇస్తోంది. అందుకే ఐక్యరాజ్యసమితి చేసే ఏ చర్యలుసఫలం కావడంలేదు. గతంలో సమితి సమర్థవంతంగా పనిచేసినా, కొన్ని యుద్ధ పరిణామాలను విజయవంతంగా పరిష్కరించినాఇప్పుడు దాదాపు ఒక యేడాది నుంచి జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపే విషయంలో పూర్తిగా విఫలం అయిందనే చెప్పాలి. సమితికి సొంత సైనిక శక్తిలేకపోవడం ప్రధానలోపం. అందుకే అగ్రరాజ్యం ఏదిచెబితే అదే జరగాలి అనే ధోరణిలో సమితి పనితీరు ఉంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలంటే అమెరికా సరైన దౌత్యం చేస్తే ముగుస్తుంది. కాని అమెరికా, రష్యాను అణగద్రొక్కాలనే ప్రయత్నంలో ఉంది. పైకి మంచి సంబంధాలే అంటున్నా, వాస్తవానికి ఆ దిశలో సంబంధాలు లేవు. రష్యా, అమెరికా రెండు దేశాలు బలగంలో సమానమైనవే. అయితే అమెరికాతో పోల్చుకుంటే రష్యా అణుశక్తిలోనూ, సైనిక పాటవంలోను తక్కువే. అది గ్రహించే అమెరికా, ఉక్రెయిన్‌కు సహాయసహకారాలు అందిస్తోంది. అమెరికాను చూసి ఉక్రెయిన్ రెచ్చిపోతోంది. వాస్తవంలో ఇదే జరుగుతోంది. భారత్ శాంతి చర్యలే శరణ్యం అని ఎన్నిమార్లుచెప్పినా మారడం లేదు. భారత్, అమెరికా కల్పించుకుని శాంతి పరిష్కారమార్గాలు కనుగొంటే యుద్ధం ఆగిపోతుంది. కాని ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒకవేళ రెండు దేశాలు ముందుకు వచ్చినా అమెరికా చెప్పే దౌత్యం రష్యా అంగీకరించదు. శాంతిమార్గాలు మూసుకుపోతాయి. అమెరికా, ఉక్రెయిన్‌కు అనుకూలమైన దౌత్యంచేస్తుంది అని రష్యాకు తెలుసు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికా దౌత్యం రష్యా అంగీకరించదు. ఏదైనా సాధిస్తే అది భారత్‌కే సాధ్యమవుతుంది. భారత్ ఇప్పటికే రెండు దేశాల ఆమోదయోగ్యమైన శాంతి పరిష్కారం ఏ దేశమైన చూపగలదా అనే సూటి ప్రశ్న సంధించింది. దీనికి ఏ దేశం స్పందించలేదు. ప్రస్తుత కాలం యుద్ధకాలంకాదు. యుగమూ కాదు అని భారత్ పలుమార్లు చెబుతూనేవస్తోంది. కాని యుద్ధం ఆగిపోయే వాతావరణం కనిపించడంలేదు. ఉక్రెయిన్‌కు అమెరికా సహాయం చేస్తున్నంతవరకూ ఈ యుద్ధం ఆగదు. ●

# పోడు గోడు తీరేదాకా పోరాటమేనా?



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రంలో నిర్విరామంగా గిరిపుత్రుల పోడు పోరాటం కొనసాగుతుంది. మరోవైపు ధరణిపై కూడా ఉద్యమం పెద్దఎత్తున సాగుతున్నది. భూముల పోరాటం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. పోడు భూములపై ప్రభుత్వ ఉక్కుపాదం మోపితే ప్రతిపక్ష పార్టీలు వారికి బాసటగా నిలిచి భరోసాగా నిలుస్తున్నాయి. గిరిపుత్రులు, గిరిజనులకు అండగా పోరాటాన్ని ప్రకటించి వారివద్ద నుండే పాదయాత్ర ప్రారంభించిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్, వైఎస్ షర్మిల వంటివారు వారి వెంట పోరాడుతుండటం స్వాగతనీయం. దీంతో గిరిజనులు పోడు భూముల వ్యవహారంలో ప్రతిపక్షాలు గిరిజనుల, పేదల పక్షాన నిలుస్తుండటంతో అధికార బిఆర్ఎస్‌కు దిమ్మతిరిగింది. అదే కారుపార్టీలో కలవరానికి కారణమైంది. దీంతో పోడుభూముల విషయంలో కాంగ్రెస్‌ను అనుసరించాలని నిర్ణయించి గిరిపుత్రులను తమవైపు తిప్పుకునేందుకు కొత్త ఎత్తులకు తెరలేపుతుంది. 2007 అటవీ హక్కుల చట్టం ప్రకారం తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, కొమరంభీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, ఖమ్మం, నిర్మల్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్ వంటి 12 జిల్లాల్లో 87 శాతం గిరిపుత్రులున్న 2,845 గ్రామ పంచాయతీలలో 8,09,059 ఎకరాల పోడు భూముల పట్టాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది. కానీ 2015లో ముఖ్యమంత్రి కెసిఆర్ ధూలపల్లిలోని ఫారెస్ట్ అకాడమీలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇకపై పోడు పట్టాలు ఇవ్వబోమని, తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. దీంతో పోడు భూములలో వ్యవసాయంపై ఆధారపడిన గిరిపుత్రులు ఉపాధి లేక ప్రభుత్వంపై నిరసనలు చేయడం మొదలు పెట్టారు. ఈ విషయమై 2019జులై 19 అసెంబ్లీలో సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించగా, దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పోడు పట్టాలపై సబ్ కమిటీ వేసి పరిష్కరిస్తామని బూటకపు హామీలు ఇచ్చి కాలయాపన చేయడమే కాకుండా గిరిపుత్రుల జీవనోపాధిపై కక్షకట్టారు. దీంతో గిరిపుత్రులు, పోడుభూములపై ఆధారపడిన గిరిజనులు ప్రభుత్వంపై మండిపడ్డారు. దీంతో ప్రభుత్వం పోడు భూముల సమస్యను హరితహారం పేరుతో అటవీఅధికారులు, గిరిపుత్రుల నడుమ చిచ్చుపెట్టే పథకంగా మార్చింది. అటవీ అధికారులకు 19.5 కోట్లను మంజూరు చేసిన ప్రభుత్వం గిరిపుత్రుల నుంచి పోడు భూములను లాక్కోవటంతోపాటు వారిని అటవీ ప్రాంతం నుండి తరిమివేసే కుట్రకు శ్రీకారం చుట్టింది. దీనిపై



కాంగ్రెస్ మండిపడింది. పోడుభూముల విషయంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమనే సంకేతాన్ని ఇచ్చిన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గిరిపుత్రుల్లో ధైర్యాన్ని నింపారు. వాస్తవానికి 2014-2015 కాలం నుండి అటవీ భూముల వివరాలను గణాంకాలతో సహా వెలువరచ్చాల్సిన ఫ్యాక్ట్ అండ్ ఫిగర్స్, యాన్యువల్ అడ్మిస్ట్రేషన్ రిపోర్ట్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది. గతకొన్నేళ్లుగా అటవీ భూములకు సంబంధించిన ఏ వివరాలనూ ఆశాఖ ప్రకటించడం లేదు. తద్వారా గిరిపుత్రుల్లో ఆగ్రహావేశాలు, ప్రభుత్వ వ్యతిరేకత అధికమైంది. దీంతో గిరిజనులకు అండగా, వారికి మద్దతుగాకాంగ్రెస్ పోరాటాలతో నడుం బిగించింది. అటవీ అధికారులు పోడు భూములను గిరిపుత్రుల నుండి స్వాధీనం చేసుకునే ప్రక్రియలో పెద్ద యుద్ధమే జరుగుతుండగా వారిపక్షానకాంగ్రెస్ ఎప్పుడూ ఉంటూనే ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇప్పటివరకు తెలంగాణలో జులై 2022 నాటికి అటవీ భూమిపై 97,434 మందిగిరిజనులకు హక్కుల పట్టాలున్నాయి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే ఆయా పట్టాలను మంజూరుచేసింది. తదనంతరం తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గిరిజనుల ఓటు బ్యాంకు కోసం పోడు పట్టాలంటూ మభ్యపెట్టడం తప్ప ఒక్క ఎకరాకూడా వారికి అందించింది లేదు. ఇప్పటికీ రెండు లక్షలకుపైగా గిరిజనులుదరఖాస్తులు అటవీ భూమి పట్టాలు కోరుతూ గ్రామసభల ముందున్నాయి. పోడు పట్టాలపై ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అన్న చందంగా మారటంతో తమకు చెందిన పోడు భూములపై గిరిజనులు రణానికి సిద్ధమయ్యారు. వారికి తోడుగా కాంగ్రెస్‌నడుం బిగించడంతో ప్రభుత్వంపై బహిరంగ పోరు మొదలైంది. వాస్తవానికి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతో పకడ్బందీగా రూపొందించిన అటవీ చట్టాలను బేఖాతర్ చేస్తూప్రస్తుతం అధికారంలోఉన్న కొందరు నేతల మద్దతుతో స్థానికంగాఉండే భూస్వాములు వారి బినామీలు యథేచ్ఛగా వేలాదిఎకరాల భూములను కబ్జాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుత అనధికార లెక్కల ప్రకారం దాదాపు లక్షన్నర ఎకరాలకు మించిన అటవీ భూములపై అనర్హులైన వ్యక్తులే దొడ్డిదారిన హక్కులుపొందారని, అందులోనూ రిజర్వు అడవులు మధ్యలో రెవెన్యూ పట్టాలు ఎలాజారీ చేశారోతమకే అర్థంకావడం లేదని గిరిపుత్రులు అటవీశాఖ అధికారులు నివ్వెరపోతున్నారు. తెలంగాణలో 66లక్షల ఎకరాల విస్తీర్ణంలోనున్న అడవుల్లో ఇదివరకే 8లక్షల ఎకరాల అడవులు కబ్జాలతో కనుమరుగైతే మరో 10లక్షల ఎకరాల అడవులు నేడుకబ్జాకోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన పోడు పోరాటం, ఆ తర్వాత మహిళలను జైలుకు పంపడంవంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. అంతేకాకుండా అటవీ అధికారులు పంటలనునాశనం చేయడమే కాకుండా వారిపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారు. గిరిజన సంఘాలకు చెందిన తుడుందెబ్బ నేతృత్వంలో వందలాది గిరిజనులు పోడు భూముల పట్టాలను తక్షణమే అందించాలని డిమాండ్‌చేస్తూ ఉట్నూరులోని ఐడిడిఏ కార్యాలయం ముట్టడించడం జరిగింది. వారికి కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతివ్వడంతో ప్రభుత్వం వారిపై కేసులకు వెను కంజ వేసేలా చేసింది. మరి పోడుభూముల విషయంలో గిరిపుత్రులు ఎవరి వాదనతో ముందుకుసాగుతారో వేచి చూడాలి. ●

# ప్రజావాక్కు



## ఎందుకీ ఉత్తరకుమార ప్రగల్భాలు?

రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయి. అయినా నేరస్తులకు శిక్షలు పడిన దాఖలాలు మృగ్యం. అయినా ముఖ్యమంత్రిగారు అసలు చట్టమే కాని దిశ పకడ్బందీగా అమలు చేస్తామని మూడు సంవత్సరాల ఉంచి ఊదరగొడుతున్నారు. హడావిడిగా 2019వ సంవత్సరంలో ప్రచారం కోసం తీసుకువచ్చిన బిల్లులో అనేక లోపాలు ఉండడంతో కేంద్రం ఆమోదించలేదు. ఆ తర్వాత ఆ బిల్లుని పట్టించుకోకుండా వదిలేసి, లేని చట్టాన్ని అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదం. బాధ్యతారాహిత్యం కూడా. ఎంతో మంది సలహాదారులు ఉన్నారు. ఇలాంటి ప్రకటనలతో విశ్వసనీయత పోతుందని చెప్పలేరా? లేక వారికి కూడా బుద్ధి మాంద్యమా?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్అండ్‌బి బంగ్లా శిథిలావస్థకు చేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాతకాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈరహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది. సముద్రతీరంలో ఉన్న ఈపంచాయతీ పరిధిలో గ్రామాలకు వంశధార నది ఉంచి వరద ముప్పుతోపాటు సముద్రంలో తుఫాన్లు ఏర్పడినప్పుడు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడేళ్ల కిందట వరదలకు ఈ బీచ్ చాలా వరకు కోతకు గురైన విషయం విదితమే. అధికారులు స్పందించి ఈ భవనాన్ని తుఫాన్ షెల్టర్‌గా నిర్మించి వినియోగంలోకి తీసుకువస్తే ప్రయోజనంగా ఉంటుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## తనిఖీలు చేయాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించే ఫార్మాల్డిహైడ్‌ను అందులో వాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రతఅధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకు నిదర్శనం. ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతిపాల సేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

## కొడిగట్టిన దీపంలా ప్రభుత్వ విద్య

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. రాశిలో తప్ప వాసిలో ఎంతో వెనుకబడిన దృశ్యమే మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థాగత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడంలేదు. ప్రైవేట్‌స్కూళ్లలో చదివే పేద పిల్లలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు మధ్యాహ్న భోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## సందర్శకులకు కనువిందు

దేశవ్యాప్తంగా గల మూడురాష్ట్రపతి నిలయాలలో సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం ఒకటి. ఘనమైన చరిత్ర కలిగిన ఈ చారిత్రక కట్టడం ఇక నుంచి సందర్శకులకు కనువిందు చేయనుంది. సాధారణంగా ఈనిలయాన్ని సందర్శించడానికి 15 రోజులు మాత్రమే అవుతుంది. ఈ నియమాన్ని మారుస్తూ ప్రభుత్వసెలవు దినాలు, సోమవారం రోజు మినహా అన్ని రోజులలో ఏడాదంతా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులు చూసే విధంగా రాష్ట్రపతి భవన్ అనుమతించింది. ఇక్కడి విశాలమైన పచ్చిక బయళ్లు, ఉద్యానవనాలు, పండ్లతోటలు సందర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించనున్నాయి. మార్చి 14 నుంచి ఆన్‌లైన్ ద్వారా రూ.50 చెల్లించి టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## న్యాయం జరిగేనా?

దేశంలో హింసావాదం పెచ్చుమీరిపోతోంది. దానితో సమాజంలో భయం, వణుకు పుట్టుకొస్తున్నాయి. బతుకులకు భద్రత కరవైపోయింది. ఎప్పుడు ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో తెలియకుండాపోతోంది. కొందరు పైశాచికంగా వ్యవహరిస్తుండడం, నేరం చేయడానికి కాని, శిక్షలు అనుభవించడానికి నెరవకపోవడం ఆందోళన కలిగిస్తుంది. క్రూరమైన నేరాలు చేసే నేరగాళ్లకు నిజంగా శిక్షలు పడతాయా?

-బి.సత్యనారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కళ్యాణం.. కమనీయం..

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



- అలివేలు మంగతాయారు తిరుకల్యాణ మహోత్సవం..!
- మన్యంకొండలో కొనసాగుతున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- నేడు అమ్మవారి అశ్వవాహనసేవ

**దేవరకద్ర,మార్చి 07 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు తిరుకల్యాణమహోత్సవాన్ని మంగళవారం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ నెల5న అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే అమ్మవారి బ్రహ్మోత్సవాలలోని ప్రధానఘట్టమైన తిరుకల్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అశేషజనావళి తిలకిస్తుండగా అమ్మవారి కళ్యాణమహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయరీతిలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలను కన్నులపండువలా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం చుట్టూ అమ్మవారిని శేషవాహనంపై పెట్టుకొని ప్రదిక్షణలు నిర్వహించారు. అనంతరం సన్నాయివేయిధ్యాలు, పురోహితుల వేధమంత్రాలు మద్య దేవస్థానం ముందున్న కళ్యాణమండపం వరకు శేషవాహనంపై ఊరేగింపుగా తీసుకవచ్చారు.

**నయనానందం.. అమ్మవారి కళ్యాణం..**

అనంతరం శోభాయమానంగా అలంకరించిన కళ్యాణమండపంలో అమ్మవారి తిరుకళ్యాణమహోత్సవాన్ని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, పురోహితుల అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మంగళసూత్రధారణను భక్తులు కనులారా తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. దీంతో కళ్యాణమండపం భక్తుల హరినామశ్చరణతో మారు మోగింది. అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతులకు ముత్యాలతో కూడిన తలంబ్రాలతో తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులను రకరకాల పూలు, వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తిరుకళ్యాణమహోత్సవం



మన్యంకొండలో అమ్మవారి తిరుకళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న పురోహితులు

అనంతరం స్వామి దంపతులను శేషవాహనంపై మళ్ళీ దేవస్థానంలోని గర్భగుడిలోకి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. అక్కడ అమ్మవారికి వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్‌బల్బులతో ముస్తాబు చేశారు.



దేవస్థానంలో అమ్మవారి ఊరేగింపు



ఆశీస్సులు తీసుకుంటున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి

**అమ్మవారికి భక్తుల పూజలు..**

మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు దేవస్థానంలో అమ్మవారి ఉత్సవాల సందర్భంగా మంగళవారం భక్తులు వివిధ పూజలు నిర్వహించారు. అమ్మవారి తిరుకళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దేవస్థానం ముందున్న ధ్వజస్థంభం వద్ద వివిద పూజలు నిర్వహించారు. భక్తులతో అలివేలుమంగతాయారు దేవస్థానం కిక్కిరిసిపోయింది.

**హనుమత్‌వాహనంపై ఊరేగిన అమ్మవారు**

మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు దేవస్థానంలో సోమవారం రాత్రి అమ్మవారి హనుమత్‌వామనసేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమత్‌వామనంపై అమ్మవారిని ఊరేగించారు. ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న కళ్యాణమండపం వరకు అమ్మవారి సేవను నిర్వహించారు. పురోహితులవేధమంత్రాలు, సన్నాయివాయాధ్యాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో అమ్మవారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ కూడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మన్యంకొండలో హనుమత్‌వాహన సేవ సందర్భంగా అమ్మవారు హనుమత్‌వాహనంపై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు.

**నేడు అమ్మవారి అశ్వవాహనసేవ**

మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి అమ్మవారి అశ్వవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని అశ్వవాహనంపై ఊరేగిస్తారు.



అమ్మవారి తిరుకళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

# ప్రగతి పథంలో మహిళలు..!

- ఆవనిలో ఆమనికి సగం కష్టాలు...
- మహిళలకు రాజకీయ రంగంలో సమాన హక్కులు కల్పించాలి..
- మహిళలకు రక్షణ కల్పనకు ప్రభుత్వాలు కృషి చేయాలి.
- నేడు మహిళా అంతర్జాతీయ దినోత్సవం



పనిచేస్తున్న మహిళా

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 07, ప్రభాతవార్త:** ఇంటికి దీపం ఇల్లాలు.. కుటుంబంలో అమ్మగా, అక్కగా, చెల్లిగా ఇలా ఎన్నో రూపాల్లో ఇంట్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుంది. నాన్నకు గారా లపట్టి, అమ్మకు ఇంటి పన్నుల్లో చేదోడుగా, అన్నకు సహాయకురాలిగా, తమ్ముడికి మార్గనిర్దేశకు రాలిగా, చెల్లికి అక్కకు సహచరులుగా అందరిని తనవాళ్లుగా భావించి వారి సంతోషం కోసం నిస్వార్థంగా కష్టపడేదే ఉత్తమురాలు మహిళ. అనాదిగా సంప్రదాయ ముసుగులో మహిళను అణిచివేస్తున్న ఆత్మవిశ్వాసంతో తనకుంటూ ప్రత్యేక స్థానం సమాజంలో ఏర్పరుచుకున్న వీరవనిత. నేడు మహిళలు అన్ని రంగాల్లోను దూసుకుపోతున్నారు. కూలీ పనుల నుంచి కార్పొరేట్ రంగాల వరకు మహిళలు విస్తరించారు. అణు ఆయుధాల తయారీ నుంచి అంతరిక్షయానం వరకు ప్రతిభా సంపత్తులను ప్రదర్శిస్తూ... అవనిలో అబ్బురకర ప్రభంజనాన్ని ప్రతిష్టిస్తూ తమదైన బాణి, వాణి తమదైన రీతిలో ఆవిష్కరిస్తున్నారు. అయినా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు ప్రతిపాదనకు రిక్తహస్తాలే మిగులుతున్నాయి. ఏ పార్టీనైనా గెలుపు బాటలో నడిపించి పదవుల పట్టాభిషేకం చేసే సత్తా ఒక్క మహిళా లోకానికే ఉన్నదని అన్ని పార్టీలు అంగీకరిస్తున్న సత్యం.

ప్రత్యేకంగా రాజకీయంగా మహిళలు ఎదగకపోవడానికి కారణాలు అనేకం ఉన్న ప్రధానంగా ఆర్థిక స్వావలంబన అడ్డుగా నిలుస్తోంది. ఆర్థిక స్వావలంబనయే మహిళా అభ్యున్నతికి బాటలు వేస్తోంది. గతంలో విద్య, ఉద్యోగ రంగాల్లో వివక్షత చూపడం ద్వారానే మగువలు ఆయా రంగాల్లో రాణించలేకపోయారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. పురుషాధిక్యతకు తెరవేస్తూ నేటి స్త్రీలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతూ ముందుకు వెళ్తున్నారు. కానీ రాజకీయ రంగంలో మాత్రం వీరు ఆశించినంతగా అవకాశాలు రావడం లేదన్నది అక్షరసత్యం. పురుషులతో సమానంగా మహిళలకు, రాజకీయ రంగంలో అవకాశాలు కల్పించాల్సి ఉంది. సమానత్వం ఇవ్వడం ద్వారా తమ నైపుణ్యాన్ని వ్యక్తపరచుకునే అవకాశం వారికి కలుగుతుంది.

రాజకీయ రంగంలో రిజర్వేషన్లు మహిళలకు హక్కుగా రూపొందాలి. అప్పుడే మహిళలు చైతన్యవంతులుగా రూపొందే ఆస్కారం ఉంటుంది. మహిళలకు వివిధ రంగాల్లో ప్రాధాన్యమిస్తున్న విధంగా రాజకీయ రంగంలోనూన సమాన అవకాశాలు కల్పించాలి. ప్రస్తుత తరుణంలో రాజకీయ చైతన్యం మహిళల్లో వెల్లివెరుస్తోంది. తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ వెళ్లే నారీ లోకాన్ని ముందుకు అన్ని పార్టీలు ప్రొత్సహించాల్సి ఉంది. తగినంత సఖ్యలో పార్లమెంట్, అసెంబ్లీలో ఉంటే పార్లమెంటరీ విధానాల్లో కూడా అనేక మార్పులు వస్తాయి. ఇదే మాట మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా చెప్పారు. మహిళలు కోరుతున్నట్లుగా వారికి చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వాళ్ల పార్లమెంటరీ విధానాల్లో చక్కటి సంస్కరణలను తీసుకు రాగాలరన్నది నా నమ్మకం అని కళాశాల విద్యార్థినులనుద్దేశించి అబ్దుల్ కలాం అన్న మాటలివి. ఆత్మ విశ్వాసం, పట్టుదలకు ప్రతిరూపాలున్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తే తమ నాయకత్వాన్ని రుజువు చేస్తోంది. స్త్రీమూర్తులు సామాజిక ప్రగతిలో తమ వంతు బాధ్యత పోషిస్తున్నారు. ఈ తరుణంలో మహిళా సాధికారతను కల్పించాల్సి ఉంది. మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వడం ద్వారా వారిని రాజకీయ రంగంలో ముందుకు తీసుకుపోయే అవకాశం కలుగుతంది.

**మహిళలు న్యాయవాది వృత్తిలో అధిక సంఖ్యలో రాణించాలి...**

*జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరి న్యాయమూర్తి సబిత*



మహిళలు న్యాయవాది వృత్తిలో అధిక సంఖ్యలో రాణించాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరి న్యాయమూర్తి సబిత కోరారు. సమాజంలో అన్యాయానికి గురవుతున్న అమాయక మహిళలకు అండగా నిలిచి వారి జీవితం చక్కదిద్ది చక్కని అవకాశం కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేటి మహిళలు ఎంతో చైతన్యవంతులని, అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎక్కడో మారుమూల గ్రామం గుర్రాల గండిలో నాన్న నరసింహులు, అమ్మ సుజాత దంపతులకు ముగ్గురు ఆడబిడ్డలం. మొదట సబిత, సరిత, భవిత. మాకు మా నాన్న ఎక్కడ లోటు లేకుండా ఉన్నత చదువులు చదివించి మా జీవితాలు చక్కదిద్దడానికి వారు ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు.



**రాజకీయ రంగంలో రిజర్వేషన్లు మహిళలకు హక్కుగా రూపొందించాలి..**

*జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి*

రాజకీయ రంగంలో రిజర్వేషన్లు మహిళలకు హక్కుగా రూపొందాలి. అప్పుడే మహిళలు చైతన్యవంతులుగా రూపొందే ఆస్కారం ఉంటుంది. మహిళలకు వివిధ రంగాల్లో ప్రాధాన్యమిస్తున్న విధంగా రాజకీయ రంగంలోనూన సమాన అవకాశాలు కల్పించాలి. ప్రస్తుత తరుణంలో రాజకీయ చైతన్యం మహిళల్లో వెల్లివెరుస్తోంది. ఆత్మ విశ్వాసం, పట్టుదలకు ప్రతిరూపాలున్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తే తమ నాయకత్వాన్ని రుజువు చేస్తోంది.

**మహిళలకు సాధికారత కల్పించాలి...**

*జిల్లా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి*



ఆకాశంలో సగభాగం ఉన్న మహిళల స్థితగతుల్లో ఇప్పటి వరకు ఆశించిన మార్పు రాలేదు. అసమానత, అణిచివేత, దోపిడి వంటి ఎన్నో ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. వీటన్నింటికి కారణం మహిళల హక్కులు, చట్టాలు సరిగా అమలు కాకపోవడమే. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు జరిగిన క్రమంలో మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ ఉంటుందని ఆశిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి స్త్రీ గౌరవింపబడాలి.



**మహిళలకు రక్షణ కల్పించాలి...**

*మను, నిరుద్యోగిణి..*

నేటి సమాజంలో యువతులపై, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకొచ్చి అమలు చేయాలి. మహిళలు ఒంటరిగా అర్ధరాత్రి తిరిగినప్పుడే మనకు నిజమైన స్వాతంత్రమని అన్నారు గాంధీజీ.. నేడు యువతులు, మహిళలకు బయటకు రావాలంటేనే భయంకరమైన వాతావరణం నెలకొంటుంది. కఠినమైన చట్టాలు తీసుకొచ్చి మహిళలకు రక్షణ కల్పించాలి. ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ల కోసం సంసిద్ధమవుతున్నాను. నేను ప్రభుత్వ ఉద్యోగం సాధించి మహిళాల్లో మార్పు, వారి చట్టాలు, వారికి ఉన్న హక్కుల కోసం అన్ని విధాలుగా అవగాహన కల్పిస్తా.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా...

**ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



విద్యార్థి నిఖిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



విద్యార్థి నిఖిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఎస్పీ నాయకులు

అచ్చంపేట, మార్చి 07 ప్రభాతవార్త:గురుకుల పాఠశాలలో సోమవారం సాయంత్రం తరగతి గదిలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని నిచత స్వగ్రహానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పరామర్శించి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన నిచత అనే విద్యార్థి అకస్మాత్తుగా మృతి చెందడం బాధకరమన్నారు. మృతికి గల కారణాలను తెలుసుకొని పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిచత మృతికి కారకులైన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ అనురాధ అమ్రాబాద్ మండలం మన్ననూర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నిచత అనే విద్యార్థిని పాఠశాలలోని తరగతి గదిలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన విషయం తెలుసుకున్న అమ్రాబాద్ జెడ్పీటీసీ అనురాధ వంకేశ్వరం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. విద్యార్థిని మృతికి కారణాలను తెలుసుకొని మృతికి కారకులైన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**బీఎస్పీ నాయకుల పరామర్శ...**

గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతూ అకస్మాత్తుగా అనుమానస్పదంగా మృతి చెందిన నిచత విద్యార్థిని మృతికి గల కారణాలను తెలుసుకొని కారకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని బీఎస్పీ రాష్ట్ర అధినేత డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఫోన్ ద్వారా మాట్లాడి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి కారకులైన వారిని చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు.

# బుర్రవాగు, వెల్టూరు చెరువులో అడ్డగోలుగా ఇసుక దందా.?



అక్రమ ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో రోడ్డుపై మృతి చెందిన వంట మాస్టర్ వహిద్, గాయపడిన భాస్కర్

**తప్పుకున్న వాళ్లకు తప్పుకున్నంత..**
**అనుమతి పేరుతో అక్రమ దందా..**
**అధికారుల సహకారం**
**నేతల స్వాహా కార్యం..!**
**స్మగ్లింగ్ కు రాజమార్గంగా బుర్రవాగు..!**
**అక్రమ ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి..చావు బ్రతుకుల్లో మరొకరు..**



బుర్ర వాగులో ఇసుక తవ్వకాలతో గోతుల మయం అయిన వాగు

**పెద్దమందడి,మార్చి 07 ప్రభాతవార్త:** సర్కారు ఆదేశాలు.. మైనింగ్ నిబంధనలను పాతరేసి పెద్దమందడి మండల పరిధిలోని బుర్రవాగు, వెల్టూరు గోపాల సముద్రం చెరువులో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్నారు. అక్రమార్కులు, నాయకుల అండ చూసుకొని అనుమతులు లేకుండానే ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా మరికొందరు సీసీ రోడ్లు వేసి నెలలు గడుస్తున్న వాటికి బిల్లులు వచ్చినప్పటికీ సీసీ రోడ్ల పేరుతో అక్రమంగా రవాణా చేస్తూన్నారు. కొందరు దళారులు ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును ఆసరాగా తీసుకోని మండల పరిధిలో కాకుండా జల్లాఘణపురం, వనపర్తి, అడ్డాకుల, కొత్తకోట మండలాలకు జాతీయ రహదారి పక్కన ఉన్న కొన్ని కంపెనీలకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారుల సహకారంలో ఇసుక వ్యాపారులు అక్రమ దందాను మూడు పువ్వులు, ఆరు కాయలుగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారి అండదండలతోనే ఇసుక దందా అడ్డుఅదుపు లేకుండా పోతుందని నియోజకవర్గంలో అడ్డగోలుగా ఇసుక దందా నేతలు, కాంట్రెక్టర్ల దోపిడీ కొనసాగుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్న అక్రమ దందా మాత్రం ఆగడం లేదు. పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూరు గోపాల సముద్రం చెరువు కట్టను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా రూ.10కోట్లు వెచ్చించి నిర్మాణం చేపడుతుంది. చెరువులో కొందరు అక్రమార్కులు ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్నారు. రాత్రి పగలు అనే తేడాలేకుండానిరంతరాయంగా ఇసుక దందాను కొనసాగించడంపై పోలీసు, రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగ పై అవినీతి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెల్టూరు చెరువులో ఒక ఫీటు నుండి రెండు ఫీట్ల లోతున ఇసుక మేటలు ఉండడంతో నాయకులు దళారుల కన్ను ఈ ఇసుకపై పడింది. బహిరంగ మార్కెట్ లో ఒక ట్రాక్టర్ ఇసుక రూ.4వేల నుండి 5వేల వరకు పలకడంతో అక్రమ దందాకు పెద్దఎత్తున తెరలేపారు. రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ అవసరాల కోసం ఇస్తున్న ఒకటి రెండు ట్రిప్పుల అనుమతులను పక్కదారి పట్టిస్తూ రోజంతా ఇసుక రవాణా చేస్తున్నారు. అనుమతి ఒకటి రెండు ట్రాక్టర్ లకు ఉంటే వాటి చాటున 10 నుండి 20 ట్రాక్టర్ ల దాకా ఇసుక అక్రమ తరలింపు కొనసాగుతుంది. ఈ అక్రమ ఇసుక ట్రాక్టర్లు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరాయంగా రోడ్లపై పరుగులు తీయడంతో బాటసారుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. సోమవారం పెద్దమందడి కి చెందిన గోవర్దన్ రెడ్డి అనే వ్యక్తి తన ట్రాక్టర్ లో అనుమతి లేకుండానే ఇసుక నింపుకొని బుర్రవాగు నుండి పెద్దమందడికి వస్తుండగా కొత్తకోట పట్టణానికి చెందిన వహిద్, భాస్కర్ లు టీవీఎస్ పై కొత్తకోట కు వెళ్తుండగా మోజర్ల శివారులోని డ్రమ్ముల కంపెనీ దగ్గర అక్రమ ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టడంతో వహిద్ అక్కడిక్కడే మృతి చెందా భాస్కర్ కు తీవ్ర గాయాలు అయ్యి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ టీఎస్ 32సీ 8766 పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇది లా ఉంటే పెద్దమందడి మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి బుర్రవాగు ప్రాంతం ఇసుక, మట్టి అక్రమ తరలింపు, స్మగ్లింగ్ కు అడ్డాగా మారింది. బుర్రవాగు మీదుగా పలు రకాల వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్దిల్లుతున్నాయి. పోలీసు అధికారులు స్పందించకుంటే బుర్రవాగు ఇసుక, మట్టి స్మగ్లింగ్ కు వేదికగా మారనుంది. ఇటీవల గుట్కాలు, గంజాయి కూడా ఇక్కడి నుండి పలు ప్రాంతాలకు రవాణా అవుతున్నట్లు కూడా తెలుస్తుంది.

# తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా చివరి ఆయకట్టుకు అందని సాగునీరు..

**ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదు**
**బహుజన రాజ్యాధికార యాత్రలో పార్టీ అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్**

**ఇటిక్యాల,మార్చి 07 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలో రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని యాసంగిలో పండించిన పంట లు పూర్తిగా కొనడం లేదని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని బహుజన సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. మంగళవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అలంపూర్ నియోజకవర్గంలో ఇటీవల ప్రారంభమైన బహుజన రాజ్యాధికార యాత్ర మంగళవారం ఇటిక్యాల మండల పరిధిలోని పుటాన్‌దొడ్డి, వేముల, బట్లదిన్నె, వల్లూరు గ్రామాలలో పర్యటిం అలంపూర్ నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందడం లేదని తొమ్మిదేళ్లుగా కెసిఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ధరణి ద్వారా సామాన్య రైతులు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం కొరకు తెగించి పోరాడిన ఉద్యమకారులను సైతం కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రతి విద్యార్థి బాగా ఉన్నత స్థాయిలో చదువుకోవాలని విదేశాలలో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు కోరారు. ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేందుకు గ్రామ సమస్యల కోసం బహుజన సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని అధికారం వచ్చిన వెంటనే భూ సమస్యలు, ధరణి సమస్యలను తొలగిస్తామని తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

## ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా..

## మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి ..!



**ఇటిక్యాల,మార్చి 07 ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ముగ్గురిని ఎంపిక చేయగా అందులో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి పేరును కూడా ఖరారు చేశారు. 2004లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి అలంపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చారు. కాంగ్రెస్ పార్టీని వీడి 2022 డిసెంబర్ 18వ తేదీన రాష్ట్రమంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో భారత్ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. అలంపూర్ నియోజకవర్గంతో పాటు రాయలసీమ ప్రాంతంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డికి మంచి గుర్తింపు ఉండడంతో అలాగే వచ్చే ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు గాను చల్లా వెంకటరామిరెడ్డి పాత్ర కీలకం కావడంతో భారత్ రాష్ట్ర సమితి పార్టీలోకి చేరితే ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేస్తామని పార్టీ హామీ ఇవ్వగా మంగళవారం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన ముగ్గురు అభ్యర్థుల్లో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్ రాంరెడ్డి పేరు ఖరారు చేశారు. ఈనెల 23వ తేదీన ఎన్నికలు జరుగుతుండగా ఏకగ్రీవంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా చల్లా ఎంపిక కానున్నారు. ఎమ్మెల్సీగా చల్లా వెంకటరాంరెడ్డి పేరు ఖరారు కావడంతో అలంపూర్ నియోజకవర్గంలోని బి.ఆర్ఎస్ పార్టీ ఆయన ఆధ్వర్యంలో బలోపేతం అయ్యేందుకు అవకాశం ఉందని అలంపూర్ ప్రజల విశ్వాసం. చల్లా వెంకటామిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు కావడంతో ప్రజాప్రతినిధులు, నాయకులు, చల్లా అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆనందోత్సాహాలతో హోళీ కలర్‌ఫుల్ జోష్..!

**కలెక్టర్, ఎస్పీ అదనపు కలెక్టర్‌లు సంప్రదాయ రంగులతో హోలీ సంబురాలు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 07 ప్రభాతవార్త:** జిల్లా ప్రజలకు సప్త రంగులవలే ప్రేమ సౌభాగ్యాల తో ఆయురారోగ్యాలతో ఉం డాలని జిల్లా కలెక్టర్ పి.ఉద య్‌కుమార్ హోళీ శుభాకాం క్షలు తెలిపారు. కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ క్యాంప్ కార్యా లయంలో హోళీ వేడుకలు చూడముచ్చటగా సాగాయి. జిల్లా ఎస్పీ కె.మనోహర్, అడిషనల్ కలెక్టర్ ఎస్.మోతిలాల్‌నాయక్, వివిధ శాఖల సిబ్బంది, చిన్నారులు తరలివచ్చి సంప్రదాయ రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించారు. అప్యాయతతో ఒకరినొకరు పలుకరించుకొని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్యాంప్ కార్యాలయ ప్రాంగణం కలర్‌ఫూల్ జోష్‌తో సంతరించుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతి సంప్రదాయాల్లో హోళీకి అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. రంగులతో ఈ ఉత్సావాన్ని నిర్వహించుకోవడం ద్వారా ప్రేమ సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం ఉందన్నారు. జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలుపుతూ సప్తరంగులవలె ప్రతి ఒక్కరి జీవితం ఆనందంగా అష్ట ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మత కుల విద్వేషాలు లేకుండా ప్రేమానురాగాలతో ఉంటూ సంతోషంగా గడపాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ వేడుకల్లో చిన్నారులు, వివిధ వర్గాల ప్రజలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హోళీరోజు విషాదం.. చెరువులో యువకుడు గల్లంతు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి 07 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరిసముద్రం చెరువులో మంగళవారం మధ్యాహ్నం కొత్త వినయ్ (22) అనే యువకుడు ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో గల్లంతయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్ టౌన్ హమాలీగా పనిచేస్తున్న వినయ్ హోలీ సంబరాల అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి చెరువు వద్దకు స్నానానికి వెళ్లాడు. వినయ్ కూడా స్నానం చేస్తూ చెరువులో ప్రమాదవశాత్తు పడి గల్లంతయ్యాడు. ఇతనికి నెల రోజుల క్రితమే వివాహమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వినయ్ మృతదేహం కోసం గాలిస్తున్నారు.

# కొత్త కంపెనీలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?

## 65 కంపెనీలు రాష్ట్రం నుంచి తరలిపోయాయి

## కంపెనీల విస్తరణలు తప్ప కొత్త కంపెనీలు ఎక్కడ?

## మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతూ, మాటలతో పబ్బం గడుపుతుందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాటలతో పబ్బం గడుతుపున్న ప్రభుత్వం అన్నారు. ప్రపంచంలో తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కేవలం తెలంగాణ సర్కార్ అన్నారు. ఐటి గురించి గత నాలుగైదు రోజులుగా బిఆర్ఎస్ నాయకులు బాగా తప్పుడు ప్రచారంచేస్తున్నారన్నారు. ఒకరేమో కంపెనీ వచ్చిందంటే, మరొకరు రాలేదని, ఇంకొకరు వస్తున్నదంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. తైవాన్ అనే సంస్థ హైదరాబాద్ వస్తుందంటూ తెలంగాణ సర్కార్ అపోహలు సృష్టించారని, కానీ కంపెనీ మాత్రం తాము రావడం లేదని, నిన్న వస్తున్నట్లుగా అంటున్నారు. ఈ కపట రాజకీయ పరిస్థితి ఎవరి కోసం, ఎవరి మెప్పుకోసం అన్నారు తెలంగాణలో అసలు ఏం జరుగుతుందని, ఎందుకు ప్రజలను మభ్య పెట్టాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఐటి రంగం జనార్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా తెలంగాణలో మొదలైందని, ఆ తరువాత చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకుని వెళ్లగా, కాంగ్రెస్ ప్రభుత్వం మరింత పెద్ద ఎత్తున ముందుకు వెళ్లిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ క్రీడలో ఐటి రంగాన్ని మరుగున పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా చేసిన అభివృద్ధికి,ఇప్పుడున్న పరిస్థితికి పూర్తిగా భిన్నంగా ఉందన్నారు. ఇంటర్నేషనల్ కంపెనీలు ఎవరి హయాంలో వచ్చాయని ప్రశ్నించారు. మేము కాంగ్రెస్ హయాంలో తెచ్చిన కంపెనీలు విస్తరణ చేయడం తప్ప, టిఆర్ఎస్ కొత్త కంపెనీలు ఎన్ని తెచ్చారన్నారు. కొత్త కంపెనీలు తెచ్చినట్లు శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము ఉందా? అంటూ ప్రశ్నించారు. దాదాపు 65 కంపెనీలు తెలంగాణ నుంచి తరలిపోయాయన్నారు. ఉన్న కంపెనీలు విస్తరణ తప్ప, కొత్త కంపెనీలు ఎక్కడ? ఒకటి రెండు కొత్త కంపెనీలో 300, 400 ఉద్యోగాలు మాత్రమే వచ్చాయన్నారు. న్యాయపోరాటం చేసి కొన్ని వందల కంపెనీలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ హాయంలో ఐటి ఉంటే ఇండియన్ టాలెంట్ అని అర్థం, కానీ ఇప్పుడు ఇవాంక ట్రంప్ అయిందన్నారు. ఆ కంపెనీ వచ్చింది, ఈ కంపెనీ వచ్చింది అని డబ్బా కొట్టుకోవడం బిఆర్ఎస్‌కి సమయం సరిపోవడం లేదన్నారు. కంపెనీ వచ్చిందని డబ్బా కొట్టుకోవడానికి నాలుగు రోజులు, నాలుగు ప్రోగ్రాంలు చేస్తే సరిపోదన్నారు. ఐటిఐఆర్ తీసుకుని వచ్చామని, ఇప్పటి వరకు ఐటిఐఆర్‌కు గతి లేదన్నారు. 70లక్షల ఉద్యోగాలు వస్తే ఐటిఐఆర్ ఊసే లేదన్నారు. ఇక ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ప్రాజెక్టులుపూర్తికాకుండానే నీటి కళకళ అంటే అర్థం రహితం అన్నారు. నిజాం కళకళలాడుతుందని చెప్పడం ఎంత దౌర్భాగ్యంఅన్నారు. కాళేశ్వరం నుంచి లింక్‌పూర్తికాలేదు, అయినా నీటితో నింపడం ఒక జోక్‌గా చరిత్రలో నిలిచిపోతుందని, కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరుపారిందా అంటూ ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఏమి అయ్యాయన్నారు. నీటి ప్రాజెక్టులలో ఎంత అవినీతి జరిగిందన్నారు. మేము రాజకీయ కోణంలో మాట్లాడటం లేదని, ప్రజా కోణంలో మాట్లాడుతున్నామన్నారు. కెసిఆర్ ఫాంహౌజ్‌లో పడుకుని ప్రజలంతా నిద్రలో ఉన్నట్లు భ్రమపడుతున్నారన్నారు.

## ఎమ్మెల్సీ టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి టిటిఎ మద్దతు

### సంఘ అధ్యక్షుడు హరికిషన్



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** ఈ నెల 13న జరగనున్న హైదరాబాద్–మహబూబ్‌నగర్– రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలోలన టీఎస్ యూటీఎఫ్ బలపరచిన మాణిక్‌రెడ్డికి తమ మద్దతును ఇస్తున్నట్లు ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్(టీటీఏ) ప్రకటించింది. తమ సంపూర్ణ మద్ధతును మాణిక్‌రెడ్డికి ఇస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ హరికిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన లేఖను వారు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవికి మంగళవారం అందించారు. ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న టీఎస్ యూటీఎఫ్‌తో ఐక్య ఉద్యమాల్లో కలసి పనిచేస్తున్నామన్నారు. ఈ ఐక్యతను బలోపేతం చేసేందుకు మాణిక్‌రెడ్డికి మద్ధతు ఇవ్వాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని హరికిషన్ తెలిపారు. టీటీఏ ఉపాధ్యాయులందరూ మాణిక్‌రెడ్డి గెలుపుకోసం పనిచేయనున్నట్టు తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 17

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 17 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,830 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3929 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,26,058 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,587 మంది కోలుకోగా (99.50శాతం) మంగళవారం 18 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 132కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 15 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# 56.20 లక్షల ఎకరాల్లో వరి నాట్లు

### 72 లక్షలకు చేరిన యాసంగి సాగు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 150.64 శాతం మేర 72 లక్షల 08 వేల 793 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. యాసంగి సాగు సాధారణ విస్తీర్ణం 47 లక్షల 85 వేల 513 ఎకరాలు కాగా, గత ఏడాది ఇదే సమయానికి 54 లక్షల 38 వేల 211 ఎకరాల్లో సాగు కాగా, ఈ ఏడాది అంతకన్నా 17 లక్షల 70 వేల ఎకరాల్లో ఎక్కువగా సాగు కావడం విశేషం. ఇందులో ప్రధానంగా వరి పంట విషయానికి వస్తే 167.57 శాతం సాగైంది. వరి సాధారణ విస్తీర్ణం 33 లక్షల 53 వేల 921 ఎకరాలు కాగా, ఈ యాసంగిలో 56 లక్షల 20 వేల 057 ఎకరాలు సాగైంది. గత ఏడా ఇదే సమయానికి 37 లక్షల 79 వేల 837 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఇక మరో ప్రధాన పంట మొక్కజొన్న 137.50 శాతం చొప్పున 6 లక్షల 37 వేల 489 ఎకరాల్లోను, జొన్న 1 లక్ష 22 వేల 695 ఎకరాల్లో, శెనగలు 3 లక్షల 63 వేల 484 ఎ మినపకరాల్లో, వేరుశెనగ 2 లక్షల 42 వేల 510 ఎకరాల్లో సాగు చేశారు. అయితే పప్పు ధాన్యాల సాగు మాత్రం అంతంత మాత్రంగానే జరిగింది. శెనగలతో కలిపి మిగిలిన కందులు, పెసలు, మినుములు తదితర పప్పు ధాన్యాలు కేవలం 4 లక్షల 31 వేల 809 ఎకరాల్లో సాగు చేశారు. వీటిలో కందులు 2 వేల 564 ఎకరాల్లో, మినుములు 45 వేల ఎకరాలు, పెసలు 12 వేల ఎకరాలు, బొబ్బర్లు 1,185 ఎకరాల్లో, ఉలవలు 7 వేల 282 ఎకరాల్లో సాగు చేశారు. అలాగే వేరుశెనగ మినహా మిగిలిన ఆయిలు పంటల సాగు కూడా అంతంత మాత్రంగానే నమోదైంది.

## రామగుండంలో నిలిచిన యూరియా ఉత్పత్తి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో సాంకేతిక లోపాలు వెంటాడుతున్నాయి. దీని ప్రభావం యూరియా ఉత్పత్తిపై తీవ్రంగా చూపుతోంది. రామగుండం ఎరువుల కర్మాగారంలో యూరియా ఉత్పత్తి దినదిన గండంగా మారింది. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో యూరియా ఉత్పత్తికి ఆటంకం కలుగుతోంది. రామగుండం ఎరువుల కర్మాగారంలో తాజాగా మరోసారి గ్యాస్ పైప్ లైన్ పగిలింది. గ్యాస్ లీక్ కావడంతో అధికారులు యూరియా ఉత్పత్తిని నిలిపివేశారు. ఇలా గత నాలుగు నెలల్లో మూడు సార్లు జరిగింది. ఎప్పటికప్పుడు సాంకేతిక లోపాలతో యూరియా ఉత్పత్తికి ఆటంకం కలుగుతుండటం సర్వసాధారణమైంది. అమ్మోనియా ప్లాంట్‌లో లీకేజ్‌లు ఏర్పడటం, పైపు లైన్ నుండి గ్యాస్ లీక్ అవుతున్న నేపథ్యంలో యూరియా ఉత్పత్తిని తరచూ నిలిపివేస్తున్నారు.

# మంచి ఆలోచనతో ముందుకు సాగాలి

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**మేడ్చల్, మార్చి 7, ప్రభాతవార్త :** ఒక ఆలోచనతో ప్రపంచాన్నె మార్చె శక్తి ఉందని, మంచి ఆలోచనతో ప్రణాళిక బద్దంగా ముందుకు సాగితే సాదించలేనిది ఏది లేదని ఎమ్మెల్సీ కవిత అన్నాడు. మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి యూనివర్శిటి ప్రాంగణంలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేటి ఆదునిక కాలంలో మహిళలకు ఇంకా సమాన అవకాశాలు లేవని అన్నారు. సమానమైన పని వేళలు, సమానమైన జీతాలు మహిళలకు అందడం లేదన్నారు. అడగనిదే అమ్మైన అన్నం పెట్టదని, కంపెనీలల్లో మనం కూడ సమానమైన జీతం కావాలని ధైర్యంగా అడగాలని తెలిపారు. ధైర్యంతో ముందుకు సాగినప్పుడే ఏ పనైన విజయవంతమౌతుందని, ఒక ఐడియా, సిన్సియారిటి, డిడికేషన్‌తో ముందుకు సాగితే డబ్బులు అవంతట అవే వస్తాయన్నారు. మంచి ఆలోచన ఉంటే ప్రపంచాన్నే జయించవచ్చని, కష్టపడి చదుకుని ఉద్యోగం చేయడమే కాదు పది మందికి ఉపాధి కల్పించే విదంగా కంపనీలు స్థాపించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ఆలోచనతో వచ్చిన వారిని ప్రోత్సహించి ఎదిగే విదంగా చేయూతనందిస్తున్నారన్నారు. ఆదునిక కాలంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కాలానుగుణంగా అప్‌డేట్ అవ్వాలని తెలిపారు. మహిళలు స్మార్ట్‌గా కాకుండ స్మార్ట్‌ఫోన్‌లాగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటి చాన్సిలర్ కల్పనారెడ్డి, డైరెక్టర్లు షాలినిరెడ్డి, ప్రీతిరెడ్డి, ప్రిన్సిపల్ మాదవిలత, అద్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

## విశిష్ట సేవలందించిన మహిళలకు నేడు పురస్కారం

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలు ఇవ్వనుంది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మొత్తం 27 మంది మహిళాలకు ఈ నెల 8వ తేదీ బుధవారం ప్రశంసా పత్రంతో పాటు, ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని అందచేయనున్నారు. స్పెషల్ అవార్డులకు ఎంపికైన వారి జాబితాను రూపొందించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి హక్కళికేరి మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

## టీచర్ల పదోన్నతుల విషయంలో ప్రభుత్వం తీరు దారుణం

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** టీచర్ల పదోన్నతల విషయంలో బిఆర్ఎస్ దారుణంగా వ్యవహరిస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదలచేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై దశాబ్ధాలుగా హర్షవర్ధన్‌రెడ్డి పోరాటం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే టీచర్ల సమస్యలపై పరిష్కారం చేస్తారన్నారు. రాజస్థాన్ మాదిరిగా ఇక్కడ అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు సిసిఎస్ రద్దుచేసి,పాత పెన్షన్ విధానం తీసుకుని వస్తామన్నారు. 317 జిఓ వల్ల కోల్పోయిన స్థానికతను తీసుకుని వస్తామని, కెజిబివి టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. టీచర్ల పదోన్నతల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని, జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. తాము అధికారం లోకి వస్తే నెల మొదటి రోజునే జీతాలు పడేలా చూస్తామన్నారు.

# నకిలీ జనన, మరణ ధృవపత్రాలపై విజిలెన్స్ విచారణకు బల్దియా కమిషనర్ ఆదేశం

### నేడు విచారణ చేపడతాం: ఎవిడిఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** సరైన ఆధారాలు లేకుండా జారీ చేసిన 31వేల జనన, మరణ ధృవపత్రాలను బల్దియా ఆపేయడం సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో నకిలీ ధృవపత్రాలపై జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. సరైన ఆధారాలు లేకుండా జారీ చేసిన ఈ ధృవపత్రాలపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేయడంతో పాటు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఈ నకిలీ ధృవపత్రాలు అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ ఉదాసీనత వల్లే జనన, మరణ ధృవపత్రాలు నగరంలో వ్యాపారంగా మారాయంటూ ప్రతిపక్ష నేతలు మండి పడుతున్నారు.

మరోవైపు వేలాది జనన,మరణ ధృవపత్రాలు బ్లాక్‌లో పెట్టడంతో అందులో సరైన ధృవపత్రాలు పెట్టిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు ఈ నకిలీ జనన,మరణ ధృవపత్రాలపై కమిషనర్ విజిలెన్స్ విచారణకు ఆదేశించడంతో, బుధవారం నుంచి విచారణ చేపట్టనున్నట్లు జిహెచ్ఎంసి ఏవిడిఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ జనన,మరణ ధృవపత్రాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కమిషనర్‌కు నివేదిక అందివ్వనున్నట్లు తెలిపారు. అయితే ఈ జనన, మరణ ధృవపత్రాలకు సంబంధించి వివరాలను అసిస్టెంట్ మెడికల్ అధికారులు నమోదు చేసి, ధృవపత్రాలను జారీచేస్తారు. అయితే వీరు పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేయకపోవడం, నిర్లక్ష్యం కారణంగానే ఈ ధృవపత్రాలు జారీ అయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బ్లాక్‌లో పెట్టిన ధృవపత్రాలకు సంబంధించిన డాక్యుమెంట్‌లను ఆన్ లైన్‌లో అప్‌లోడ్ చేయగానే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అన్‌బ్లాక్ చేసి వెంటనే ధృవపత్రాలను అందిస్తామన్నారు.

మార్చి 6న హైదరాబాద్ వ్యాప్తంగా 27 వేల జనన మరణ పత్రాలు, 4000 డెత్ సర్టిఫికెట్లు జిహెచ్ఎంసి రద్దు చేసింది. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా సర్టిఫి కెట్లులు జారీచేసిన మీ సేవా సెంటర్‌లపై గత యేడాది డిసెంబరులో సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. మెహదిపట్నం, చార్మినార్, బేగంపేట, సికింద్రాబాద్ సర్కిల్‌లో జారీచేసిన 31వేల సర్టిఫికెట్లను గుర్తించి రద్దుచేశారు.

## సీనియర్ జర్నలిస్టు సిహెచ్ రాజేశ్వరరావు కన్నుమూత



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** ప్రముఖ పాత్రికేయులు సిహెచ్. రాజేశ్వరరావు(83) తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పాత్రికేయుడిగా, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డికి ముఖ్యమంత్రి పత్రికా సలహాదారుడిగా సమర్థవంతంగా పనిచేశారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీపీఆర్‌ఓగా ఉన్నారు. పరిశోధనాత్మక జర్నలిజానికి కూడా ఎంతో కృషి చేశారు. ఢిల్లీ, హైదరాబాద్‌లో ఆంధ్రపత్రికలో చాలాకాలం పనిచేశారు. ఢిల్లీలోని ఇండియన్ ఎక్స్‌ప్రెస్, డెక్కన్‌క్రానికల్‌లో పనిచేశారు.

# తెలంగాణకు చేరిన కిసాన్ యాత్ర

### రైతుబంధు సమితి ఛైర్మన్‌తో భేటీ

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ కన్యాకుమారి నుండి పార్లమెంట్ వరకూ రైతు సంఘాల నేతలు చేపట్టిన కిసాన్ యాత్ర తెలంగాణకు చేరింది. 20 మందితో కూడిన ఈ బృందం హైదరాబాద్‌లో రైతు బంధు సమితి రాష్ట్ర చైర్మన్ పి రాజేశ్వర్‌రెడ్డితో భేటీ అయింది. ఈ సందర్భంగా దేశంలో వ్యవసాయ, రైతుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

కనీస మద్దతు ధరల చట్టం రావాలని, జన్యు మార్పిడి పంటలకు అనుమతి ఇవ్వవద్దని, రైతుల అంగీకారం లేకుండా భూ సేకరణ చేయవద్దని, జాతీయ బ్యాంకుల నుండి తీసుకున్న అప్పులు మాఫీ చేయాలని, నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఈ ఉద్యమంలో పెట్టిన కేసులను ఉపసంహరించుకోవడం వంటి డిమాండ్లతో యాత్ర చేస్తున్నట్లు వివరించారు. ఈ యాత్ర ఈ నెల 20న ముగుస్తున్న నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. కాగా తెలంగాణలో వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల గూర్చి రాజేశ్వర్‌రెడ్డి వారికి వివరించారు. రైతు సంఘాలు చేపట్టిన ఢిల్లీ యాత్ర విజయవంతం కావాలని చెప్పారు.

# విద్యుత్ ఉత్పత్తిలో 12 శాతం వృద్ధి సాధించిన ఎన్టీపిసి

### 364.2 బిలియన్ యూనిట్లకు చేరిన ఉత్పత్తి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రంగ విద్యుత్ దిగ్గజం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) విద్యుత్ ఉత్పత్తిలో వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలోని ఏప్రిల్ నుండి గత నెలాఖరు వరకూ విద్యుత్ ఉత్పత్తిలో 12 శాతం వృద్ధిని సాధించి 364.2 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. ఎన్టీపీసీ సోమవారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. ఇక ఎన్టీపీసీ దాని క్యాప్టివ్ గనుల నుండి బొగ్గు ఉత్పత్తిలో పెరుగుతున్న ధోరణిని ప్రదర్శిస్తూనే ఉంది. 2.6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగ్గా 2.5 మిలియన్ టన్నులను రవాణా చేసింది. ఈ విధంగా అంతకు ముందు సంబంధిత సంవత్సరం ఫిబ్రవరిలో వరుసగా 80 శాతం, 87 శాతం చొప్పున బలమైన వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 20 మిలియన్ టన్నులు దాటింది. ఎన్టీపీసీ తన బొగ్గు గనుల నుండి ఉత్పత్తిని పెంపొందించడానికి పలు చర్యలు చేపట్టింది.

## 30 శాతం తగ్గిన వంట నూనె ధరలు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** హోలీ, మహిళా దినోత్సవం సందర్భంగా వంట నూనెల ధరలు దిగొచ్చాయి. పండుగల సందర్భంగా వంట నూనెలకు డిమాండ్ పెరిగినప్పటికీ ధరలు మాత్రం తగ్గాయి. వంట నూనె ధరలు ఏకంగా 30 శాతం రేట్లు తగ్గాయి. ఆవాల నూనె లీటరు 165 రూపాయల నుండి 170 రూపాయలకు పెరగ్గా, ఇప్పుడు అది తగ్గి 135 రూపాయల నుండి 145 రూపాయల మధ్య పలుకుతోంది. ఇక రిఫైన్డ్ సోయాబీన్ వంట నూనె ధర 115 రూపాయలకు పడిపోయింది. సన్ ఫ్లవర్ ఆయిల్ రేటు 120కు తగ్గింది. కాగా గత వారం క్రితం వంట నూనెల ధరలు మరోసారి పెరిగాయి. కేవలం నెల రోజుల వ్యవధిలోనే వేరుశెనగ నూనె ధర లీటరుకు 15 రూపాయల నుండి 20 రూపాయలకు పెరిగింది. ఈ నెల 26వ తేదీ నాటికి వేరుశెనగ నూనె లీటరుకు 180 రూపాయలకు చేరింది. పామాయిల్ ధర లీటరుకు 3 రూపాయల నుండి 5 రూపాయల వరకూ ఎగబాకి ప్రస్తుతం 104 రూపాయలకు చేరుకుంది. ఇక పొద్దుతిరుగుడు నూనె లీటరుకు 135 రూపాయల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో క్వింటాలు 7,400 రూపాయల నుండి 8,400 రూపాయల వరకూ ధర పలుకుతోంది. పొద్దుతిరుగుడు నూనె లీటరు ధర 135 రూపాయల వద్ద ఉంది. మరోపక్క దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 9 రకాల నూనెగింజల పంటలు కలిపి 423 లక్షల టన్నులను లక్ష్యంగా నిర్ణయించగా, రెండో ముందస్తు అంచనాల ప్రకారం 400 లక్షల టన్నుల మేర వస్తుందని గుర్తించారు. దేశంలో వేరుశెనగ సాగు, ఉత్పత్తిలో గుజరాత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. మొత్తం ఉత్పత్తిలో 45 శాతం పంట ఆ రాష్ట్రంలోనే పండిస్తున్నారు. తర్వాత రాజస్థాన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో వంట నూనెల ధరలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నట్లు మార్కెటింగ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం

## ఎస్‌హెచ్‌జిఎస్‌లకు రూ.12,684 కోట్ల రుణాలు



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** మహిళా సంక్షేమానికి, సాధికారితకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. స్వయం సహాయక సంఘాలు, ఆరోగ్యలక్ష్మి, కల్యాణలక్ష్మి, షీ టీమ్స్, భరోస కేంద్రాలు ఇలా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళా సాధికారతలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రభుత్వం మంగళవారం ఒక ప్రకటనలో వీటి వివరాలు వెల్లడించింది. బ్యాంకు లింకేజీలను సులభతరం చేయడం ద్వారా సంఘాలకు పంపిణీ చేసింది మూడు రెట్లు పెరిగింది. రాష్ట్రంలో 32 జిల్లా సమాఖ్యలు, 553 మండల సమాఖ్యాలు, 17,954 గ్రామ సమాఖ్యలు ఉన్నాయి. రాష్ట్రం ఏర్పడక ముందు 3,60,311 ఎస్‌హెచ్‌జీలు ఉండగా, తదుపరి ఎనిమిదేళ్లలో 76,321 సంఘాలను ఏర్పాటు చేయడంతో మొత్తం 4.50 లక్షలకు చేరగా, వీటిలో 46,66,523 మంది సభ్యులు ఉన్నారు. 2014-15లో 3,738.67 కోట్ల రూపాయల ఉండగా, అది ఇప్పటి వరకూ 12,684.59 కోట్ల రూపాయలకు పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో 18,680 సంఘాలకు 1,458.97 కోట్ల రూపాయలు అందించారు. రాష్ట్రం ఏర్పాటు నుండి 2021-22 వరకూ గ్రామీణ ప్రాంతాల్లోని సంఘాలకు 56 వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ చేయగా, ప్రస్తుత సంవత్సరం 15 వేల కోట్ల రూపాయలు లక్ష్యంగా ఉంది. కాగా,మహిళా భద్రత కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్‌ను ఏర్పాటు చేసి దేశంలోనే తొలిసారిగా మహిళల అత్మ విశ్వాసాన్ని పెంపెంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా షీ టీమ్స్, భరోసా, షీ భరోసా సైబర్ ల్యాబ్, మానవ అక్రమ రవాణ నివారణతో పాటు, అపరేషన్ స్మైల్, ముస్కాన్ అమలు చేస్తోంది. మహిళా సమస్యలపై 2021లో 5,145 ఫిర్యాదులు అందగా వాటిని పరిష్కరించాం. సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చిందుకు 6 భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. బాల్య వివాహాలను అరికట్టడం, మహిళలు భారం కాకూడదని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ప్రవేశపెట్టారు. 18 ఏళ్లు దాటిన మహిళలు వారి పెళ్లి ఖర్చులకు అర్థిక సహాయం అందించబడుతుంది. ఈ ఏడాది జనవరి వరకూ 2.4 లక్షల ఎస్సీ, 1.5 లక్షల ఎస్టీ, 5.9 లక్షల బిసి, 2.4 లక్షల మైనార్టీ కుటుంబాలకు 10 వేల కోట్ల రూపాయల మేర లబ్ధిపొందాయి. ఇక తల్లిబిడ్డల అరోగ్య సంరక్షణ కోసం పోషకాహార, ఇమ్యూనైజేషన్ లోపాలు అధికమించేందుకు ఇప్పటి వరకూ 13,29,951 మందికి కెసిఅర్ కిట్ ఇవ్వడం జరిగింది. మాతా శిశు మరణాలు తగ్గించడం కూడా ఈ పథకం లక్ష్యంగా ఉంది.

ఈ కిట్ కింద సర్కారు దవాఖానాలో పుట్టిన మగ శిశువునకు 12 వేలు, అడశిశువుకు 13 వేల రూపాయలు నాలుగు విడతలుగా అందిస్తోంది. అయితే అదివాసీ గిరిజనుల విషయంలో కెసిఅర్ కిట్ నిబంధనలకు మినహాయింపు ఇచ్చింది. 2017 నుండి ఇప్పటి వరకూ 13,29,951 మంది లబ్ధి పొందారు. ఈ పథకం అమలుకు 1,176.54 కోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరిగింది. అలాగే 243.68 కోట్లతో 11,82,014 కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో శిశువు అరోగ్య సంరక్షణకు అవసరమైన 15 రకాల వస్తులును ప్రభుత్వం అందచేస్తోంది.

# యుపి వారియర్స్‌పై ఢిల్లీ కేపిటల్స్ గెలుపు

## మెక్‌గ్రాత్ ఒంటరిపోరాటం వృథా



**నవీముంబయి, మార్చి 7:** వుమన్స్ ప్రీమియర్‌లీగ్‌లోభాగంగా ఢిల్లీకేపిటల్స్ రెండో విజయం నమోదుచేసింది. యూపి వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ 42 పరుగులతో విజయం సాధించింది. 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యూపి వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 169 పరుగులుచేయగలిగింది. తాహిలా మెక్‌గ్రాత్ 50 బంతుల్లో 90పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. 11ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఆమెఖాతాలో నిలిచాయి. చివరికంటూ చేసిన ఆమె పోరాటం వృథా అయినా ఆకట్టుకుంది. ఆమె మినహా మిగిలినవారంతా విఫలం అయ్యారు. జెస్ జొనాస్సెన్ మూడు వికెట్లుతీసింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన ఢిల్లీ కేపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 211 పరుగులుచేసింది. ఢిల్లీ కెప్టెన్ మెగ్‌లానింగ్ 42 బంతుల్లో పదిఫోర్లు, మూడు సిక్సర్లతో 70 పరుగులుచేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. చివరిలో జెస్ జాన్సెన్ 20 బంతుల్లో 42 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. జెమీమా రోడ్రిగ్స్ 22 బంతుల్లో 34 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి విధ్వంసం సృష్టించారు.

31పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి యూపి వారియర్స్ కష్టాలు కొనితెచ్చుకుంది. క్యాప్స్ బౌలింగ్‌లో సెహ్రావత్ ఒకే ఒక్కపరుగుచేసి కీపర్‌కు క్యాచౌట్ అయింది. కెప్టెన్ ఆలిసా హేలీ 24 పరుగులుచేసి జాన్సన్ బౌలింగ్‌లో రాధా యాదవ్‌కు క్యాచౌడ్ అయింది. తర్వాత గత మ్యాచ్ హీరో కిరణ్ నవగిరే రెండుపరుగులుచేసి జాపన్సెన్‌బౌలింగ్‌లోనే వెనుదిరిగింది. మ్యాచ్‌మధ్యలో వర్షం అంతరాయం కలిగించినా ఢిల్లీ కేపిటల్స్ తన దూకుడు మాత్రం తగ్గించలేదు. యూపివారియర్స్ బౌలింగ్‌లో సోఫీ ఎస్సెల్‌స్టోన్ షబ్నిమ్ ఇస్మాయిల్ రాజేశ్వరి గైక్వాడ్, తాహిలా మెక్‌గ్రాత్ తలా ఒక వికెట్‌తీసారు.



మంగళవారం ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి చల్లా వెంకటరామ్‌రెడ్డి, చిత్రంలో మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

# ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై నేతల ఫిర్యాదు

### చర్యలు తీసుకోవాలని భట్టితో అనిల్, అద్దంకి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** కాంగ్రెస్ పార్టీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్,పీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎల్పీ నేత భట్టి విక్రమార్కను కలిసి ఫిర్యాదు చేశారు. పీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌ను దూషించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. ఎంపీ వైఖరిని తప్పుబట్టారు. మరోవైపు కోమటిరెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ ఏఐసిసిపై ఒత్తిడి పెంచేందుకు బడుగుబలహీన వర్గాల నాయకులంతా పార్టీ సీనియర్ నాయకులను కలవనున్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ కుమారుడు సుహాస్‌కు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫోన్ చేసి దూషించడం వివాదానికి కారణమైన సంగతి తెలిసిందే. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనపై, తన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పార్టీకి ఫిర్యాదు చేసినట్లు చెరుకు సుధాకర్ వెల్లడించారు. కోమటిరెడ్డిపై తాను ఏ రోజు ఎలాంటి విమర్శలు చేయలేదని, ఆయన ఫోన్‌లో మాట్లాడిన మాటలు దారుణంగా ఉన్నాయన్నారు. ఎంపీ మాటలు క్రిమినల్ ఆలోచనతో ఉన్నాయి. హాస్పిటల్‌ను పేల్చేస్తాం. వంద మంది తిరుగుతున్నారని చెబుతున్నారు. ఇది మేం సామాన్యంగా తీసుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి అందుబాటులో లేకపోవడంతో సీనియర్ ఉపాధ్యక్షుడు కుమార్‌రావుకు సోమవారంనాడు ఫిర్యాదు చేశారు. .

# మే 7న నీట్-2023

### ఏప్రిల్ 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కాలేజీల్లో వైద్య విద్యలో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్ యూజీ)-2023 పరీక్షకు మే 7న నిర్వహించనున్నారు. పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించినట్టు ఎన్‌టీఏ అధికారులు ప్రకటించారు. నీట్-2023కి సంబంధించిన దరఖాస్తులను ఏప్రిల్ 6 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు ఎన్‌టీఏ అధికారులు తెలిపారు. మే 7న పరీక్షను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షను దేశ వ్యాప్తంగా 13 భాషల్లో పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్ష ఫీజును జనరల్ అభ్యర్థులకు రూ. 1700 కాగా.. ఈడబ్ల్యూఎస్, ఓబీసీ వారికి రూ. 1600, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జండర్ వారికి రూ. 1000గా నిర్ణయించారు. ఇతర దేశాల్లో పరీక్షకు హాజరయ్యే వారికి రూ. 9500గా ఫీజును నిర్ణయించారు. పరీక్షా నిర్వహణ నగరాల వివరాలను తరువాత ప్రకటిస్తారు. అడ్మిట్ కార్డుల గురించిన సమాచారిన్న తరువాత తెలియజేయనున్నట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. 200 మల్టీపుల్‌ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పరీక్షను 200 నిమిషాల పాటు కొనసాగిస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు ఉంటాయి.

# ఇద్దరు మహిళలు దుర్మరణం

### రెండు రోజులుగా అదృశ్యం..

### ఏరట్టం చెరువులో కనుగొన్న శవాలు

**తాడ్వాయి, ప్రభాతవార్త:** ఇద్దరు గొత్తికోయ మహిళలు భర్తలను వదిలేసి తిరుగుతున్నారని గొత్తిగూడెం పెద్దలు ఇద్దరు మహిళలు మడకం రమాదేవి, కల్తి విమలను మందలించారు. మనస్తాపానికి గురైన ఆ ఇద్దరు నాలుగు రోజుల నుండి కనిపించకుండా పోయారు. వారి మృతదేహాలు భూపతిపురం శివారులోని దేవుని గుట్ట వద్ద కనిపించాయి. మడకం లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఘనంగా హోలీ వేడుకలు

**హైదరాబాద్ (నార్సింగి), మార్చి 7, ప్రభాతవార్త :** గండిపేట్ మండలంలో "హోలీ" వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్, మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల్లో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఆడ,మగ, చిన్న పిల్లలు అందరూ ఆనందగా ఒకరికొకరు రంగులు పూసుకొని హోలీ పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు బైక్‌లపై కేరింతలు కొడుతూ ఒక కాలనీ నుంచి మరో కాలనీకి తిరిగి తమ స్నేహితులందరిని కలుసుకొని రంగుల కేళీ హోలీని జరుపుకున్నారు. గ్రామాలు, కాలనీలలోని రోడ్లన్నీ రంగుల మయంగా మారాయి. నార్సింగిలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తన స్నేహితులు, అనుచర గణంతో పెద్ద ఎత్తున హోలీ సంబరాలు జరుపుకున్నాడు. అలాగే బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, సాగర్‌గౌడ్, నాయకులు పాపయ్యయాదవ్, నాగరాజు, పాండు, రాజిరెడ్డి, ప్రేమ్‌గౌడ్, మంచిరేవులలో మాజీ సర్పంచ్ మేకల ప్రవీణ్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి లంకల పాపిరెడ్డి, పొన్న రమేష్, వట్టినాగులపల్లిలో మాజీ ఎంపిటిసి గొల్ల నాగేష్ యాదవ్, కోకాపేట్‌లో కౌన్సిలర్లు శివారెడ్డి, విజయ్‌బాబు, దుర్గేష్ యాదవ్, ఖానాపూర్‌లో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండలో ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తదితరులు హోలీ వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం..

### మరిన్ని సిఐఐ సదస్సులు నిర్వహిస్తాం

### సంస్థ వార్షిక సదస్సులో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** ఫార్మా పరిశ్రమలకు ఒకచోట అత్యుత్తమ వసతులు కల్పిస్తున్నామని తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. వ్యాపారాలు, పెట్టుబడులకు రాష్ట్రంలో అద్భుతమైన వాతావరణం ఉందని చెప్పారు. ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు హైదరాబాద్‌లో తమ కేంద్రాలను ఏర్పాటు చేశాయన్నారు. అమెజాన్, గూగుల్,మైక్రోసాఫ్ట్,అడోబ్ వంటి సంస్థలు అతి పెద్ద క్యాంపస్‌లను నగరంలో ఏర్పాటు చేశాయని ఆయన గుర్తు చేశారు. సిఐఐ తెలంగాణ వార్షిక సమావేశంలో కెటిఆర్ మాట్లాడారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని, మరిన్ని సిఐఐ సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. 2013లో పోలిస్తే రాష్ట్రంలో పెట్టుబడులు రెట్టింపయ్యాయని, 2030 నాటికి 250 బిలియన్ డాలర్లు సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, హైదరాబాద్‌కు ఎన్నో అనుకూలతల,బలాలు ఉన్నాయని, లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. 9 బిలియన్ టీకాలు నగరంలో ఉత్పత్తి అవుతున్నాయని, ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తయే టీకాల్లో 50శాతం హైదరాబాద్‌లోనే తయారవుతాయన్నారు. ఫార్మా పరిశ్రమలకు ఒకేచోట అత్యుత్తమ వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సుల్తాన్‌పూర్ వద్ద అతిపెద్ద మెడికల్ డివైజెస్ పార్కు ఏర్పాటు చేశామని తెలిపారు. లైఫ్ సైన్సెస్‌తో పాటు టెక్నాలజీ రంగానికీ హైదరాబాద్ అత్యుత్తమ వేదికగా మారిందని, ప్రైవేటు రంగంలో ఉపగ్రహాల తయారీ మొట్టమొదటిగా నగరంలోనే జరిగిందని, ప్రైవేటుగా రాకెట్ లాంచింగ్ చేసిన స్కైరూట్ సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో అతి పెద్ద మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేశామని, దేశానికే హైదరాబాద్ మొబిలిటీ కేంద్రంగా మారుతుందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. ఎలక్ట్రిక్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని,ముందు




చూపుతో ఈవీ, బ్యాటరీల తయారీ రంగంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. టెక్స్‌టైల్ రంగంలోనూ పెట్టుబడులకు విస్తృత పరిధి ఉందని, భారీ స్థాయిలో కాకతీయ టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొంగర కలాన్‌లో ఫాక్స్‌కాన్ సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని, ఫాక్స్‌కాన్ సంస్థకు 200 ఎకరాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉండే పరిశ్రమలకు నీటి సమస్య కూడా లేదని కెటిఆర్ స్పష్టం చేశారు.

**విదేశీ కంపెనీలకు గమ్యస్థానంగా దక్షిణాది: భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల**

తెలంగాణకు పెట్టుబడుల కోసం మంత్రి కెటిఆర్ కృషి చేస్తున్నారని భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల అన్నారు. రాష్ట్రం సాధిస్తున్న వృద్ధి వల్లే పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. పెట్టుబడిదారులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం బాగుందన్నారు. రాష్ట్రంలో టీఎస్ ఐపాస్ ద్వారా సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం బాగుందని, ఆవిష్కరణలను ప్రోత్సహించే టీ హబ్ మంచి ఆలోచన,పునరుత్పాదక రంగంలో పరిశ్రమలను ప్రభుత్వ ప్రోత్సహిస్తుందని తెలిపారు. విదేశీ కంపెనీలకు దక్షిణాది రాష్ట్రాలు గమ్యస్థానంగా ఉన్నాయని సుచిత్ర ఎల్ల పేర్కొన్నారు.

# టిటిడి ఇచ్చిన స్థలం అనుకూలం కాదు!

### ఎపిఆర్టీసి యాజమాన్యం నిరాకరణ

### కొండపై ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం ఇంకా జాప్యం?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో ప్రస్తుతం 40వరకు ఎలక్ట్రిక్ (విద్యుత్‌తో) బస్సులు తిరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ బస్సుల సంఖ్య పెరిగి, వీటిని ఆపేందుకు, విద్యుత్‌ఛార్జింగ్‌కు వీలుగా తిరుమల కొండపైనే విద్యుత్ బస్‌స్టేషన్ నిర్మించాల్సిన అవసరాన్ని కూడా గుర్తించారు. ఇందుకు అనుగుణంగా ఆర్టీసి యాజమాన్యం నుంచి టిటిడికి అందిన ప్రతిపాదనలతో తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలో 2.86 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2022 ఏప్రిల్ 30వతేదీ టిటిడి పాలకమండలి తీర్మానం చేసింది. దాదాపు పదినెలలకాలం స్తబ్దుగా ఉంటూ వచ్చిన ఆర్టీసి రెండు నెలలక్రిందట ఆ స్థలాన్ని పరిశీలించి, అనుకూలంగా లేదని తేల్చ దంతో కొత్త సమస్య ఎదురైంది.

శేషాచలంకొండల్లోని సప్తగిరులపై పర్యావరణ పరిరక్షణతో బాటు కాలుష్యనియంత్రణకు అమలు చేస్తున్న కార్యాచరణలో విద్యుత్‌తో నడిచే బస్సులను ఆర్టీసి యాజమాన్యం అందుబాటులోకి తీసుకువచ్చి నడుపుతోంది. మొదటిదశలో 50 బస్సులు తిరుమలకు తీసుకువచ్చేందుకు గత ఏడాది ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించినా, ఆచరణలో 10బస్సులతో మొదలుపెట్టింది. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటగా పది బస్సులు భక్తుల రవాణాకు సమకూ రాయి. ప్రస్తుతం 40 బస్సులు తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో సురక్షితంగా సాఫీగా తిరుగు తున్నాయి.

ఈ బస్సుల సామర్థ్యం 32మంది ప్రయాణీకులు మాత్రమే కూర్చునే వీలుంది. మరో వారం రోజుల్లో మొత్తం మొదటిదశలో తిరుమల- తిరుపతి మధ్య నడిచే ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 50కి చేరుకో నున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేకంగా తిరుమలకొండపై ఇప్పటికీ విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రాలేదు. తిరుమలను కాలుష్యరహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్ద డంలో తిరుమల తిరుపతి దేవస్థానం 2020వ సంవత్స రంలోనే కొన్ని కఠిన చర్యలు అమలుచేయ డానికి సిద్ధమైంది. అందులో తొలుత ప్లాస్టిక్ సంచులు, తాగునీటి సీసాలు, ప్లాస్టిక్ వస్తువులు వినియో గించడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ నిషేధం అమలులో టిటిడి అధికారులు విజయం సాధించారు.

**స్థలం చిక్కుతో ఆర్టీసికి కొత్తసమస్య!**

ఏడాది కాలంనుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. రోజుకు సరాసరి లక్షమందివరకు వస్తుండగా రోజువారీగా 80వేల మంది భక్తులకు దర్శనం చేయిస్తున్నారు. వీరిలో 50వేలమంది భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణి స్తున్నారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 352వరకు డీజిల్‌తో నడిచే బస్సులు , 40వరకు విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో బాటు విద్యుత్ బస్సులకు ఆదరణ కూడా పెరిగింది.

# 9న కరీంనగర్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగసభ

### చత్తీస్‌గఢ్ సిఎం రాక, అనుమతిచ్చిన పోలీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** ఈనెల 9వ తేదీన కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సభకు పోలీసులు అనుమతిని ఇచ్చారు. ఈ సభకు చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ హాజరు కానున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న పథకాల విషయమై కాంగ్రెస్ నేతలు ఈ సభ ద్వారా ప్రకటన చేసే అవకాశం ఉంది. హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహిస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్ర ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానకొండూరు నియోజకవర్గంలో సాగుతుంది. ఈనెల 9వ తేదీ నాటికి రేవంత్‌రెడ్డి పాదయాత్ర కరీంనగర్ నియోజకవర్గానికి చేరుకోనుంది. అదే రోజున సభ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. గత నెల 6వ తేదీన రేవంత్‌రెడ్డి మేడారంలో పాదయాత్రను ప్రారంభించారు. తొలి విడత 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రేవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించనున్నారు. 60 రోజులుగా రేవంత్‌రెడ్డి పాదయాత్ర సాగుతుంది.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి కూడా పాదయాత్రను ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు. పీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,సిఎల్పీ నేత భట్టి విక్రమార్క కూడా పాదయాత్రను నిర్వహించనున్నారు.



# మీ ఇగో కోసం రాష్ట్ర భవిష్యత్తుపై దెబ్బకొట్టొద్దు

### అభివృద్ధికి సహకరించాలని లేఖలు రాస్తే సమాధానం కూడా ఉండదా?

### ప్రాజెక్టులకు ముందుకు రావాలని రాష్ట్ర సర్కారుకు రాసిన లేఖలను విడుదల చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7 ప్రభాతవార్త:** రాజకీయం కోసం బిజెపిని విమర్శిస్తే పర్వాలేదు, కానీ వ్యక్తిగత ఇగో కోసం తెలంగాణకు కేంద్ర చేస్తున్న సహకారాన్ని, అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకోవద్దని కల్వకుంటానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు.తెల్లారు లేస్తే, మీటింగులు పెట్టి ప్రధానమంత్రి తెలంగాణాకు ఏం చేశారని, కేంద్రం మంత్రి ఏం తెచ్చారని ప్రశ్నిస్తున్న కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు, రాష్ట్రాభివృద్ధికోసం వివిధప్రాజెక్టులకు రాష్ట్ర సర్కారు సహకారం కోరుతూ ఉత్తరాలు రాస్తే ఎందుకు స్పందించడం లేదన్నారు.కేంద్రప్రభుత్వ అధికారుల,కేంద్ర మంత్రిరాసే లేఖలను కనీసం బదులివ్వాలన్న విషయం కూడా తెలియని కెసిఆర్ దేశంలో గుణాత్మక మార్పు తెస్తామంటూ డాంభికాలు పలుకుతున్నారన్నారు. మంగళవారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో రైల్వేలు మొదలు కుని వివిధ మౌలికవసతులు, అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం చేపట్టిన ప్రాజెక్టులకు గతంలో రాసిన లేఖలకు స్పందించలేదన్నారు. ఇకనైనా తెలంగాణ పురోగతికి సహకరించాలని కోరుతూ మరోసారి ముఖ్యమంత్రికి రాసిన లేఖలను కిషన్‌రెడ్డి మీడియాకు విడుదల చేశారు.

రాజకీయాల కోసం బిజెపిని విమర్శించండి, కానీ తెలంగాణ పురోగతికి సంబంధించిన ప్రాజెక్టులను ఆపొద్దు అన్నారు. తెలంగాణప్రజల భవిష్యత్తుపై దెబ్బకొట్ట వద్దన్నారు. మాటల గారడి తప్ప నిర్మాణాత్మక అభివృద్ధి తెలంగాణలో జరగడం లేదన్నారు. కెసిఆర్ కొడుకు అబద్దాలకు మారుపేరు, రాష్ట్రంలో ఈ అవినీతి ప్రభుత్వం ఉంటే రానున్న రోజుల్లో తెలంగాణ నష్టపోతుందన్నారు. అవినీతి కుటుంబం పాలన నుంచి తెలంగాణ సమాజం విముక్తి కావలన్నారు. ఈ విషయంలో ప్రజలంతా ఆలోచించాలన్నారు. బిబి నగర్ ఏయిమ్స్ హాస్పిటల్‌పై ఆరోపణలు సరికాదన్నారు. మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో నిద్రనటించి ఇప్పుడు మెడికల్ కాలేజీ ఇవ్వాలని కోరితే అందులో అర్థమేముందన్నారు. మీ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు రాలేదన్నారు. లాస్ట్‌డేట్ అయిపోతుందని చెప్పినా, దరఖాస్తు చేసుకోండని కోరినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మాట వాస్తవం కాదా? మీ వైఫల్యం కారణంగా రాష్ట్రానికి అన్యాయం జరిగింది అని అడిగితే బామ్మర్ది, చెల్లి, అక్కడ అందరూ నా మీద పడతారన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు.

రాష్ట్ర రాజధానిలో ఒకట్రైబుల్ మ్యూజియం ఏర్పాటు కోసం కేంద్రం కోటి రూపాయలు విడుదల చేసిన, దీనిపై ముఖ్యమంత్రికి పదేపదే ఉత్తరాలు రాశానని, కానీ ఇంత వరకు స్పందనలేదన్నారు. హైదరాబాద్ మెట్రోకు రూ.1250కోట్లు విడుదల చేశారని, కెసిఆర్ మెట్రోనుమధ్యలో ఆపారన్నారు. కేంద్రం, రాష్ట్రం, ఎల్ అండ్ టి మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంజిబిఎస్ నుంచి ఫలకునుమా వరకు మెట్రో వెళ్లాలని, కానీ కెసిఆర్ తన దోస్తు మజ్లీస్ కోసం దీన్ని ఎంజిబిఎస్ వద్దే ఆపేశారన్నారు. దీంతో ఎల్ అండ్ టి మీద రూ.3000కోట్ల రూపాయల భారం పడిందన్నారు. ఎంఎంటిఎస్ రెండో దశలో భాగంగా ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు సర్వీస్ ఏర్పాటుకు రాష్ట్ర సర్కారు సహకరించడం లేదన్నారు.

రైల్వే ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించే కల్వకుంట్ల కుటుంబం,చర్లపల్లి టెర్మినల్ అభివృద్ధికి కనీసం అప్రోచ్ రోడ్డు కూడా ఇవ్వలేదన్నారు. చర్లపల్లి టెర్మినల్ అభివృద్ధికి కనీసం అప్రోచ్ రోడ్డు కూడా ఇవ్వలేదన్నారు. నాగులపల్లి స్టేషన్ విషయంలోనూ సహాయ నిరాకరణే. కేంద్రం తెలంగాణలో అన్ని రైల్వే స్టేషన్లను కేంద్రం వై ఫైగా మార్చిందన్నారు.

# ప్రజాస్వామ్యానికి బిజెపి ప్రథమ శత్రువు




- మతోన్మాద చర్యలతో ప్రజాసమైక్యతను విఛ్ఛిన్నం చేస్తున్న ఆ పార్టీని ఓడించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యానికి, లౌకికతత్వానికి ప్రథమ శత్రువు బిజేపీ ని తన మతోన్మాద చర్యల ద్వారా దేశంలో ప్రజల మధ్య సమైఖ్యతకు బిజేపీ విఘాతం కలిగిస్తుందని ప్రజా సంక్షేమం కోసం దేశ సమైఖ్యత కోసం బిజేపీని ఓడించాలని సీపీయం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా ప్లీనం సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.జ్యోతి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు అధ్యక్షతన వహించగా సీపీయం జిల్లా ప్లీనం సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య బిజేపీ మత ఉద్రిక్తతను రెచ్చగొడుతుందని విమర్శించారు.

ఎన్నికల నాడు దేశ ప్రజలకు బిజేపీ ఇచ్చిన ఏ ఒక్క వాగ్ధానాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. దేశ సంపదను కొంతమంది బడా కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. అంబానీ, అదాని అభివృద్ధే దేశం అభివృద్ధి లాగా బిజేపీ భావిస్తుందని తమ్మినేని ధ్వజమెత్తారు. దేశ ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని తమ్మినేని గుర్తుచేశారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజానీకం తలాకుతలం అవుతున్నారని, బిజేపీకి మాత్రం దేశంలోని సామాన్య ప్రజల గోడు పట్టడం లేదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడం కోసమే బిజేపీ రాజ్యంగ వ్యవస్థలన్నింటిని ధ్వంసం చేస్తుందని సీపీయం పేర్కొందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని బిజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలు పూర్తిగా నాశనం చేస్తున్నారని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెంచాలని ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. బిజేపీ మతోన్మాద చర్యల నుండి తెలంగాణను, భారతదేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడు పైన ఉందని గుర్తుచేశారు. మతోన్మాదం పైన పోరాడుతున్న లౌకిక శక్తుల తోటి సీపీయం కలిసి పనిచేస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఎటువంటి షరతులు లేకుండా గ్రామ సభలు ఆమోదించిన హక్కు పత్రాలన్నింటిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని పట్టాలు ఇవ్వాలని సీపీయం డిమాండ్ చేసింది. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దాలన్నింటిని అమలు చేయాలని, కరకట్ట నిర్మాణం పొడిగింపుకు భద్రాచలం అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోదావరి వదరల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం సీపీయం పోరాడుతుందని తెలిపారు. భద్రాచలం అభివృద్ధి, భద్రాచలం ప్రజల సంక్షేమం కోసం సీపీయం పోరాటాలు, సీపీయం ప్రజాప్రతిని కృషి, సీపీయం నాయకుల బలిధానాల వల్లనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి సాధించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో భద్రాచలం గడ్డపై ఎర్రజెండాను ఎగరవేస్తామని, ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**సిపిఎం నియోజకవర్గ కో.కన్వీనర్‌గా కారం పుల్లయ్య**

సీపీయం భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కో.కన్వీనర్‌గా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా ప్లీనంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కారం పుల్లయ్యను కో.కన్వీనర్‌గా ప్రకటించారు. ప్రస్తుతం పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌గా రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మచ్చా వెంకటేశ్వర్లుకు తోడుగా పార్టీ కార్యక్రమాలను మరింత వేగంగా అన్ని గ్రామాల్లో తీసుకెళ్ళగం కోసం కారం పుల్లయ్యను నియమించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, భద్రాద్రి జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య,ములుగు జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.జే.రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, కె.బ్రహ్మాచారి, ఎం.బీ.నర్సారెడ్డి, పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి, పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, ములుగు జిల్లా నాయకుఉల బి.రెడ్డి సాంబశివ, దుబ్బకట్ల లక్ష్మయ్య, రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, గడ్డం స్వామి, మర్లపాటి రేణుక, సున్నం గంగా, సరియం రాజమ్మ, సరియం కోటేశ్వరరావు, దొడ్డ రవి, కున్సోత్ ధర్మం, నభి, బి.రమేష్, రేపాకుల శ్రీనివాస్, జీ.పద్మ, యలమంచి వంశీ, నిమ్మల వెంకన్న, గద్దల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతకు నోచుకోని చేర్లగార్లపాడు గ్రామ పంచాయతీ

▸▸ జనాల మధ్యనే పెంట కుప్పలు, బురద మడుగులు ▸▸ అంతర్గత రోడ్లు లేక అవస్థలు

**మల్దకల్, మార్చి 7 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చెర్లగార్లపాడు గ్రామ పంచాయతీలో శుభ్రతకు నోచుకోని పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి, గ్రామీణ అభివృద్ధి కోసం కేటాయించిన లక్షల రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నప్పటికి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నట్లు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో అంతర్గత రోడ్లు లేక వీధులన్ని బురద మడుగులతో కనిపిస్తున్నాయని ఆ గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గ్రామంలో సరైన డ్రైనేజీ సైడు కాలువలు లేక గృహ అవసరాలలో వాడు కునే నీరు రోడ్ల మీదికి రావడంతో రోడ్లన్ని బురదమయంగా మారుతున్నాయని పలువురు మహిళలు ఆవేదన చెందుతున్నారు. మండలస్థాయి అధికారులు, పంచాయతీ అధికారులు రోజువారిగా గ్రామాల్లో పర్యటించినప్పటికి అవి మొక్కుబడిగానే సాగుతున్నట్లుగా విమర్శలు వస్తున్నాయి. గ్రామ అభివృద్ధి కోసం వస్తున్న నిధుల్లో అవకతవకలు జరుగుతున్నట్లు ఈ నేపథ్యంల ఇటీవల కాలంలో చెర్లగార్లపాడు గ్రామాల ప్రజలు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో ఉన్న గ్రామాలలో అంతర్గత రోడ్ల పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి ప్రజలకు రోగాలబారిన పడకుండా చూడాలని ఆయా గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


రోడ్లన్ని బురదమయంగా ఉన్న దృశ్యం

## కార్మిక నాయకుడి మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, మార్చి7 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంటకు చెందిన కార్మిక నాయకుడు బాలగోపాల్‌రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వారి స్వగృహం వద్దకు చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 13 నుంచి బొడ్రాయి మహోత్సవ వేడుకలు


**వెల్దండ, మార్చి 7, ప్రభాతవార్త:** వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామంలో బొడ్రాయి, పోచమ్మ దేవత పున: ప్రతిష్ట కార్యక్రమాలను ఈ నెల 13 నుంచి 17వ తేదీవరకు కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ అచ్చాలు రాములు, నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన బొడ్రాయి నాభిశిల దేవతా జీర్ణోద్ధరణ, కళా వకర్షణ, 14వ తేదీన బొడ్రాయి, పోచమ్మ దేవతల ఊరేగింపు కార్యక్రమము, 15న ఉదయం 9గంటలకు గణపతిపూజ, పుణ్యాహావచనం, దీక్షాధారణ, దేవా ఆవాహనము, నీరాజనము, సాయంత్రం 5 గంటలకు అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, 16న ప్రాతకాల పూజలు, మూల మంత్ర జపాలు, చండీ హోమము, సాయంత్రం 5గంటలకు మూలమంత్ర జపానుష్టానములు, లలితాహోమము, తీర్థప్రసాద వితరణ, 17న ఉదయం 7.26 గంటలకు యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, కుంభ నివేదన, పూర్ణాహుతి అవభృదస్నానము, ఆశీర్వచనము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలతో మహోత్సవ వేడుకలు ముగుస్తాయని సర్పంచ్ తెలిపారు. ఉత్సవాలకు గ్రామస్తులందరు సహకరించి విజయవంతం చేయాలన్నారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని గట్టుకాడిపల్లి వెంకటేశ్వర దేవాలయంలో పూజలు


వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**వనపర్తి టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గత 5నెలలుగా భుజం నొప్పితో బాధపడుతున్న సంగతి అందరికి తెలిసిందే మూడు రోజుల క్రితం యశోద ఆసుపత్రిలో మంత్రి భుజానికి శస్త్ర చికిత్స జరిగింది. మంత్రి నిరంజన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రజా క్షేత్రంలో రావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గట్టుకాడిపల్లి వెంకటేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించి అర్చన చేయించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, రవిప్రకాష్ రెడ్డి, రాజాప్రకాష్‌రెడ్డి, గోపాల్‌పేట జడ్పీటీసీ మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి, కోదండ నియోజకవర్గంలోని వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


## పునరావాసం కల్పించండి


వినతి పత్రం సమర్పిస్తున్న నిర్వాసితులు

**మక్తల్, మార్చి7 ప్రభాతవార్త:** మక్తల్ మండలం అంకెన్‌పల్లి గ్రామాన్ని జూరాల ప్రాజెక్టు ముంపు గ్రామంగా ప్రకటించి 15 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి పునరావాసం కల్పించలేదని గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ అన్నారు. జిఓఎంఎస్ నంబ. 1050 ద్వారా 12.12.2007న గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ విషయమై 14.11.2014న గ్రామసభ నిర్వహించి 298,299,302,303,304 సర్వే నంబర్లలో దాదాపు70 ఎకరాల భూమిని గుర్తించడం జరిగింది. కానీ ఇప్పటివరకు పునరావాస పనులు చేయ కుండా ఉన్నారని, దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే పనులు ప్రారంభించాలని ఇటీవల కలెక్టరేట్ ఏఓ నర్సింగ్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పద్మ, మాజీ ఎంపిపి హన్మంతు, మాజీ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, గ్రామస్తులువెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, కుర్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మైసింహారెడ్డి, గొల్లకుర్మన్న, ఎన్.అంజి, సతీష్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు

**అలంపూర్, మార్చి 7 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణ కేంద్రంలోని భవాని ఫంక్షన్‌హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబురాలు నిర్వహించారు. మహిళలకు అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో మహిళా శక్తి గొప్పది

◆ నవ సమాజ నిర్మాతలుగా మారి అందరికి ఆదర్శంగా నిలవాలి
◆ భారతదేశంలోని మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: ఇంటిగ్రేటెడ్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ మహిళా ఉపాధ్యక్షురాలు ఇండియా శోభరాణి



**వనపర్తి టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారతదేశంలోని మహిళలందరికి ఇంటిగ్రేటెడ్ గాడ్యుయేట్స్ అసోసియేషన్ మహిళా ఉపాధ్యక్షురాలు ఇండియా శోభరాణి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి వారి వారి సేవలను కొనసాగిస్తూ అటు కుటుంబ పరంగా ఇటు సేవా పరంగా, ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూ ఎందరో సోదరీమనులు వారందరికి సేవా దృక్పతంతో నేడు సమాజంలో మహిళా శక్తి గొప్పదని నిరూపిస్తున్నాని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పటికీ ఇంకా కొందరు మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తూ నవ సమాజానికి కీచకులుగా తయారయ్యారు ఎక్కడచూసిన అమ్మాయిలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఎంత ఉన్నత చదువులు చదువుకున్న మహిళ ఎందుకు ఈ విధంగా జరుగుతుందో అందరు ఆలోచించాలని అన్నారు. మహిళల శక్తి చాలా గొప్పదని ఝాన్సీలక్ష్మీ బాయి, రాణిరుద్రమదేవి, సరోజిని నాయుడు వీళ్లందరికి వారసత్వంగా పుట్టిన మనం మన పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వాళ్లను చీల్చి చెండాలని అన్నారు. పాఠశాలల్లో నైతిక విలువలు ఉపాధ్యాయులు తప్పకుండా విద్యార్థులకు బోధించాలని అన్నారు. తల్లి దండ్రులు కూడా వారి పిల్లలను ఇంట్లో క్రమశిక్షణగా ఒక పద్ధతిగా అమ్మాయిలను గౌరవించేలా పెంచాలని కోరారు. అభివృద్ధి పథంలోదూసుకుపోతున్న ఓమహిళ ఒంకా ముందుకు వెళ్లి తోటి మహిళలకు సహాయ సహకారాలు అందిస్తూ ఉండాలని అన్నారు. మహిళల అభ్యున్నతికై అందరు సహాయ సహకారాలు చేస్తూ ముందుకు సాగాలని ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరు గౌరవంగా ఉన్నతంగా వారి వారి సేవా రంగాల్లో ఉద్యోగ రంగాల్లో కుటుంబ రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతూ నవ సమాజ నిర్మాతలుగా మారి అందరికి ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు.

# పరీక్షల సన్నద్ధతకు కోతలు లేకుండా కరెంటు ఇవ్వాలి

**వనపర్తి టౌన్, మార్చి7 ప్రభాతవార్త:** జిల్లాలో విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున కోతలు లేకుండా నిరంతరాయండా విద్యుత్ సరఫరా చేయాలని ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కార్యదర్శి గోకం వంశీ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పగలంతా చదువులకు వెళ్లి రాత్రిపూట సిద్ధం కావలసి ఉంటుందని వేళా పాళా లేకుండాకోతలు పెడుతున్నారని విమర్శించారు. కరెంటు పోయిన ప్రతిసారి కాన్సన్ట్రేషన్ దెబ్బతింటుందని అన్నారు. రాత్రిపూట, తెలవారుజామున చదువు ప్రశాంతంగా సాగుతుందని కరెంటు పోయి తిరిగి రావడానికి అరగంట, గంట సమయం పడుతుందని లోపం సరిదిద్దాలని కోరారు. 10వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 5నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 15నుంచి, పాలిటెక్నిక్ పరీక్షలు ఏప్రిల్ 24నుంచి మొదలవుతాయని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో ఆశతో చదివిస్తున్నరని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం గంటల తరబడి చదవాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాగ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి పలు నోటిఫికేషన్లు ఇచ్చిందని సిద్ధమవుతున్న వారికి కరెంటు కోత అవరోధంగా మారిందని విమర్శించారు. మార్చి ఆరంభంలోనే ఇలా ఉందని ఏప్రిల్‌లోను పరీక్షలు ఉన్నాయని తలుచుకుంటేనే భయమేస్తుందని విద్యుత్ అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణకార్యదర్శి విజయ్, మహిపాల్, భానుసాగర్, వెంకటేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

# కొత్తకోట సీఐని వెంటనే సస్పెండ్ చేయాలి

● జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మోహన్‌యాదవ్

**పెద్దమందడి, మార్చి 7 ప్రభాతవార్త:** యాదవ బిడ్డ శివ యాదవ్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మోహన్‌యాదవ్ (అడ్వకేట్) డిమాండ్ చేశారు. మంగళవారం బాదితుడుశివకుమార్ యాదవ్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివకుమార్‌పై అక్రమకేసు పెట్టి థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన సీఐశ్రీనివాస్ రెడ్డిపైచర్యలు తీసుకోవాలని అన్నారు. బాదితుడు శివ యాదవ్‌కు అచలపక్ష జిల్లా యాదవ సంఘం మద్దతుగా ఉంటుందని అన్నారు. బాదితుడిపై థర్డ్ డిగ్రీ హేయమైన చర్య అని అన్నారు. బాదితుడికి అండగా యాదవ సంఘం మరో పోరా టానికి సిద్ధమని హెచ్చరించారు. బాదితుడి పట్ల సీఐ తీరును ఖండిస్తూ సీఐను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాయదవ సంఘం ఉపాధ్యక్షుడు కొత్తగొల్ల కృష్ణయ్య యాదవ్, వనపర్తి మాజీ జడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, వనపర్తి యాదవసంఘం టౌన్‌అధ్యక్షులు ఏర్పుల చిన్న యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిడి రాజు యాదవ్, జిల్లా యాదవ సంఘం కార్యదర్శి కొత్తకోటయుగందర్ యాదవ్, జిల్లా యదవ సంఘం ప్రధానకార్యదర్శి కొప్పునూరు ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన సర్పంచ్

**వీపనగండ్ల, మార్చి 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ రూ.14 చెక్కులను మంగళవారం బి.బాల నారాయణకు సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి.సర్దార్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వ పేద ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, రైతు బీమా, రైతు బంధు పథకాలను దేశంలోఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమంలో ముందు ఉందని కల్వరాల గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రెసిడెంట్ ఎండి సర్దార్ అన్నారు. రాష్ట్రంలోని ఈ పథకాలను దేశంలో కూడా అందే విధంగా సీఎం కేసీఆర్ ఆలోచన అని అన్నారు. దేశంలో ఈ పథకాలు అందాలంటే ఒక కొత్త ఆలోచన చేసి భారతరాష్ట్ర సమితిగా పార్టీని స్థాపించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున ఆయా వర్గాల ప్రజలకు అన్ని పథకాలు వర్తించే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు దూసుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, ఉజూర్ కృష్ణయ్య, యాపర్ల కురుమయ్య, బండారు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న దృశ్యం

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్వంగ గ్రామ యువకులు

**తెల్కపల్లి, మార్చి 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కార్వంగ గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 40 మంది యువకులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్వంగ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పూర్తి సహకారం ఇస్తున్నారని, ఎన్నో నిధులు మంజూరు చేశారని, ఎన్నో ఏళ కల నందిపేట రోడ్డు మంజూరు చేశారని అన్నారు. గత30 ఏళ్లుగామిగతా ఎమ్మెల్యేలు చేయని పని ప్రస్తుత ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి 8 ఏళ్ల కాలంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అందుకే మేము కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి స్వాగతం పలికారు. అందరి సహకారంతో నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని ఇంకా అనేక రంగాలలో అభివృద్ధి చేసుకుందామని వారితో తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్టీలో చేరినవారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న దృశ్యం

# హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే దంపతులు



**గద్వాల ప్రతినిధి, మార్చి 7 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని స్వగృహంలో ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి హోలీపర్వదినాన్ని పురస్కరించుకుని హోలీవేడుకలు అత్యంత సంబరంగా ఎమ్మెల్యే దంపతులు హోలీ వేడుకల్లో పాల్గొన్నిశుభాకాంక్షలు తెలుపుకున్నారు. అందరి జీవితాలుసంతోషకరమైన రంగు రంగుల హరివిల్లులు విరియాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బండ్ల జ్యోతి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు




**గద్వాల ప్రతినిధి, మార్చి 7 ప్రభాత వార్త:** మంగళవారం జరిగిన హోలీ సంబరాల్లో జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు కబీర్‌దాస్ నర్సింహులు పాల్గొన్నారు. పట్టణం లోని 23వ వార్డు తెలుగపేటలో హోలి వేడుకలు అత్యంత సంబరంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు కబీర్‌దాస్ నర్సింహులు, కౌన్సిలర్ కబీర్‌దాస్ అనిత కుమారుడు ఉత్సాహంగా పాల్గొని అందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాలు సంతోషకరమైన రంగు హరి విల్లులు విరియాలని బిజెపిఓబిసి మోర్చాజిల్లాఅధ్యక్షులు కబీర్‌దాసు నర్సింహులు ఆకాంక్షించారు.



**హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ దగ్గర ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గట్టు తిమ్మప్పకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు టౌన్ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు నెమలిగంటి ధర్మానాయుడు, కౌన్సిలర్ నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, 33వ వార్డు ఇంఛార్జి జి. సీతారాములు, రాజు, రామకృష్ణ, వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు, గట్టు తిమ్మప్పకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

**వెల్దండ, మార్చి 7, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఐక్యత ఫౌండేషన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి గిరిజన మహిళలతో హోలీ సంబురాల్లో పాలు పంచుకున్నారు.



**ఊర్కొండ, మార్చి 7, ప్రభాతవార్త:** ఊర్కొండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో హోలీ సంబురాల వేడుకలు అంబరాన్నంటాయి. మంగళవారం హోలీ పండుగను పురస్కరించుకొని ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకంక్షలు తెలియజేశారు. అదే విధంగా మండల కేంద్రంలో చిన్న, పెద్ద తేడా లేకుండా కులమతాలకు అతీతంగా ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. యువతులు, చిన్నారులు, బృందాలుగా ఏర్పడి కేరింతలు కొడుతూ బైకులపై తిరుగుతూ స్నేహితులకు రంగులు పులిమి ఆనందించారు.

**వంగూరు, మార్చి 7, ప్రభాతవార్త:** హైందవ సంప్రదాయ ప్రకారంగా హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కాముని దహనం చేసి కష్టాలన్ని కాముడితో పాటు కాలిపోయి ప్రజలందరు సుఖ సంతోషాలతో మెలుగాలని సదుద్దేశ్యంతో గ్రామస్తులు కాముని దహనం నిర్వహిస్తారు. హోలీ సంబురాల్లో వరుసులకు సంబంధం లేకుండా చిన్న, పెద్ద తేడాలు లేకుండా ఒకరిపై ఒకరు ప్రేమానురాగాలు, మమతానురాగాలు పంచే విధంగా రంగులను చల్లుకొని హోలీ సంబురాలను ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. వంగూరు మండల పరిధిలోని27 గ్రామ పంచాయతీల్లో గురువారం రాత్రికాముని దహనం నిర్వహించి శుక్రవారం హోలీ సంబు రాలను ఘనంగానిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.




**కల్వకుర్తి, మార్చి 7, ప్రభాతవార్త:** భారతీయ సాంస్కృతి, సంప్రదాయాలతో హోలీ పండుగ దేశ వ్యాప్తంగా ప్రజలు నిర్వహిస్తారు. హోలీ పండుగ ముందు రోజు రాత్రి కాముని దహనం నిర్వహించి మరోసటి రోజు పిల్ల పెద్ద అనే తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను నిర్వహించడం భారతీయ సంప్రదాయం. అందులో భాగంగానే కల్వకుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం రాత్రి కాముని దహనం నిర్వహించి మంగళవారం రోజు హోలీ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎన్జీఓ కాలనీలో ఉద్యోగులు, మహిళలు హోలీ సంబు రాలు నిర్వహించుకుంటున్నారు. శ్రీశ్రీశ్రీ వాసవీమాత కన్యాకపరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ, వాసవీక్లబ్ సభ్యులుహోలీ సంబురాల్లో మునిగి తేలారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హోలీ సంబురాలు నిర్వహించుకున్నారు. రంగులు చల్లుకొని మిఠాయిలు అందించారు.

**తెల్కపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో, పరిసర గ్రామంలో మంగళవారం రంగుల రంగేళి హోలి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రాత్రి కామదహనం అనంతరం మంగళవారం ఉదయం నుంచి చిన్న, పెద్ద తేడా లేకుండా యువకులు, మహిళలు రంగులు చల్లుకుని హోలీ పర్వదిన సంబరాలు నిర్వహించారు.

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 7 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున హోలీ సంబరాలు యువకులు నిర్వహించారు. మక్తల్ మండల వ్యాప్తంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు. మక్తల్ సిఐ సీతయ్య గస్తీ తిరుగుతూనే విద్యార్థినీ విద్యార్థులతో, యువకులతో రంగులు చల్లుతూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు. యువత రోడ్లపై తిరుగుతూ కేరింతలు కొడుతూ సోదర భావంతో ముస్లిం సోదరులతో కూడా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వైభవంగా శ్రీరంగనాథ స్వామి రథోత్సవం

**శ్రీరంగాపురం, మార్చి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా, శోభయమానంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు శ్రీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలను తిలకిం చడానికి పోటెత్తారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాయ స్వామి ఉత్సవ విగ్రహాలనురథంపై ఉంచి అత్యంత సుందరంగా అలంకరించి, ఆలయ అర్చకులు, వేద బ్రాహ్మణ పండితులచే ప్రత్యేక పూజలు జరిగాయి. రథాన్ని వివిధ రకాల సుగంధ పుషానపలతో అలంరించి రథాన్ని ముస్తాబు చేశారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త రాజా శ్రీకృష్ణదేవ రావు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి హైజరై ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తుల జయజయధ్వనాలతో గోవిందా..గోవిందా అంటూ శ్రీరంగనాథ స్వామిని స్మరిస్తూ దిక్కులు పిక్కటెల్లెఆ నినాదాలు మధ్య రథం ముందుకు సాగింది. గోవింద నామస్మరణతో సాగిన రథోత్సవం గోపురం నుంచి ప్రారంభమైశ్రీగోదాదేవి అమ్మవారి ఆలయం వరకు సాగింది. ప్రత్యేక పూజల అనంతరంఆలయ గోపురానికి తిరిగి వెళ్తుండగా ఆంజనేయస్వామి ఆలయం వరకు వచ్చింది. ఈ రథోత్సవం సందర్భంగా సగరుల వంశపార్యపరంగా నిర్వహిస్తున్న వృత్తిరిత్యా రథోత్సవాన్ని లాగే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సన్నెలు వేస్తూ రథోత్సవం ముందుకు సాగింది. రథోత్సవం సందర్భంగా శ్రీరంగాపురం సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు భక్తులందరికి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా రకాల ఆర్గనైజేషన్ సభ్యులు చూసుకున్నారు. భక్తులకు శ్రీరంగాపురం పీహెచ్‌సీ ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహిం చడం జరిగింది. తెలంగాణ టూరిజం నిర్వహిస్తున్న రంగ సముద్రంలో బోటింగ్‌ను మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఇటీవల కాలంలో ప్రారంభించారు. ఈ బోటింగ్‌లోభక్తులు, కుటుంబసభ్యులతో కలిసిరంగసముద్రంలో విహరించారు. ఈ జాతర ఉగాది పండుగ వరకు 15 రోజులు కొనసాగుతుంది. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి వివిధ పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవాన్ని విజయవంతం చేశారు.


రథోత్సవానికి పోటెత్తిన భక్తులు

## జనఔషధితో ప్రజల జీవనశైలి సులభతరం

### ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, మార్చి 7:** ప్రధాన మంత్రి జన్ ఔషధి పరియోజన కార్యాచరణ ఎంతో ప్రయోజనకరమైన ఫలితాలిచ్చిందని ప్రధాని నరేంద్ర మోడీఅన్నారు. ఈ పథకం వైద్యచికిత్సకు అయ్యే ఖర్చులవిషయంలో దేశంలోని కోట్లకొద్దీప్రజలను ఆందోళనల బారినుండి విముక్తంచేయడం ఒక్కటే కాకుండా వారికి సులభతర జీవనశైలిని కల్పిం చిందని మోడీ అన్నారు. రసాయనాలు ఎరువులు కేంద్రమంత్రి ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సూక్ మాండవీయ మాట్లాడుతూ దేశ ప్రజలు ఐదో జన్‌ఔషధి దివస్ జరుపుకుంటు న్నారని ఈపథకం భారత దేశంలో సామాన్య ప్రజానీకం జీవనంలో ఒక ప్రత్యక కార్యాచరణ ప్రభావాన్ని కల్పించిందన్నారు. దేశంలో 12 లక్షల మందికిపైగా పౌరులు జన్‌ఔషధి కేంద్రాల ద్వారా నిత్యం మందులు కొనుగోలుచేస్తున్నారని, ఆ కేంద్రాల్లో మందులు బజారుధరలకంటే 50 నుంచి 90శాతం వరకూ చౌకగా లభిస్తున్నా యన్నారు.

# అరుణ్ రామచంద్రపిళ్లై అరెస్టుతో తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు

**చిరువ్యాపారి నుంచి బడా వ్యాపారవేత్తగా ఎదిగిన పిళ్లై**

**నేతల సహకారంతో హైదరాబాద్, బెంగళూరులో అనేక వ్యాపారాలు**

**లిక్కర్ స్కాంలో ఆప్ నేతలకు అనుకూలంగా**

**కవిత తరపున చక్రం తిప్పినట్లు ఇడి అభియోగాలు**


**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడుగా వుండి చాలాకాలంగా విచారణకే పరిమితమైన హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఈడీ) తాజాగా అరెస్టు చేయడం తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు రేగాయి. పిళ్లై అరెస్టుకు సంబంధించి ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు సమర్పించిన రిమాండు రిపోర్టులో తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కూడా అయిన కవిత పేరును పలుమార్లు ప్రస్తావించడం సంచలనం రేపింది. ఇంతకు ముందు ఇడి అధికారులు అరెస్టు చేసిన పలువురు నిందితుల రిమాండు రిపోర్టులోనూ కవిత పేరును పేర్కొనడం విశేషం. కాగా రామచంద్ర పిళ్లై చిరు వ్యాపారిగా జీవనం ప్రారంభించి రాజకీయ నేతల అండతో బడా వ్యాపారవేత్తగా ఎదిగినట్లు ఈడీ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌తోపాటు బెంగళూరులో అనేక వ్యాపారాలను అతను కలిగివున్నట్లు ఈడీ అధికారులు అంటున్నారు.

లిక్కర్ స్కాంలో తాజాగా అరెస్టయిన రామచంద్ర పిళ్లైకి ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన అరబిందో ఫార్మా డైరక్టర్ శరత్ చంద్రారెడ్డి, సమీర్ మహేంద్రు, విజయ్ నా యర్‌లతో బలమైన సంబంధాలు వున్నాయని, బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ కవితకు ఇతను బినామిగా వున్నాడని ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించిన నివేదికలో తెలిపారు. పిళ్లైపై ఈడీ అధికారులు మోపిన ప్రధాన అభియోగం దక్షిణాది రాష్ట్రాల గ్రూపు నుంచి సేకరించిన వంద కోట్ల రూపాయలను ఆప్ నేతలకు అందించాడని. ఇదే విష యాన్ని ఇప్పటికే సిబిఐ అన్ని ఆధారాలతో కోర్టుకు నివేదిక ఇవ్వడం విశేషం. దక్షిణాది రాష్ట్రాల తరపున వున్న నేతల్లో కవిత కూడా వున్నారని సిబిఐ పేర్కొంది. ఇక ఇండో స్పిరిట్ అనే కంపెనీకి పిళ్లై అన్నీ తానై వ్యవహరించాడని ఈడీ మోపిన మరో అభియోగం. ఈ కంపెనీలో 32.5 శాతం వాటా పిళ్లైదేనని ఈడీ తన అభియోగ ంలో పేర్కొంది. హైదరాబాద్‌కు చెందిన పలువురు మద్యం వ్యాపారులకు ఢిల్లీలో అక్రమంగా మద్యం దుకాణాలు వచ్చేందుకు పిళ్లై ఆప్ నేతలతో కలిసి పక్కాగా వ్యవ హరించాడని ఈడీ తన అభియోగంలో పేర్కొంది. ఢిల్లీ అబ్కారీ శాఖ అధికారులతో కలిసి 2021..22కు సంబంధించి రూపొందించిన మద్యం పాలసీ విషయంలో పిళ్లై కీలకంగా వ్యవహరించాడని, ఇందుకు సంబంధించి తమ వద్ద అన్ని ఆధారాలు వున్నాయని ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించిన నివేదికలో వుంది. మరోవైపు హై దరాబాద్‌కు చెందిన రాబిన్ డిస్టిల్లరీస్‌కు కూడా పిళ్లై డైరక్టర్‌గా వున్నాడని సిబిఐ పేర్కొంది. 2022 ఏప్రిల్ 22వ తేదీన స్థాపించిన ఈ కంపెనీకి ప్రేంసాగర్ గండ్రా మ రో డైరక్టర్‌గా వున్నాడని సిబిఐతో పాటు ఈడీ పేర్కొన్నాయి. ఢిల్లీకి చెందిన సమీర్ మహేంద్రు ఆధ్వర్యంలో నడిచే ఇండో స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రాబిన్ డిస్టిల్లరీస్ కంపెనీకి మంచి సంబంధాలున్నాయని ఈడీ తన నివేదికలో పేర్కొంది. ఢిల్లీలో వున్న ఓన్లీ టచ్ లాండర్ అనే ఈవెంట్ మేనేజ్‌మెంట్ అనే సంస్థకు సమీర్ మహేంద్రు తో పాటు ఈ స్కాంలో మరో నిందితుడైన విజయ్ నాయర్‌లు యజమానులుగా వున్న విష యాన్ని కూడా ఈడీ కోర్టుకు తెలిపింది. సమీర్ మహేంద్రు, విజయ్ నాయ ర్‌ల మధ్య అనేక విషయాలలో డీల్‌ను కుదిర్చేందుకు పిళ్లై మధ్యవర్తిగా వ్యవహరించినట్లు ఈడీ పేర్కొంటోంది. ఇందులో భాగంగా పిళ్లై సమీర్ మహేంద్రుతో పాటు వి జయ్ నాయర్‌లకు లిక్కర్ స్కాంకు సంబంధించి కోట్ల రూపాయలు ముడుపులుగా ఇచ్చాడని ఈడీ పేర్కొంది. దీని తరువాత తనకు అందిన లంచాలలో కొంతభాగాన్ని ఢిల్లీ ఉద్యోగులకు ఇచ్చాడని ఈడీ వెల్లడించింది. ఇదే సమయంలో స మీర్ మహేంద్రు, విజయ్ నాయర్‌లకు పిళ్లై చెల్లించిన ముడుపులు ఇండో స్పిరిట్ ద్వారా వచ్చిన డబ్బులేనని ఈడీ తెలిపింది. ఇండో స్పిరిట్ కంపెనీ అక్రమంగా అర్జించిన 69 కోట్ల రూపాయల్లో 29 కోట్ల రూపాయలు పిళ్లై బ్యాంకు ఖాతాల్లోకి మళ్లాయిని ఈడీ పే ర్కొంది. ఈ డబ్బులతో పిళ్లై హైదరాబాద్‌కు చెందిన ఓ పత్రికాధిపతితో కలిసి ఒక టివి ఛానల్ ఏర్పాటుకు 4.75 కోట్ల రూపాయలు, 3.85 కోట్ల రూపాయలు అభిషేక్ బోయిన్‌పల్లికి ఇచ్చినట్లు ఈడీ పేర్కొంది. ఈ కేసులో పిళ్లైకి చెందిన రాబిన్ డిస్టిల్లరీస్ ప్రైవేట్ లిమిటెడ్, రాబిన్ డిస్టిల్లరీస్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పి చిరునామ...బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బంధువులకు చెందిన బ్యూటీ పార్లర్ ఒకటిగా వున్న విషయాన్ని కూడా ఈడీ కోర్టుకు తెలిపింది. కాగా ఈ కేసులో 2022 జూలై 17వ తేదీన పిళ్లైతో పాటు 13 మందిపై సిబిఐ కేసు నమోదు చేసింది. అనంతరం ఇదే కేసులో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ మరో కేసు నమోదు చేసి విచారణ చేయసాగింది.

గగన్‌యాన్‌కు ముందుగా..

## పైలట్ పారాచూట్ల పరీక్షలు విజయవంతం

**శ్రీహరికోట (తడ), మార్చి 7, ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపనున్న గగన్‌యాన్ ప్రయోగానికి ముందు పారాచూట్ల పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసింది. ఇస్రో మానవ రహిత, మానవ సహిత ప్రయోగాలను జరపడానికి ముందుగా ఇప్పటికే ఎన్నెన్నో పరీక్షలు, పరిశోధనలు విజయవంతంగా నిర్వహిస్తోంది. భూకేంద్రాలతో పాటు అంతరిక్షంలోనూ ఈ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరు సమీపంలోని చిత్రదుర్గ వద్ద గగన్‌యాన్ పైలెట్ మరియు అపెక్స్ కవర్ సపరేషన్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. పారాచూట్ల రైల్‌ట్రాక్ రాకెట్ స్లెడ్ విస్తరణ పరీక్షలు ఇందులో భాగంగా ఉన్నాయి. మొదటి పరీక్ష రెండు పైలెట్ పారాచూట్ల క్లస్టర్డ్ విస్తరణను అనుకరించగా గగన్‌యాన్ మిషన్‌లో స్వతంత్రంగా ప్రధాన పారాచూట్లను అమర్చి విజయవంతంగా దిగి వచ్చేందుకు అనుగుణమైన పరీక్షలు జరిపారు. అంతరిక్షం నుంచి పారాచూట్లను ఉపయోగించి క్షేమంగా తిరిగి రావడానికి ఇవి ఉపయోగపడతాయని నమ్ముతున్నారు. ఈ సిస్టం అభివృద్ధిని తిరువనంతపురంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్, ఏరియల్ డెలివరి రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లు సంయుక్తంగా నిర్వహించినట్లు ఇస్రో ప్రకటించింది. రైల్‌ట్రాక్, రాకెట్ గగన్‌యాన్, పైలెట్, అపెక్స్, కవర్, సపరేట్, పారాచూట్లు ఏ విధంగా పనిచేశాయో ఇస్రో ఫొటోల ద్వారా వివరించింది. ఈ పరీక్షలు విజయవంతమైన నేపథ్యంలో గగన్‌యాన్‌కు సంబంధించి మరిన్ని పరిశోధనలు, ప్రయోగాల కోసం భారత శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.



గగన్‌యాన్ ప్రయోగానికి ముందుగా పారాచూట్ల పరీక్ష

# బడ్జెట్ ఫలాలు అందుకోండి

● పెట్టుబడులు మరింత పెంచండి ● పదో బడ్జెట్ వెబినార్‌లో మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 7:** కేంద్రప్రభుత్వంప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిగణనలోనికి తీసుకుని పెట్టుబడులు మరింతగా పెంచి వాణిజ్య వ్యాపార అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. బడ్జెట్ అనంతర పదవ వెబినార్‌లో మోడీ మాట్లాడుతూ బడ్జెట్‌లో ఈసారి ప్రభుత్వ వ్యయాన్ని పదిలక్షలకోట్లకు పెంచామని ప్రధానిమోడీ చెప్పారు. బడ్జెట్ ఫలాలను అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలు విస్తృత పెట్టుబడులతో ముందుకురావాలని కోరారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకు భారత్ ఆశాకిరణంగా మారుతోందని, 2021:22లో భారత్‌లకు అత్యధిక విదేశీ పెట్టుబడులు అందాయని, వీటిలో సింహభాగం ఉత్పత్తిరంగానికికే వచ్చాయన్నారు. అందువల్లనే ఇపుడు ప్రైవేటురంగంలో కూడా పెట్టుబడులు పెంచుకోవాలని, ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులకు విస్తృతప్రయోజనాలు కల్పిస్తోందని చెప్పారు. ఉత్పత్తి ఆదారిత ప్రోత్సాహక పథకం భారత ఉత్పత్తి, సరఫరా చెయిన్‌లో కీలకంగా మారిందన్నారు. బబడ్జెట్ అనంతర వెబినార్‌లో పన్నుసంబంధిత అంశాలను ప్రస్తావించిన మోడీ గతాన్ని వ్యతిరేకించారు. పన్నులభారం గణనీయంగా దిగివచ్చిందని, జిఎస్‌టి, ఆదాయపుపన్ను, కార్పొరేట్‌పన్నుల తగ్గింపుతో భారత్‌లో పన్నులభారం ఎంతో తగ్గిందన్నారు. దీనివల్ల స్థూల పన్నుల రాబడి 2014లో సుమారు 11 లక్షల కోట్లుగా ఉండేదని, ప్రస్తుతం 33 లక్షలకోట్లకు మారిందన్నారు. అంటే ఇంచు మించుగా 200శాతంపెరిగిందన్నారు. అలాగే 2014లో వ్యక్తిగత పన్ను రిటర్నులు 3.5 కోట్లనుంచి నేటికి 6.5 కోట్లకుపెరిగాయని మోడీ గుర్తుచేసారు. పన్నుచెల్లింపు అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని జాతినిర్మాణానికి అదే కీలకమని పన్ను చెల్లింపుదారుల సంఖ్యపెరగడం చూసే ప్రభుత్వంపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. పన్ను చెల్లింపులద్వారా తిరిగి ప్రజల సంక్షేమానికే అవి వెళతాయని ప్రజల మంచి కోసమే ఖర్చుచేస్తారన్నారు. అమృత్‌కాల్ బడ్జెట్ సమ్మిళిత ఆర్థికరంగ వృద్ధికి దోహదం చేసిందని, బ్యాంకింగ్ రంగం కూడా తమ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసుకోవాలని సూచించారు. ఎనిమిదిపదేళ్లక్రితం విచ్ఛిన్నమైన బ్యాంకింగ్ వ్యవస్థ ఇపుడు లాభదాయక స్థితికిచేరిందన్నారు. 1.20కోట్ల ఎంఎస్‌ఎంఇలు ప్రభుత్వంనుంచి మహమ్మారి కాలంలో భారీ సాయం పొందగలిగాయన్నారు.

రెండు లక్షల కోట్ల వరకూ ఉచిత గ్యారంటీ పథకం కింద రుణాలు ఆర్థికసాయం పొందాయని, ఎలాంటి గ్యారంటీ లేకుండానే ప్రభుత్వం 20 లక్షలకోట్ల ముద్రా రుణాలి చ్చిందన్నారు. మొట్టమొదటిసారిగా 40 లక్షల వీధి వ్యాపారులు, చిన్న షాప్‌కీపర్లు బ్యాంకు నుంచి పిఎం స్వనిధి యోజనకింద రుణాలుపొందారన్నారు. ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శక, సమ్మిళిత విధానం ఇపుడు కీలకంగా మారాయన్నారు.

విశ్వాస్, ఆపేక్షలు అంటే అంచనాలుపెరిగాయని ఆయన అన్నారు. స్థానికనినాదానాకి ప్రాధాన్యతనిస్తూ దీనివల్ల స్వయం సమృద్ధి సాధించగలమని, ఇది జాతీయ స్థాయిలో గురుతర బాధ్యత అన్నారు. 75ఏళ్ల స్వాతంత్ర్య భారతావనిలో 75వేల కోట్ల లావా దేవీలు డిజిటల్‌గా జరిగాయన్నారు. రూపే, యుపిఐ కేవలం తక్కువస్థాయి లావాదేవీలే కాకుండా అత్యంత సురక్షిత లావాదేవీల వ్యవస్థలని మోడీ పేర్కొన్నారు. ఇండస్ట్రీ.4.0 యుగంలో రూపొందించిన వేదికలు ఇపుడు ప్రపంచదేశాలకు నమూనాలుగా మారుతు న్నాయని, ప్రభుత్వ ఈ మార్కెట్ ప్లేస్, డిజిటల్ లావాదేవీలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

## రూ.425 కోట్ల విలువైన డ్రగ్స్ జప్తు

### ఐదుగురు ఇరానియన్ల అరెస్ట్

**అహ్మదాబాద్, మార్చి 7:** మాదక ద్రవ్యాలను అక్రమంగా సరఫరా చేయడానికి ప్రయత్నించిన ఐదుగురు ఇరాన్ దేశస్థులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.425 కోట్ల విలువైన 61 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాలతో భారత జలాల్లోకి ప్రవేశించిన ఇరాన్ పడవను గుజరాత్ తీరంలో భారత తీరప్రాంత భద్రతా (ఐసిజి) సిబ్బంది స్వాధీనం చేసుకుంది. ఆ పడవలోని ఐదుగురు ఇరానీ యులను అరెస్ట్ చేసింది. సముద్ర మార్గం ద్వారా భారీగా మాదకద్రవ్యాలను భారత్‌లోకి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గుజరాత్‌లోని యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఇచ్చిన నిఘా సమాచారంతో ఐసిజి సిబ్బంది అప్రమత మైంది. సోమవారం రాత్రి రెండు పడవలతో అరేబియా సముద్రంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఆ సమయంలో గుజరాత్‌లోని కచ్ జిల్లా ఓఖా తీరానికి 340 కిలోమీటర్ల దూరంలో ఓ పడవ అనుమానాస్పదంగా కనిపించింది. దాన్ని పట్టుకునేందుకు కోస్ట్‌గార్డ్ పడవలు వెళ్లగా..వారు తమ పడవతోసహా పారిపోయేందుకు యత్నించారు. దాంతో, ఐసిజి సిబ్బంది అడ్డుకొని పడవతోపాటు ఐదుగురు ఇరానీయులను అదుపులోకి తీసుకుంది.

## రైతుల ఖాతాల్లోకి రూ.2లక్షల కోట్లు

### యుపిలో ఆదిత్యనాథ్‌యోగి ప్రభుత్వం రికార్డ్



**లక్నో, మార్చి 7:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రైతు అనుకూల విధానాలపై సిఎం యోగి ఆదిత్యనాథ్ మంగళవారం ఓ కీలక ప్రకటన చేశారు. ఇందులో ఆయన గత ఆరేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకుని చనిపోలేదని యోగి తెలిపారు. యూపీలో సహకార చక్కెర కర్మాగారాలు, సొసైటీలకు 77 ట్రాక్టర్లను మంగళవారం హోళీ సందర్భంగా ఆయన అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చెరకు రైతులకు ఓ శుభదినమని యోగీ తెలిపారు. నేరుగా వారి ఖాతాల్లోకి 2 లక్షల కోట్లు బదలీ చేస్తున్నట్లు వెల్లడించారు. 2017లో తాను అధికారంలోకిరాక ముందు యుపిలో చెరకు రైతులు పంటల సాగుకు తగినంత తీరు, విద్యుత్ లేక పంటలు తగులబెట్టుకునే వారని, బిజెపి అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితి మార్చామని సిఎం యోగి తెలిపారు. దళారుల కబంధ హస్తాల నుంచి తాము చెరకు రైతులకు విముక్తి కల్పించామన్నారు. గతంలో చెరకు రైతుల పరిస్థితి ఎలా ఉండేదో అందరికీ తెలుసని, ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు ప్రభుత్వ అజెండాలో తొలిసారిగా చేరి ప్రభుత్వ కార్యక్రమాలతో లబ్ధి పొందడం ప్రారంభించాడన్నారు. గతంలో వడ్డీ వ్యాపారులపై ఆధారపడిన ప్రతి రైతు ఇప్పుడు సాయిల్ హెల్త్ కార్డ్, కిసాన్ బీమా యోజన, వ్యవసాయ నీటిపారుదల పథకం, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధితో ప్రయోజనం పొందుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 2.60 కోట్ల మంది రైతులు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని సద్వినియోగం చేసుకుంటున్నారని యోగీ ఆదిత్యనాథ్ తెలిపారు. గత మూడున్నరేళ్లలో రూ.51,000కోట్లను వారి ఖాతాల్లోకి బదలాయించామన్నారు. రైతు కేవలం రైతు మాత్రమేనని, కులం, మతంలేవని యోగీ స్పష్టం చేశారు. 2017కి ముందు రాష్ట్రంలో కరెంటు లేదు, సాగుకు నీరు లేదని, ఇప్పుడు తాము సాగునీరు అందించామన్నారు.

# వెయ్యి కిలోల ఉపగ్రహాన్ని కూల్చేసిన ఇస్రో

### అంతరిక్ష వ్యర్థాల నివారణకే ఈ చర్య

### 2011 నుంచి మేఘా ట్రోపిక్స్ శాటిలైట్ సేవలు

**శ్రీహరికోట (తడ), మార్చి 7, ప్రభాతవార్త:** అంతరిక్ష వ్యర్థాలను నిర్మూలించడం ధ్యేయంగా ప్రపంచ శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారు. ఇందులో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కూడా భాగస్వామ్యంగా ఉంది. ఈ ఏడాదిని అంతరిక్ష వ్యర్థాల నివారణ కోసం శాస్త్రవేత్తలు, వివిధ అంతరిక్ష పరిశోధనా సంస్థలు కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానించి ఉన్నాయి. ఇందులో భాగంగా ఇస్రో రూపొందించి 2011లో ప్రయోగించిన వెయ్యి కిలోల బరువు ఉన్న ఉపగ్రహాన్ని మంగళవారం కూల్చివేశారు. మెగా ట్రోపిక్స్ శాటిలైట్‌ను ఇస్రో 2011 అక్టోబర్ 12న ప్రయోగించింది. మన శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్ఎల్‌వి సి-18 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్ష కక్ష్యలోకి చేర్చారు. భూ ఉపరితలం మీద వాతావరణ పరిశీలనకు ఉద్దేశించి ఈ శాటిలైట్‌ను రూపొందించారు. ఇస్రోతో పాటు ఫ్రాన్స్ అంతరిక్ష సంస్థ (సిఎన్ఇఎస్) సంయుక్తంగా దీన్ని ప్రయోగించాయి.



అంతరిక్షంలో మేఘా ట్రోపిక్స్-1 ఉపగ్రహ ప్రయాణం

ఉపగ్రహాన్ని మాత్రం ఇస్రో స్వయంగా నిర్మించింది. అయితే దీని కాలం తీరిపోయింది. ఉపగ్రహం జీవితకాలం ముగిసిన తర్వాత యుఎన్ఐఎడిసి నిబంధనలకు అనుగుణంగా శాటిలైట్‌ను కూల్చివేసే ఒప్పందం ఉంది. మేఘా ట్రోపిక్స్-1 కూల్చివేతకు ఇస్రో గత ఏడాది ఆగస్టులోనే ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా శాటిలైట్‌ను తక్కువ ఎత్తులోని కక్ష్యల్లోకి దింపుతూ వచ్చింది. ఇప్పటివరకు మొత్తం 18 సార్లు ఉపగ్రహ గమనాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు మార్చారు. ఎట్టకేలకు మంగళవారం ఉపగ్రహం భూ వాతావరణంలోకి ప్రవేశించి ఆ తర్వాత మండి బూడిదైపోయింది. ఎటువంటి ప్రమాదం లేని ప్రాంతంలో శాటిలైట్ మండిపోయినట్లు తెలుస్తోంది. ఇప్పటికీ ఇందులో 125 కిలోల ద్రవ ఇంధనం ఉంది. నియంత్రిత విధానంలో ఉపగ్రహ గమనాన్ని మార్చేందుకు ఈ ఇంధనం ఉపయోగపడింది. ఉపగ్రహంలో ఎక్కువ ఇంధనం మిగిలి ఉండటం వల్ల ఇతర ఉపగ్రహాలకు ప్రమాదం ఏర్పడుతుందని దీన్ని కూల్చివేయాలని నిర్ణయించినట్లుగా సమాచారం. ఎట్టకేలకు ఈ ఉపగ్రహ కూల్చివేత కార్యక్రమం ఎటువంటి అవాంతరాలు లేకుండా జరగడంతో ఇస్రో శాస్త్రవేత్తలు తమ పనితనాన్ని మరోసారి నిరూపించుకున్నారు.

## మా క్షిపణులను కూల్చేస్తే యుద్ధ ప్రకటనగా భావిస్తాం

### యుఎస్‌కు ఉత్తరకొరియా మళ్లీ హెచ్చరిక

**ప్యాంగ్యాంగ్, మార్చి 7:** అమెరికాకు ఉత్తరకొరియా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తాము పరీక్షించే క్షిపణులను కూల్చివేస్తే..అది తమ దేశంపై యుద్ధ ప్రకటనగా భావిస్తామని స్పష్టం చేసింది. ఆ ప్రాంతంలో అమెరికా.. దక్షిణకొరియా సంయుక్త యుద్ధ విన్యాసాలు చేయడాన్ని ఉత్తరకొరియా తప్పుపట్టింది. ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ సోదరి కిమ్‌యోజోంగ్ ఈ హెచ్చరిక చేసినట్లు ఆ దేశ అధికారిక మీడియా కెసిఎన్‌ఎ పేర్కొంది. ప్యాంగ్యాంగ్ వ్యూహాత్మకంగా నిర్వహించే పరీక్షలను అడ్డుకునేందుకు అమెరికా సైన్యం చేపట్టే చర్యలను యుద్ధ ప్రకటనగా భావిస్తామని కిమ్‌యోజోంగ్ హెచ్చరించారు. అవసరమని భావిస్తే తమ దేశం పసిఫిక్ మహాసముద్రంలో మరిన్ని క్షిపణులను పరీక్షించగలదని ఆమె తెలిపారు. ఉత్తరకొరియా మీడియా విభాగం కూడా అమెరికాపై విమర్శలు చేసింది. బి..52 బాంబర్లతో అమెరికా నిర్వహించే యుద్ధ విన్యాసాలు పరిస్థితిని మరింత రాజేస్తున్నాయని పేర్కొంది. అమెరికా..దక్షిణకొరియాలు క్షేత్ర స్థాయిలోనూ యుద్ధ విన్యాసాలకు ప్రయత్ని స్తున్నాయని ఆరోపించింది. పసిఫిక్ సముద్రం జపాన్ లేదా అమెరికా సొంత ఆస్తి కాదని ఉత్తరకొరియా విమర్శించింది. ఇటీవల జపాన్ సముద్రంవైపు ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలు నిర్వహించడం ఆందోళనకు కారణమైంది. అయితే, అమెరికా మిత్ర దేశాలేవీ ఇప్పటివరకు ఉత్తరకొరియా క్షిపణులను కూల్చి వేయలేదు. క్షిపణి పరీక్షలతో పసిఫిక్ మహా సముద్రాన్ని ఫైరింగ్ రేంజ్‌గా మార్చేందుకు ఉత్తరకొరియా ప్రయత్నిస్తోందని అమెరికా మిత్ర దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బి..52 బాంబర్లతో అమెరికా.. దక్షిణకొరియా పలుమార్లు ఆ ప్రాంతంలో సంయుక్త విన్యాసాలు నిర్వహించాయి. వచ్చేవారం నుంచి మరోసారి 10 రోజులపాటు యుద్ధ విన్యాసాలకు ఆ దేశాలు సన్నద్ధమవు తున్నాయి. దాంతో, ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారే అవకాశమున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

# నా ఫోన్‌లోకీ పెగాసస్ చొప్పించారు!

● లండన్ చాతమ్ వేదికపై రాహుల్‌గాంధీ

**లండన్, మార్చి 7:** భారత్‌లో భారతీయ జనతాపార్టీ నిరంతరం అధికారంలో ఉండాలన్న విధానాన్నే ఇష్టపడుతుందని, అదే కలలుగా కంటుందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీపేర్కొన్నారు. ప్రతిపక్షం సమిష్టంగా రూపొందిందని, భారత ప్రజాస్వామ్యవ్యవస్థకు పట్టిన దుర్గతిని మరమ్మతు చేసేందుకు ఈ కూటమి కృషిచేస్తోందని అన్నారు. ఛాతమ్ హౌస్ మేధోవేదికలో పాలుపంచుకున్న రాహుల్ తన వ్యాఖ్యల్లో భారత్‌లోని బిజెపి ప్రభుత్వం ఇజ్రాయిలీ సాఫ్ట్‌వేర్ పెగాసస్‌ను తన ఫోన్‌లోకి చొప్పించిందని, దేశంలో అసమ్మతి వాణిని అణిచివేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఈవిధానాలను అనుసరిస్తోందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి నేటివరకూ చూస్తే అత్యధిక కాలం కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని గుర్తుచేసారు. బిజెపి గెలిచి అధికారంలో ఉన్న పదేళ్లకుముందు కాంగ్రెస్ పదేళ్లపాటు అధికారంలో ఉందని అన్నారు. బిజెపి నిరంతరం అధికారంలో ఉండాలన్న వాదాన్నే నమ్ముతుందని వాస్తవానికి దూరంగా ఉంటుందని అది సాధ్యమయ్యే కార్యాచరణ కాదన్నారు. 2014లో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిందని గుర్తుచేసారు. గాంధీ పార్టీ అంతర్గత ప్రక్షాళనను కూడా ప్రస్తావించారు. గతంలోని యుపిఎ ప్రభుత్వ విధానాలు కూడా కొంత ప్రజలకు మేలుచేసాయని గుర్తుచేసారు. తమ పార్టీబేస్‌కూడా ఇపుడు గ్రామీణ ప్రాంతంనుంచి పట్టణప్రాంతానికి మారుతోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో పటిష్టతకు ఎంతో కృషిచేస్తున్నామని, అయితే పట్టణప్రాంతంలో తొలినాళ్లలో కొంత మిస్ అయ్యామని, ఇపుడు పరిస్థితులు మారుతున్నాయని అన్నారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ పోయిందన్నది అపహాస్యమైన ఆలోచన విదానమని అన్నారు. కాంగ్రెస్‌పార్టీతోపాటు విదేశీ మీడియా కూడా భారత ప్రజాస్వామ్యంలో తీవ్రస్థాయి ముప్పు ఉందని ప్రముఖంగా వ్యాప్తిలోకి తెచ్చాయన్నారు. చర్చలకు బిజెపి విరుద్ధమని, ఎంజరుతుందో తమకు తెలుసునని, మాకుతప్ప ఏంజరుతుందో ఎవరికి తెలియదన్న గర్వంతో ఉందన్నారు. ఎందుకంటే నాఫోన్‌లోకి సైతం ఇజ్రాయిల్ పెగాసస్‌ను చొప్పించారన్నారు. అలాగే ఆర్ఎస్ఎస్ ఒక మతఛాందసవాద, నియంతృత్వ సంస్థ అని ప్రజాస్వామ్య వ్యవస్థ స్వరూపస్వభావాన్ని పూర్తిగా మార్చివేసిందని దేశంలోని రాజ్యాంగసంస్థలను అధీనంలోకి తెచ్చుకోవడంద్వారా సమస్యలను సృష్టించిందన్నారు. ఆర్ఎస్ఎస్‌ను ఒక సీక్రెట్ సొసైటీగా చెప్పుకోవచ్చన్నారు. దేశంలోని ప్రెస్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్,ఎన్నికల సంఘం అన్ని సంస్థలను ఒత్తిడిలోకి నెట్టాయని, ఒకవిధంగా చెప్పాలంటే తమ అదుపులోకి తెచ్చుకున్నాయని పేర్కొన్నారు. అమెరికా ఇతర అగ్రరాజ్యాలంతో ఉక్రెయిన్ సంబంధాలు రష్యాకు ఎలా నచ్చడంలేదో ఇపుడు చైనాకు సైతం భారత్ అమెరికాతో అంటకాగుతుండటం అంతగా నచ్చడంలేదని, ఇదే సరిహద్దు వివాదాలకు సైతంకేంద్ర బిందువుగా మారుతోందని అన్నారు. భారత్ పాకిస్తాన్ సంబందాలపై ఆయన మాట్లాడుతూ ఇరుగుపొరుగు దేశంలతో సతత్సంబంధాలు కొనసాగించడం ఎంతోముఖ్యమన్నారు. అయితే అది ఆవలిదేశం వైఖరిపైనా ఆధారపడి ఉంటుందన్నారు. పాకిస్తానీలు భారత్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నారని, అందువల్లనే ఇరుదేశాలమధ్య స్నేహసంబంధాలు కష్టం అవుతాయన్నారు.




## హిమాచల్‌ప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం

### ఐదుగురు వలస కార్మికుల మృతి

**షిమ్లా, మార్చి 7:** హిమాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వలస కార్మికులు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగాగాయపడ్డారు. చండీగఢ్.. షిమ్లా జాతీయ రహదారిపై టొయోటా ఇన్నోవా కారు రోడ్డుపై నడిచి వెళ్తున్న వలస కార్మికులపైకి దూసుకువెళ్లింది. సోలన్‌జిల్లా ధరంపూర్ సమీపంలో మంగళవారం ఉదయం ప్రమాదం జరిగింది. గాయపడినవారిని స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ముగ్గురు బీహార్‌లోని చంపారన్ జిల్లాకు చెందినవారు, మరో ఇద్దరు యుపిలోని కుషీనగర్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇన్నోవా డ్రైవర్ రాజేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## ఒక్క రోజులో కరోనా కేసులు 266

### దేశంలో మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,367

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 266 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,367కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,622 మంది కోలుకోగా 2970 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,905కి చేరగా,79,89,171 మంది వరకు కోలుకున్నారు.1,48,423మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,138కి చేరింది.అందులో 67,58,112మంది కోలుకున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,263కి చేరింది.అందులో 40,33,537 మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,029కి చేరింది.అందులో 35,56,824 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# కొత్త కంపెనీలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?

## 65 కంపెనీలు రాష్ట్రం నుంచి తరలిపోయాయి

## కంపెనీల విస్తరణలు తప్ప కొత్త కంపెనీలు ఎక్కడ?

### మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతూ, మాటలతో పబ్బం గడుపుతుందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాటలతో పబ్బం గడుతుపున్న ప్రభుత్వం అన్నారు. ప్రపంచంలో తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కేవలం తెలంగాణ సర్కార్ అన్నారు. ఐటి గురించి గత నాలుగైదు రోజులుగా బిఆర్‌ఎస్ నాయకులు బాగా తప్పుడు ప్రచారంచేస్తున్నారన్నారు. ఒకరేమో కంపెనీ వచ్చిందంటే, మరొకరు రాలేదని, ఇంకొకరు వస్తున్నదంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. తైవాన్ అనే సంస్థ హైదరాబాద్ వస్తుందంటూ తెలంగాణ సర్కార్ అపోహలు సృష్టించారని, కానీ కంపెనీ మాత్రం తాము రావడం లేదని, నిన్న వస్తున్నట్లుగా అంటున్నారు. ఈ కపట రాజకీయ పరిస్థితి ఎవరి కోసం, ఎవరి మెప్పుకోసం అన్నారు తెలంగాణలో అసలు ఏం జరుగుతుందని, ఎందుకు ప్రజలను మభ్య పెట్టాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఐటి రంగం జనార్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా తెలంగాణలో మొదలైందని, ఆ తరువాత చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకుని వెళ్లగా, కాంగ్రెస్ ప్రభుత్వం మరింత పెద్ద ఎత్తున ముందుకు వెళ్లిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ క్రీడలో ఐటి రంగాన్ని మరుగున పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా చేసిన అభివృద్ధికి,ఇప్పుడున్న పరిస్థితికి పూర్తిగా భిన్నంగా ఉందన్నారు. ఇంటర్నేషనల్ కంపెనీలు ఎవరి హయాంలో వచ్చాయని ప్రశ్నించారు. మేము కాంగ్రెస్ హయాంలో తెచ్చిన కంపెనీలు విస్తరణ చేయడం తప్ప, టిఆర్‌ఎస్ కొత్త కంపెనీలు ఎన్ని తెచ్చారన్నారు. కొత్త కంపెనీలు తెచ్చినట్లు శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము ఉందా? అంటూ ప్రశ్నించారు. దాదాపు 65 కంపెనీలు తెలంగాణ నుంచి తరలిపోయాయన్నారు. ఉన్న కంపెనీలు విస్తరణ తప్ప, కొత్త కంపెనీలు ఎక్కడ? ఒకటి రెండు కొత్త కంపెనీలో 300, 400 ఉద్యోగాలు మాత్రమే వచ్చాయన్నారు. న్యాయపోరాటం చేసి కొన్ని వందల కంపెనీలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ హాయంలో ఐటి ఉంటే ఇండియన్ టాలెంట్ అని అర్థం, కానీ ఇప్పుడు ఇవాంక ట్రంప్ అయిందన్నారు. ఆ కంపెనీ వచ్చింది, ఈ కంపెనీ వచ్చింది అని డబ్బా కొట్టుకోవడం బిఆర్‌ఎస్‌కి సమయం సరిపోవడం లేదన్నారు. కంపెనీ వచ్చిందని డబ్బా కొట్టుకోవడానికి నాలుగు రోజులు, నాలుగు ప్రోగ్రాంలు చేస్తే సరిపోదన్నారు. ఐటిఐఆర్ తీసుకుని వచ్చామని, ఇప్పటి వరకు ఐటిఐఆర్‌కు గతి లేదన్నారు. 70లక్షల ఉద్యోగాలు వస్తే ఐటిఐఆర్ ఊసే లేదన్నారు. ఇక ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత బిఆర్‌ఎస్ నాయకులకు లేదన్నారు. ప్రాజెక్టులుపూర్తికాకుండానే నీటి కళకళ అంటే అర్థం రహితం అన్నారు. నిజాం కళకళలాడుతుందని చెప్పడం ఎంత దౌర్భాగ్యంఅన్నారు. కాళేశ్వరం నుంచి లింక్‌పూర్తికాలేదు, అయినా నీటితో నింపడం ఒక జోక్‌గా చరిత్రలో నిలిచిపోతుందని, కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరుపారిందా అంటూ ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఏమి అయ్యాయన్నారు. నీటి ప్రాజెక్టులలో ఎంత అవినీతి జరిగిందన్నారు. మేము రాజకీయ కోణంలో మాట్లాడటం లేదని, ప్రజా కోణంలో మాట్లాడుతున్నామన్నారు. కెసిఆర్ ఫాంహౌజ్‌లో పడుకుని ప్రజలంతా నిద్రలో ఉన్నట్లు భ్రమపడుతున్నారన్నారు.

## ఎమ్మెల్సీ టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి టిటిఎ మద్దతు

### సంఘ అధ్యక్షుడు హరికిషన్



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** ఈ నెల 13న జరగనున్న హైదరాబాద్-మహబూబ్‌నగర్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలోలన టీఎస్ యూటీఎఫ్ బలపరచిన మాణిక్‌రెడ్డికి తమ మద్దతును ఇస్తున్నట్టు ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్(టీటీఏ) ప్రకటించింది. తమ సంపూర్ణ మద్ధతును మాణిక్‌రెడ్డికి ఇస్తున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ హరికిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన లేఖను వారు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవికి మంగళవారం అందించారు. ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న టీఎస్ యూటీఎఫ్‌తో ఐక్య ఉద్యమాల్లో కలసి పనిచేస్తున్నామన్నారు. ఈ ఐక్యతను బలోపేతం చేసేందుకు మాణిక్‌రెడ్డికి మద్ధతు ఇవ్వాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని హరికిషన్ తెలిపారు. టీటీఏ ఉపాధ్యాయులందరూ మాణిక్‌రెడ్డి గెలుపుకోసం పనిచేయనున్నట్టు తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 17

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 17 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,830 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3929 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,26,058 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,587 మంది కోలుకోగా (99.50శాతం) మంగళవారం 18 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 132కు చేరింది. మంగళవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 15 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## 56.20 లక్షల ఎకరాల్లో వరి నాట్లు

### 72 లక్షలకు చేరిన యాసంగి సాగు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 150.64 శాతం మేర 72 లక్షల 08 వేల 793 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. యాసంగి సాగు సాధారణ విస్తీర్ణం 47 లక్షల 85 వేల 513 ఎకరాలు కాగా, గత ఏడాది ఇదే సమయానికి 54 లక్షల 38 వేల 211 ఎకరాల్లో సాగు కాగా, ఈ ఏడాది అంతకన్నా 17 లక్షల 70 వేల ఎకరాల్లో ఎక్కువగా సాగు కావడం విశేషం. ఇందులో ప్రధానంగా వరి పంట విషయానికి వస్తే 167.57 శాతం సాగైంది. వరి సాధారణ విస్తీర్ణం 33 లక్షల 53 వేల 921 ఎకరాలు కాగా, ఈ యాసంగిలో 56 లక్షల 20 వేల 057 ఎకరాలు సాగైంది. గత ఏడా ఇదే సమయానికి 37 లక్షల 79 వేల 837 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఇక మరో ప్రధాన పంట మొక్కజొన్న 137.50 శాతం చొప్పున 6 లక్షల 37 వేల 489 ఎకరాల్లోను, జొన్న 1 లక్ష 22 వేల 695 ఎకరాల్లో, శెనగలు 3 లక్షల 63 వేల 484 ఎ మినపకరాల్లో, వేరుశెనగ 2 లక్షల 42 వేల 510 ఎకరాల్లో సాగు చేశారు. అయితే పప్పు ధాన్యాల సాగు మాత్రం అంతంత మాత్రంగానే జరిగింది. శెనగలతో కలిపి మిగిలిన కందులు, పెసలు, మినుములు తదితర పప్పు ధాన్యాలు కేవలం 4 లక్షల 31 వేల 809 ఎకరాల్లో సాగు చేశారు. వీటిలో కందులు 2 వేల 564 ఎకరాల్లో, మినుములు 45 వేల ఎకరాలు, పెసలు 12 వేల ఎకరాలు, బొబ్బర్లు 1,185 ఎకరాల్లో, ఉలవలు 7 వేల 282 ఎకరాల్లో సాగు చేశారు. అలాగే వేరుశెనగ మినహా మిగిలిన ఆయిలు పంటల సాగు కూడా అంతంత మాత్రంగానే నమోదైంది.

## రామగుండంలో నిలిచిన యూరియా ఉత్పత్తి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో సాంకేతిక లోపాలు వెంటాడుతున్నాయి. దీని ప్రభావం యూరియా ఉత్పత్తిపై తీవ్రంగా చూపుతోంది. రామగుండం ఎరువుల కర్మాగారంలో యూరియా ఉత్పత్తి దినదిన గండంగా మారింది. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో యూరియా ఉత్పత్తికి ఆటంకం కలుగుతోంది. రామగుండం ఎరువుల కర్మాగారంలో తాజాగా మరోసారి గ్యాస్ పైప్ లైన్ పగిలింది. గ్యాస్ లీక్ కావడంతో అధికారులు యూరియా ఉత్పత్తిని నిలిపివేశారు. ఇలా గత నాలుగు నెలల్లో మూడు సార్లు జరిగింది. ఎప్పటికప్పుడు సాంకేతిక లోపాలతో యూరియా ఉత్పత్తికి ఆటంకం కలుగుతుండటం సర్వసాధారణమైంది. అమ్మోనియా ప్లాంట్‌లో లీకేజ్‌లు ఏర్పడటం, పైపు లైన్ నుండి గ్యాస్ లీక్ అవుతున్న నేపథ్యంలో యూరియా ఉత్పత్తిని తరచూ నిలిపివేస్తున్నారు.

## మంచి ఆలోచనతో ముందుకు సాగాలి

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**మేడ్చల్, మార్చి 7, ప్రభాతవార్త :** ఒక ఆలోచనతో ప్రపంచాన్నె మార్చె శక్తి ఉందని, మంచి ఆలోచనతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగితే సాదించలేనిది ఏది లేదని ఎమ్మెల్సీ కవిత అన్నాడు. మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి యూనివర్శిటి ప్రాంగణంలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేటి ఆదునిక కాలంలో మహిళలకు ఇంకా సమాన అవకాశాలు లేవని అన్నారు. సమానమైన పని వేళలు, సమానమైన జీతాలు మహిళలకు అందడం లేదన్నారు. అడగనిదే అమ్మైన అన్నం పెట్టదని, కంపనీలల్లో మనం కూడ సమానమైన జీతం కావాలని ధైర్యంగా అడగాలని తెలిపారు. ధైర్యంతో ముందుకు సాగినప్పుడే ఏ పనైన విజయవంతమౌతుందని, ఒక ఐడియా, సిన్సియారిటి, డిడికేషన్‌తో ముందుకు సాగితే డబ్బులు అవంతట అవే వస్తాయన్నారు. మంచి ఆలోచన ఉంటే ప్రపంచాన్నే జయించవచ్చని, కష్టపడి చదుకుని ఉద్యోగం చేయడమే కాదు పది మందికి ఉపాధి కల్పించే విదంగా కంపనీలు స్థాపించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ఆలోచనతో వచ్చిన వారిని ప్రోత్సహించి ఎదిగే విదంగా చేయూతనందిస్తున్నారన్నారు. ఆదునిక కాలంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కాలానుగుణంగా అప్‌డేట్ అవ్వాలని తెలిపారు. మహిళలు స్మార్ట్‌గా కాకుండ స్మార్ట్‌ఫోన్‌లాగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటి చాన్సిలర్ కల్పనారెడ్డి, డైరెక్టర్లు షాలినిరెడ్డి, ప్రీతిరెడ్డి, ప్రిన్సిపల్ మాదవిలత, అద్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

## నకిలీ జనన, మరణ ధృవపత్రాలపై విజిలెన్స్ విచారణకు బల్దియా కమిషనర్ ఆదేశం

### నేడు విచారణ చేపడతాం: ఎవిడిఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** సరైన ఆధారాలు లేకుండా జారీ చేసిన 31వేల జనన, మరణ ధృవపత్రాలను బల్దియా ఆపేయడం సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో నకిలీ ధృపత్రాలపై జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. సరైన ఆధారాలు లేకుండా జారీ చేసిన ఈ ధృవపత్రాలపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేయడంతో పాటు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఈ నకిలీ ధృవపత్రాలు అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ ఉదాసీనత వల్లే జనన, మరణ ధృవపత్రాలు నగరంలో వ్యాపారంగా మారాయంటూ ప్రతిపక్ష నేతలు మండి పడుతున్నారు.

మరోవైపు వేలాది జనన,మరణ ధృవపత్రాలు బ్లాక్‌లో పెట్టడంతో అందులో సరైన ధృవపత్రాలు పెట్టిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు ఈ నకిలీ జనన,మరణ ధృవపత్రాలపై కమిషనర్ విజిలెన్స్ విచారణకు ఆదేశించడంతో, బుధవారం నుంచి విచారణ చేపట్టనున్నట్లు జిహెచ్‌ఎంసి ఏవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ జనన,మరణ ధృవపత్రాలపై పూర్తిస్తాయిలో విచారణ జరిపి కమిషనర్‌కు నివేదిక అందివ్వనున్నట్లు తెలిపారు. అయితే ఈ జనన, మరణ ధృవపత్రాలకు సంబంధించి వివరాలను అసిస్టెంట్ మెడికల్ అధికారులు నమోదు చేసి, ధృవపత్రాలను జారీచేస్తారు. అయితే వీరు పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేయకపోవడం, నిర్లక్ష్యం కారణంగానే ఈ ధృవపత్రాలు జారీ అయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బ్లాక్‌లో పెట్టిన ధృవపత్రాలకు సంబంధించిన డాక్యుమెంట్‌లను ఆన్ లైన్‌లో అప్‌లోడ్ చేయగానే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అన్‌బ్లాక్ చేసి వెంటనే ధృవపత్రాలను అందిస్తామన్నారు.

మార్చి 6న హైదరాబాద్ వ్యాప్తంగా 27 వేల జనన మరణ పత్రాలు, 4000 డెత్ సర్టిఫికెట్లు జిహెచ్‌ఎంసి రద్దు చేసింది. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా సర్టిఫి కెట్లులు జారీచేసిన మీ సేవా సెంటర్‌లపై గత యేడాది డిసెంబరులో సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. మెహదిపట్నం, చార్మినార్, బేగంపేట, సికింద్రాబాద్ సర్కిల్‌లో జారీచేసిన 31వేల సర్టిఫికెట్లను గుర్తించి రద్దుచేశారు.

## తెలంగాణకు చేరిన కిసాన్ యాత్ర

### రైతుబంధు సమితి ఛైర్మన్‌తో భేటీ

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ కన్యాకుమారి నుండి పార్లమెంట్ వరకూ రైతు సంఘాల నేతలు చేపట్టిన కిసాన్ యాత్ర తెలంగాణకు చేరింది. 20 మందితో కూడిన ఈ బృందం హైదరాబాద్‌లో రైతు బంధు సమితి రాష్ట్ర ఛైర్మన్ పి రాజేశ్వర్‌రెడ్డితో భేటీ అయింది. ఈ సందర్భంగా దేశంలో వ్యవసాయ, రైతుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

కనీస మద్దతు ధరల చట్టం రావాలని, జన్యు మార్పిడి పంటలకు అనుమతి ఇవ్వవద్దని, రైతుల అంగీకారం లేకుండా భూ సేకరణ చేయవద్దని, జాతీయ బ్యాంకుల నుండి తీసుకున్న అప్పులు మాఫీ చేయాలని, నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఈ ఉద్యమంలో పెట్టిన కేసులను ఉపసంహరించుకోవడం వంటి డిమాండ్లతో యాత్ర చేస్తున్నట్లు వివరించారు. ఈ యాత్ర ఈ నెల 20న ముగుస్తున్న నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. కాగా తెలంగాణలో వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల గూర్చి రాజేశ్వర్‌రెడ్డి వారికి వివరించారు. రైతు సంఘాలు చేపట్టిన ఢిల్లీ యాత్ర విజయవంతం కావాలని చెప్పారు.

## విశిష్ట సేవలందించిన మహిళలకు నేడు పురస్కారం

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పురష్కారాలు ఇవ్వనుంది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మొత్తం 27 మంది మహిళాలకు ఈ నెల 8వ తేదీ బుధవారం ప్రశంసా పత్రంతో పాటు, ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని అందచేయనున్నారు. స్పెషల్ అవార్డులకు ఎంపికైన వారి జాబితాను రూపొందించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి హక్షళికేరి మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

## టీచర్ల పదోన్నతుల విషయంలో ప్రభుత్వం తీరు దారుణం

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** టీచర్ల పదోన్నతల విషయంలో బిఆర్‌ఎస్ దారుణంగా వ్యవహరిస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదలచేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హార్షవర్ధన్‌రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హార్షవర్ధన్‌రెడ్డిని గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై దశాబ్దాలుగా హార్షవర్ధన్‌రెడ్డి పోరాటం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే టీచర్ల సమస్యలపై పరిష్కారం చేస్తారన్నారు. రాజస్థాన్ మాదిరిగా ఇక్కడ అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి,పాత పెన్షన్ విధానం తీసుకుని వస్తామన్నారు. 317 జిఓ వల్ల కోల్పోయిన స్థానికతను తీసుకుని వస్తామని, కెజిబివి టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. టీచర్ల పదోన్నతల విషయంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని, జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. తాము అధికారంలోకి వస్తే నెల మొదటి రోజునే జీతాలు పడేలా చూస్తామన్నారు.

## సీనియర్ జర్నలిస్టు సిహెచ్ రాజేశ్వరరావు కన్నుమూత



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** ప్రముఖ పాత్రికేయులు సిహెచ్. రాజేశ్వరరావు(83) తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పాత్రికేయుడిగా, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డికి ముఖ్యమంత్రి పత్రికా సలహాదారుడిగా సమర్థవంతంగా పనిచేశారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీపీఆర్‌ఓగా ఉన్నారు. పరిశోధనాత్మక జర్నలిజానికి కూడా ఎంతో కృషి చేశారు. ఢిల్లీ, హైదరాబాద్‌లో ఆంధ్రపత్రికలో చాలాకాలం పనిచేశారు. ఢిల్లీలోని ఇండియన్ ఎక్స్‌ప్రెస్, డెక్కన్‌క్రానికల్‌లో పనిచేశారు.

## విద్యుత్ ఉత్పత్తిలో 12 శాతం వృద్ధి సాధించిన ఎన్టీపిసి

### 364.2 బిలియన్ యూనిట్లకు చేరిన ఉత్పత్తి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రంగ విద్యుత్ దిగ్గజం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) విద్యుత్ ఉత్పత్తిలో వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలోని ఏప్రిల్ నుండి గత నెలాఖరు వరకూ విద్యుత్ ఉత్పత్తిలో 12 శాతం వృద్ధిని సాధించి 364.2 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. ఎన్టీపీసీ సోమవారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. ఇక ఎన్టీపీసీ దాని క్యాప్టివ్ గనుల నుండి బొగ్గు ఉత్పత్తిలో పెరుగుతున్న ధోరణిని ప్రదర్శిస్తూనే ఉంది. 2.6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగ్గా 2.5 మిలియన్ టన్నులను రవాణా చేసింది. ఈ విధంగా అంతకు ముందు సంబంధిత సంవత్సరం ఫిబ్రవరిలో వరుసగా 80 శాతం, 87 శాతం చొప్పున బలమైన వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 20 మిలియన్ టన్నులు దాటింది. ఎన్టీపీసీ తన బొగ్గు గనుల నుండి ఉత్పత్తిని పెంపొందించడానికి పలు చర్యలు చేపట్టింది.

## 30 శాతం తగ్గిన వంట నూనె ధరలు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** హోలీ, మహిళా దినోత్సవం సందర్భంగా వంట నూనెల ధరలు దిగొచ్చాయి. పండుగల సందర్భంగా వంట నూనెలకు డిమాండ్ పెరిగినప్పటికీ ధరలు మాత్రం తగ్గాయి. వంట నూనె ధరలు ఏకంగా 30 శాతం రేట్లు తగ్గాయి. ఆవాల నూనె లీటరు 165 రూపాయల నుండి 170 రూపాయలకు పెరగ్గా, ఇప్పుడు అది తగ్గి 135 రూపాయల నుండి 145 రూపాయల మధ్య పలుకుతోంది. ఇక రిఫైన్డ్ సోయాబీన్ వంట నూనె ధర 115 రూపాయలకు పడిపోయింది. సన్ ఫ్లవర్ ఆయిల్ రేటు 120కు తగ్గింది. కాగా గత వారం క్రితం వంట నూనెల ధరలు మరోసారి పెరిగాయి. కేవలం నెల రోజుల వ్యవధిలోనే వేరుశెనగ నూనె ధర లీటరుకు 15 రూపాయల నుండి 20 రూపాయలకు పెరిగింది. ఈ నెల 26వ తేదీ నాటికి వేరుశెనగ నూనె లీటరుకు 180 రూపాయలకు చేరింది. పామాయిల్ ధర లీటరుకు 3 రూపాయల నుండి 5 రూపాయల వరకూ ఎగబాకి ప్రస్తుతం 104 రూపాయలకు చేరుకుంది. ఇక పొద్దుతిరుగుడు నూనె లీటరుకు 135 రూపాయల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో క్వింటాలు 7,400 రూపాయల నుండి 8,400 రూపాయల వరకూ ధర పలుకుతోంది. పొద్దుతిరుగుడు నూనె లీటరు ధర 135 రూపాయల వద్ద ఉంది. మరోపక్క దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 9 రకాల నూనెగింజల పంటలు కలిపి 423 లక్షల టన్నులను లక్ష్యంగా నిర్ణయించగా, రెండో ముందస్తు అంచనాల ప్రకారం 400 లక్షల టన్నుల మేర వస్తుందని గుర్తించారు. దేశంలో వేరుశెనగ సాగు, ఉత్పత్తిలో గుజరాత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. మొత్తం ఉత్పత్తిలో 45 శాతం పంట ఆ రాష్ట్రంలోనే పండిస్తున్నారు. తర్వాత రాజస్థాన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో వంట నూనెల ధరలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నట్లు మార్కెటింగ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం

### ఎస్‌హెచ్‌జిఎస్‌లకు రూ.12,684 కోట్ల రుణాలు



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** మహిళా సంక్షేమానికి, సాధికారితకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. స్వయం సహాయక సంఘాలు, ఆరోగ్యలక్ష్మి, కల్యాణలక్ష్మి, షీ టీమ్స్, భరోస కేంద్రాలు ఇలా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళా సాధికారతలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రభుత్వం మంగళవారం ఒక ప్రకటనలో వీటి వివరాలు వెల్లడించింది. బ్యాంకు లింకేజీలను సులభతరం చేయడం ద్వారా సంఘాలకు పంపిణీ చేసింది మూడు రెట్లు పెరిగింది. రాష్ట్రంలో 32 జిల్లా సమాఖ్యలు, 553 మండల సమాఖ్యాలు, 17,954 గ్రామ సమాఖ్యలు ఉన్నాయి. రాష్ట్రం ఏర్పడక ముందు 3,60,311 ఎస్‌హెచ్‌జీలు ఉండగా, తదుపరి ఎనిమిదేళ్లలో 76,321 సంఘాలను ఏర్పాటు చేయడంతో మొత్తం 4.50 లక్షలకు చేరగా, వీటిలో 46,66,523 మంది సభ్యులు ఉన్నారు. 2014-15లో 3,738.67 కోట్ల రూపాయల ఉండగా, అది ఇప్పటి వరకూ 12,684.59 కోట్ల రూపాయలకు పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో 18,680 సంఘాలకు 1,458.97 కోట్ల రూపాయలు అందించారు. రాష్ట్రం ఏర్పాటు నుండి 2021-22 వరకూ గ్రామీణ ప్రాంతాల్లోని సంఘాలకు 56 వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ చేయగా, ప్రస్తుత సంవత్సరం 15 వేల కోట్ల రూపాయలు లక్ష్యంగా ఉంది. కాగ్గా మహిళా భద్రత కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్‌ను ఏర్పాటు చేసి దేశంలోనే తొలిసారిగా మహిళల ఆత్మ విశ్వాసాన్ని పెంపెంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా షీ టీమ్స్, భరోసా, షీ భరోసా సైబర్ ల్యాబ్, మానవ అక్రమ రవాణ నివారణతో పాటు, అపరేషన్ స్మైల్, ముస్కాన్ అమలు చేస్తోంది. మహిళా సమస్యలపై 2021లో 5,145 ఫిర్యాదులు అందగా వాటిని పరిష్కరించాం. సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చిందుకు 6 భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. బాల్య వివాహాలను అరికట్టడం, మహిళలు భారం కాకూడదని కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ ప్రవేశపెట్టారు. 18 ఏళ్లు దాటిన మహిళలు వారి పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ ఏడాది జనవరి వరకూ 2.4 లక్షల ఎస్సీ, 1.5 లక్షల ఎస్టీ, 5.9 లక్షల బిసి, 2.4 లక్షల మైనార్టీ కుటుంబాలకు 10 వేల కోట్ల రూపాయల మేర లబ్దిపొందాయి. ఇక తల్లిబిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం పోషకాహార, ఇమ్యూనైజేషన్ లోపాలు అధికమించేందుకు ఇప్పటి వరకూ 13,29,951 మందికి కెసిఆర్ కిట్ ఇవ్వడం జరిగింది. మాతా శిశు మరణాలు తగ్గించడం కూడా ఈ పథకం లక్ష్యంగా ఉంది.

ఈ కిట్ కింద సర్కారు దవాఖానాలో పుట్టిన మగ శిశువునకు 12 వేలు, ఆడశిశువుకు 13 వేల రూపాయలు నాలుగు విడతలుగా అందిస్తోంది. అయితే అదివాసీ గిరిజనుల విషయంలో కెసిఆర్ కిట్ నిబంధనలకు మినహాయింపు ఇచ్చింది. 2017 నుండి ఇప్పటి వరకూ 13,29,951 మంది లబ్ది పొందారు. ఈ పథకం అమలుకు 1,176.54 కోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరిగింది. అలాగే 243.68 కోట్లతో 11,82,014 కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో శిశువు ఆరోగ్య సంరక్షణకు అవసరమైన 15 రకాల వస్తులును ప్రభుత్వం అందచేస్తోంది.

# ఆ టోల్‌ప్లాజాలో అందరూ మహిళలే..

టోల్ ప్లాజా దగ్గర రద్దీ ఎంతగా ఉంటుందో తెలుసుగా! అక్కడ పని చేసేవారు ఏ మాత్రం వేగం తగ్గించినా వాహనాల క్యూ అంతకంతకూ పెరుగుతూనే ఉంటుంది. అలాంటి చోట్ల అమ్మాయిలు పనిచేయడం ఎప్పుడైనా చూశారా? తిరుపతి జిల్లాలోని గాదంకి టోల్‌ప్లాజాకి వెళ్తే ఇటువంటి దృశ్యమే కనిపిస్తుంది.

పూతలపట్టు నాయుడు పేట జాతీయ రహదారిపై సి.మల్లవరం నుంచి కుక్కలపల్లి వరకు నిర్మించిన ఆరు వరసల రహదారికి గాదంకి సమీపంలో టోల్‌ప్లాజాను ఏర్పాటు చేశారు. ఇక్కడ 10 కౌంటర్లు ఉంటాయి. వీటిలో 11 మంది మహిళలు టోల్ వసూలు చేస్తుండగా



వారిలో ఎవరికైనా ఇబ్బంది కలిగినపుడు ఆ స్థానంలో విధులు నిర్వహించేందుకు మరో ముగ్గురు అందుబాటులో ఉంటున్నారు. పాకాల, చంద్రగిరి మండలాలకు చెందిన 11 మంది మహిళలు ఏడాదిగా విధులు నిర్వహిస్తున్నారు. వాహనాలకు ఏర్పాటు చేసిన ఫాస్టాగ్‌ను స్కాన్ చేసి శరవేగంగా టోల్ వసూలు చేయడం. ఈ మహిళలు ముందుంటున్నారు. ప్రతిరోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కౌంటర్లలో విధులు నిర్వహిస్తూ ఆ తరువాత ఇళ్లకు వెళుతున్నారు. పట్టపగలు కూడా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ వచ్చే డ్రైవర్లతో గొడవలు జరుగుతున్నా కౌంటర్లలోని మహిళలు ఏ మాత్రం తగ్గకుండా ఎంతటి వారైనా సరే సరే టోల్ కట్టిన తరువాతే వాహనాన్ని ముందుకు పంపుతున్నారు. మొదట్లో భయపడినా ఆ తర్వాత ధైర్యం వచ్చింది. అప్పగించిన విధులు సక్రమంగా నిర్వహిస్తే ఎందుకు భయపడాలన్న ఆత్మస్థైర్యం నింపుకొన్నా' అంటోంది రవణప్పగారిపల్లెకు చెంది లిఖిత. అందరినీ గౌరవించి టోల్ వసూలు చేయడమే మా పని. కొంత మంది టోల్ కట్టకుండా గొడవకు దిగుతుంటారు. అలాంటప్పుడు భయపడితే అందరూ అలాగే జారుకుంటారు. అందుకే కఠినంగా ఉంటూ వసూలు చేస్తాం' అంటోంది పాకాలకి చెందిన సమియా! ❑

## చెలి చిట్కా



కాయగూరలను ఉడికించినపుడు.. అవి రంగు మారకుండా ఉండాలంటే.. కుక్కర్‌లో ముక్కలు మునిగే వరకూ నీళ్లు పోసి కొంచెం ఉప్పు చేర్చి.. ఒక విజల్ వచ్చాక దించితే సరి.

## నేడు ప్రపంచ మహిళా దినోత్సవం

# మహిళా వందనం





యత్రనార్యంతు పూజ్యంతే రమన్తే తత్ర దేవాతా!
యత్రైతాస్తున పూజ్యంతే తత్రైతాస్థనలా క్రియా
మతా! భూమాతా ప్రణామము అసమాన సహనమున
కాలవాపై సకల మానవాళికి జన్మనిచ్చిన జననివై
ప్రకృతి మాతవై కుటుంబమున సమస్త
సంపదలనొసగు వసుధవై సుఫలా నందించి
మమకారము పంచియిచ్చు మహిళగా బాల్య,
యౌవన, కౌమార, వృద్ధాప్య దశల నెంచక
అందరికీ నీ సేవలనందించు అవిశ్రాంత
ఆత్మీయ బంధువుగా ఆదరించు
నీకు వేల వేల ప్రణామములు.

భారతదేశ జనాభా సుమారు 130 కోట్లు కాగా అర్ధభాగం మహిళ సంఖ్య, మహిళలు తమ మేథాశక్తితో నైపుణ్యవంతంగా అన్ని రంగాలలో ప్రగతిపథంలో సాగుతున్న నేపధ్యంలో మహిళలకు విశేషస్థానం కల్పించకపోగా వెనుకకు నెట్టే ప్రయత్నాలు చేస్తూ నిరాశా నిస్పృహాలకు గురిచేస్తున్న మన సమాజం మారాలి. మహిళల మనగడకు వారి శక్తి సామర్థ్యాలను, మేధాసంపత్తిని ఉపయోగించుకుని సక్రమరీతిలో వారికి స్థానం కల్పిస్తే భారతదేశం ఏనాడో అభివృద్ధి చెంది ఉండేది. ఆదర్శ మహిళలుగా స్ఫూర్తిదాయకమైన మన నారీమణులే దానికి సాక్ష్యం. మహిళలకు అవకాశం ఇవ్వకుండా కీలకపాత్రన్నీ తమ అధీనంలో వుంచుకుని మహిళ మనోధైర్యాన్ని కోల్పోయే పరిస్థితులకు చరమగీతం పాడాలి. అదే జరిగితే ప్రతిభాపాటవాలు, ధైర్యసాహసాలు, ప్రణాళికాబద్ధ నియమాలు అనుసరించటంలో మహిళలకు సాటి, పోటి లేదు. ఓర్పు, నేర్పుతో దేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు నడిపించి అగ్రరాజ్యాలకు ధీటుగా ముందంజలో మన దేశాన్ని నిలుపగల స్థాయి మహిళలదే అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఉపనిషత్ప్రారం గ్రహిస్తే ఎక్కడ స్త్రీకి సరైన గౌరవం ఇవ్వబడుతుందో అక్కడ సకల కార్యసిద్ధి జరిగి తీరుతుంది. ఎక్కడ స్త్రీ నిరాదరణకు గురౌతుందో అక్కడ ప్రగతి ఉండదు. వేదకాలం నుంచి స్త్రీకి తగిన ప్రాముఖ్యత ఇవ్వడుతూ వచ్చింది. యూగాలు మారుతూ ధర్మాచరణ సన్నగిల్లుతూ కలియుగంలో 21వ శతాబ్దానికి వచ్చే సరికి సమాజంలో విలువైన స్త్రీ పాత్ర ఔన్నత్యం మరియు గుర్తింపు లేకుండా చేసే దుస్థితి ఏర్పడినది. వాస్తవానికి ఓ స్త్రీ చేయలేని, సాధించలేని విషయం ఉండదు. మానసికంగా ధృఢమైనప్పటికీ, శారీరకంగా దర్భపరిక మాదిరి ఆమెను, ఆమె చేయు సేవను అవసరానికి వాడుకుని దర్భను కాలితో తొక్కుతో నలుపుకుని పోయే దుశ్చర్యలు ఎక్కువైపోతున్నాయి. బౌద్ధ, జైన మతము విస్తరించిన కాలంలో కూడా స్త్రీలకు ప్రాధాన్యత ఉండేది. విద్య నేర్పుట, వ్యవహారిక విషయాలలో పురుషులకు సలహాలు ఇచ్చుట మొదలైన పరస్పర అవగాహన బాగానే ఉండేది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని మహిళా ఆవిర్భావం గురించి తప్పక తెలుసుకోవాలి. చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన రోజు మార్చి 8వ తేది. పది గంటల పని దినాలకోసం, పురుషునితో సమానమైన వేతనాల కోసం పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక బట్టల మిల్లులో సమ్మె ప్రారంభమైనది. ఇందులో 5000 మహిళలు పాల్గొనటం జరిగింది. ఇతర ప్రాంతాలకు ఈ వార్త విస్తరించింది. తదనంతరం మార్చి 8వ తేది 1857న ఈ సమ్మె విజయవంతమైనది. ఆ కారణంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ రోజు జరుపుకోవటం జరుగుతోంది.

మార్చి 8, 1908వ సంవత్సరంలో 15000 మంది మహిళలు అమెరికాలోని న్యూయార్కు నగరంలో ఓటు హక్కు పొందుటకు, మంచి వేతన సదుపాయాల కొరకు 'బ్రెడ్ అండ్ రోజెస్' అనే స్లోగన్‌తో ఉద్యమం చేశారు. బ్రెడ్ అనే పదంలో ఆకలి, రోజస్ అనే పదంలో మంచి జీవన విధానం గూర్చి నినదించారు. 1910లో మొదటిసారిగా డెన్మార్క్‌లోని కోపెన్ హెగాన్‌లో క్లారజెట్కిన్ నాయకత్వంలో 100 మంది మహిళలు 17 దేశాలనుంచి హాజరై, ఓటు హక్కు, లింగ వివక్షతమై పెద్ద ర్యాలీ నిర్వహించారు.

1913 నుంచి రష్యాలో, 1922 నుంచి చైనా, 1936 నుంచి స్పెయిన్‌లో ప్రారంభమై ప్రపంచ దేశాలన్నిటిలో మహిళాదినోత్సవాలు జరుపుకుంటున్నారు. ప్రారంభంలో ఈ మహిళాదినాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకునేవారు. మరికొన్ని దేశాలలో వివిధ తేదీలో జరుపుకునేవారు.

1977లో యు,యన్.ఓ. మార్చి 8వ తేదీనే ప్రపంచం అంఏ ఒకే రోజున ఈ కార్యక్రమం జరుపుకోవాలని పిలుపునిచ్చింది. అప్పటినుంచి మార్చి 8వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించుకోవటం జరుపుతోంది. 2012వ సంవత్సర మహిళ సాధికారతతో ఆకలి, పేదరికం నుంచి పైకి తీసుకురావలెనని పిలుపునిచ్చింది. ఈరోజును ప్రపంచ వర్కింగ్ ఉమెన్స్‌డేగా పరిగణిస్తారు. చాలా దేశాలలో ఈ రోజు సెలవుదినంగా కూడా పరిగణిస్తారు. ఇదంతా ఆధునిక సంవత్సర గమనలో జరుగుతూ వచ్చినదైతే, నిజానికి ఒకప్పటి స్త్రీ



పరిస్థితి గమనిస్తే..

ఋగ్వేద కాలంలో మహిళకు ప్రముఖ స్థానం ఉండేది. చదువుకున్న వారు, ఆధ్యయనం చేసిన మహిళలు తమ తమ భర్తలను తామే స్వయంవరంలో ఎన్నుకునేవారు. మైత్రేయగార్గి వంటి చదువుకున్న విద్యావంతులు ఉండేవారు. పతంజలి వంటి వ్యాకరణకారులు ఆ కాలంలో మహిళలు విద్యనేర్చుకునేవారు అని తెలిపారు. 500 బి.సి. వేదిక కాలంలో భారతీయ మహిళలకు మగవారితో సమానమైన హక్కు, సముచిత స్థానం ఉండేది. కాలక్రమేణా వారికి స్థానబలం తగ్గుతూ వచ్చింది. 'సకార రకార తకారములు మేలు కలయిక 'స్త్రీ, సత్వ, రజస్, తమో గుణములచే నేర్పుగా చేయబడిన చర ఆకృతి 'స్త్రీ'. అమెలో సాధు స్వభావము, రజోగుణమైన దర్పము, గాంభీర్యము, తకారమైన తమస్సు గుణ సంపదలుగా కూర్చబడిన త్రిశక్తిరూపిణి 'స్త్రీ'. స్వర్గంలో బ్రహ్మదేవుడు స్త్రీని తయారుచేస్తే, భూమిపై ఉత్తమ పౌరులను ఓ మహిళ నవమాసాలు మోసి, మనిషి ఉనికిని ఈ భూమి మీదకు పరిచయం చేసిన మాతృమూర్తి అమ్మ. తనతో సమానంగా ఎదుగుదలకు తోడ్పడుతూ ఆటపాటలతో బాల్యమంతా అలరిస్తూ ఓ సోదరిగా, మనిషిగా ఎదగటానికి మంచి చెడులు వివరించి వివేకాన్ని బోధించే ఓ ఉపాధ్యాయురాలిగా, అదుపులేని ఆకతాయిలుగా మారకుండా కలసి ప్రయాణించే ఓ స్నేహితురాలిగా, జీవితంలో క్రమపద్ధతిలో ఆత్మీయతాను రాగాలు అనుబంధంతో అవసరాలు తీరుస్తూ జీవితంలో కలిసి ముందుకు నడిపించే ఓ భార్యగా జీవితంలో ఎదురయ్యే సమస్యకు కథలల్లి నీతిని బోధించే ఓ బామ్మగా, బాధ్యతలు తెలియయేసే తల్లిగా వ్యసనాలబారినుండి మనసు మరల్చే మమకారపు ఓ ముద్దు కుమార్తెగా, తుది శ్వాస విడిచేటప్పుడు తన ఒడిలోకి తీసుకుని అక్కున చేర్చుకునే ఓ భూమాతగా అలరారే మహిళలకు సాటిలేరు ఎవరూ. మహిళలను మానవత్వంతో గెలువలేక మృగాళ్ళుగా మారి నెల పసిపాపల నుండి ముదుసలి వరకు వదలకుండా శారీరక, మానసిక దాడులు చేస్తున్నారు ఈ పురుష సమాజంలో అందం, హోదా, అధికారం, ప్రజాదరణ, అపార మానసిక విశ్వాసం కలిగిన స్త్రీలను కూడా భర్త అనే ముసుగులో మహిళ జీవితాన్ని నరక సదృసం చేస్తూ, భూమిపై సంచరించే మృగాళ్ల బారినుండి తనను తాను కాపాడుకుంటూ సామరస్యంతో సందర్భోచితంగా సమాజాన్ని ముఖ్యంగా బాలికల బాగుదిశగా సంకల్పం చేయాలి. మహిళగా మరొకరికి అండగా ఉండే శక్తి పొందాలి. మానసికంగా ధృడంగా ఉన్న మహిళ శారీరకంగా కూడా శక్తిని సమకూర్చుకోవాలి.

స్త్రీ ప్రగతికి బాలికా శిశు సంరక్షణ, మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఐక్యతతో చేపట్టాలి. స్త్రీ ప్రగతికి ఇంటినుండి కార్యాలయల వరకూ అవరోధాలు ఎదురౌతూనే ఉంటాయి. అవరోధానలు, సవాళ్లను ఎదుర్కొనే మానసిక ధైర్యం సంపాదించుకుని శారీరక ఆరోగ్యంపై దృష్టి సారించి స్త్రీ తన గురించి శ్రద్ధ తీసుకోవాలి. కుటుంబం కోసం శ్రమించు, కానీ, ఓ మహిళా! నీ కోసం కూడా కాస్త ఆలోచించు అప్పుడే దేశ ప్రగతిని సాధించగలరు. సాంప్రదాయ కట్టుబాట్లు గౌరవిస్తూ, వ్యక్తిగా ఎదుగుతూ, సమాజ శ్రేయస్సు చేకూర్చే కార్యకలాలు చేపట్టే మహిళ లక్ష్యం కావాలి. మహిళ ఖ్యాతిని పెంచిన ఫ్లైయింగ్ ఆఫీసర్ అవానీ చతుర్వేది మిగ్ 21 బైసన్ అనే యుద్ధ విమానాన్ని గుజరాత్‌లో జామ్‌నగర్‌లో ఒంటరిగా నడిపిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని భారతీయ వాయుసేన ప్రకటించింది. చతుర్వేదిని చూసి తాము ఎంతో గర్విస్తున్నామని భారత వైమానిక అధికారి ప్రశాంత్ దీక్షిత్ వెల్లడించారు. దేశంలో మహిళల ఖ్యాతిని ఆమె పెంచి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఇది మహిళా సాధికారతకు శిఖరాగ్ర మచ్చుతునక. ఆర్థిక, రాజకీయ కండబలాలను కలిగిన అండదండలతో అబలపై జరిగే అవమానమును నిరోధించటానికి, అరికట్టటానికి మన చట్టాలలో ఉన్న చిరులోపాలు సమగ్రంగా మార్పుచేసి, దోషికి జాప్యం చెయ్యకుండా శీఘ్రదండన సర్వజన సమూహ సమక్షంలో విధించే విధంగా మార్పురావాలి. అప్పుడే తరాలుమారినా కూడా తప్పించుకుని తిరుగుతూ ఆనందంగా బ్రతుకుతున్న దోషులు సమాజంలో తగ్గుముఖం పడతారు. బాధలకు గురైన బాలిక లేక మహిళ తన ఆత్మహత్యకో లేదా హత్యకో బలైపోతే, దోషి మాత్రం సుఖంగా, సంతోషంగా సమాజంలో జీవిస్తున్నారు. వీటిని సవరించే విధంగా చట్ట సవరణ జరగాలి. ఆ దిశగా పయనిస్తే, ప్రయత్నాలు సాగితే, మనదేశం అభివృద్ధి చెందిన దేశా జాబితాలో చేరుతుంది. ఆనాడే మహిళా సాధికారత ఏర్పడుతుంది. అప్పుడే మహిళా విజయం సిద్ధిస్తుంది. అదే మహిళకు నిజమైన నీరాజనం, మహిళా నీకు వందనం. ఓ మహిళా నీకు అభివందనం.

- డా. దేవులపల్లి పద్మజ

# చిన్నారులకు తియ్యతియ్యగా..



వేసవి మొదలైంది. ఎండ వేడికి పిల్లలు త్వరగా అలసిపోతుంటారు. తియ్య తియ్యగా పోషకమయమైన పానీయాలు, స్మూతీలను అందించడం మంచిదంటున్నారు ఆహారనిపుణులు. పాలను మాత్రమే ఇస్తుంటే పిల్లల బోర్ ఫీలవుతుంటారు. తీసుకోవడానికి ఇష్టపడరు. అటువంటప్పుడు పండ్లరసానికి కాస్తంత గట్టి పెరుగు కలపాలి. వీలైతే నాలుగైదు చెంచాల ఓట్‌మీల్‌ను కూడా జతచేసి.. పైన ఆకర్షణీయంగా గుప్పెడు దానిమ్మ గింజలను చల్లి స్మూతీగా ఇచ్చి చూడండి. పోషకవిలువలతో పాటు కొత్తగా, మరింత రుచిగా అనిపిస్తుంది. లొట్టలేసుకుంటూపిల్లలు మొత్తం ఆరగించేస్తారు.

**వ్యాధినిరోధకశక్తిని పెంచి..** ఆటలాడి అలసిపోయి వచ్చిన చిన్నారులకు వ్యాధినిరోధక శక్తిని పెంచే విటమిన్ సి ఉంటే నారింజ రసంతో వేసవి పానీయం చేసి ఇవ్వొచ్చు. ఇది నిమిషాల్లో తయారవుతుంది కూడా. తక్షణ శక్తినీ ఇస్తుంది. నారింజ రసానికి చిటికెడు చక్కెర కలిపి నాలుగు పుదీనా ఆకులు వేయాలి. సర్వ్ చేసేముందు అర్ధచంద్రాకారంలో పలుచగా కట్‌చేసిన నారింజ కాయ ముక్కలను పానీయంలో మునిగేలా వేసి స్ట్రాతో ఇవ్వండి ఈ చల్లని పానీయంతో పిల్లలకు తక్షణ శక్తి అందుతుంది.

**కీరదోస కలిపి...** ఎండలో ఆడి.. అలసి ఇంటికి చేరిన పిల్లలకు నిమ్మ, కీరదోస పానీయం అద్భుతమైన ఔషదం. గ్లాసు నీటిలో ఒక నిమ్మచెక్క రసాన్ని పిండి తగినంత చక్కెరను కలపాలి. ఇందులో సన్నగా పల్చని చక్రాల్లా కోసిన కీరదోస ముక్కలు, నాలుగైదు పుదీనా ఆకులు వేసి అలంకరణగా అందించి చూడండి. రిఫ్రెష్ చేయడమే కాకుండా శరీరాన్ని చల్లబరుస్తుంది పానీయం.

**జీర్ణశక్తికి..** దాహానికి అడ్డుకట్ట వేయాలా? దానికి పాయపడుతుంది ఇది. కప్పు తీయని పెరుగు, సమానంగా నీళ్లు తగినంత ఉప్పు వేసి బాగా గిలకొట్టాలి. సర్వ్ చేసే ముందు నాలుగైదు మిరియాల పొడి, అయిదారు పుదీనా ఆకులు వేసి ఇచ్చి చూడండి. ❑

# మనసు మాట లిఖిద్దాం !



ఆడవాళ్ల మనసు సున్నితం.. చాలామంది అనే మాటే ఇది! అందుకేనేమో ఎక్కడ నవ్వుతారో, నలుగురూ ఏమనుకుంటారోనని చిన్నవే అని సర్దిచెప్పుకొని మనసులో బోలెడు సమస్యలు దాచేసుకుంటాం. అవి మెదడుపై ఎంత ఒత్తిడి పెంచుతాయో తెలుసా? దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలకూ దారితీస్తాయట. అందుకే బయట పెట్టమంటున్నారు నిపుణులు.

❖ చెప్పలేకే కదా బాధంతా అంటారా? ఓ పెన్ను, కాగితం తీసుకొని కోపం, బాధ ఏదైనా రాయండి. దాని వెనుకనున్న కారణాన్నీ చేర్చండి. ఎవరైనా చూస్తారన్న భయం ఉంటే మొబైల్ లేదా ల్యాప్‌టాప్‌లోనైనా ప్రయత్నించవచ్చు. ఇక్కడ రాత నైపుణ్యాలే అవసరం లేదు. కాబట్టి, స్వేచ్ఛగా రాసేయండి.

❖ ఎప్పుడూ బాధలే అయితే బోర్ కొట్టదూ! బాగా ఆనందం అనిపించిన విషయాల్నీ రాస్తుండండి. ఆరోజు పెద్దగా చెప్పుకోదగ్గది ఏమీ లేదనుకోండి. రోజు మొత్తం ఎలా గడిచిందో చేర్చండి. ఒక్కలైను అయినా ఫర్లేదు. రోజూ 5 నిమిషాలు మీ మనసులోని మాటను రాతల్లో ఉంచడం తప్పనిసరి చేసుకోవాలి.

❖ రాయలేను.. మాటల్లోనూ చెప్పలేను అంటారా? పోనీ బొమ్మలు, కార్టూన్లు, డూడుల్స్.. వెతకాలే కానీ బోలెడు మార్గాలు. ఆలోచనలు ఏవైనా వాటిల్లో పెట్టేస్తే సరి. ఇది ఎవరో చూడాలని కాదు. మీ మనసును మీ ముందు ఉంచుకునే మార్గం మాత్రమే. కాబట్టి, ధైర్యంగా ప్రయత్నించే యొచ్చు.

❖ వాక్యాల చివర్లో మీ మనసును తెలిపే ఎమోజీలు చేర్చండి. వారం పూర్తయ్యాక వెనక్కి తిరిగి రాసినదంతా ఓసారి చూసుకుంటే మనసు ఎంత తేలికపడిందో అర్థమవుతుంది. ఏ మూలో బాధ. అసహనం మిగిలినా ఈ ఎమోజీలు మూడ్‌ని మార్చేస్తాయట.

❖ మనసులోని మాట వాక్యాల్లో పెట్టేప్పుడు దాన్ని ఒక క్రమంలో రాయాలి. బాధనంతా అర్థమయ్యేలా చెప్పాలని చాలా ఆలోచిస్తాం. ఇక్కడ మధ్యలో ఆపే, గేలి చేసే అవకాశాలు ఉండవు. కాబట్టి, మనసు ఇట్టే తేలిక పడు

## అనురాగ మూర్తి మహిళ



ఓ మహిళా వందనం
అమ్మగా అదిశక్తిగా
తల్లిగా, చెల్లిగా, ఆలిగా, అక్కగా,
అందరికీ అనురాగం నీవే
జీవన లోకానికి పరమార్థం నీవే
అందరికీ ఆధారం నీవే
ఓ మహిళా వందనం !
మాతృదేవోభవ అమృతం లాంటి
అమ్మ అందరికీ అమ్మ
అమ్మ జగతి అద్భుతం
అమ్మ రూపం అపురూపం
అమ్మ అందరికీ దైవం
అమ్మ అందరికీ ఆధారం
నేడు అంతర్జాతీయ మహిళా
దినోత్సవం! శుభోదయం
ఈ లోకంలో ఎందరో మహిళలు
చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిన
అలనాటి మహిళా మణులు
భరతజాతిని కన్న మాతృభూమి
భారతమాతా వందనం
అందరికీ వందనం !
ఎందరో త్యాగమూర్తులు
ఎందరో వీర వనితలు
వీరనారీ మణులు
అందరికీ వందనాలు
మహిళాదినోత్సవం సందేశం
అందరూ బాగుండాలి
ఆరోగ్యంగా ఉండాలి
ఆనందంగా ఉండాలి
మహిళాలోకం అందరికీ
ఆదర్శం కావాలి
మహిళాదినోత్సవం శుభాకాంక్షలు!

- ఎల్. ప్రఫుల్ల చంద్ర

## ఆధ్యాత్మికం

# నకులుడు

పాండవులలో నకుల కుమారుడు అపురూప సౌందర్యవంతుడు అన్నిటికి మించి అందగాడు ద్రౌపది పాండవులయిదు మందికి భార్య అయినా ఎక్కువగా ప్రేమించిది, నకులుడినే తర్వాత భీముడిని ఆమె ఎక్కువగా ఆరాధించింది. భీముడికి, ద్రౌపదికి మధ్య ఉన్న సంబంధం ఒక అనిర్వచనమైనది తన కష్టాలన్నీ ఎక్కువగా భీముడితోనే పంచుకుంది. అర్జునుడు సొంతం చేసుకున్న ద్రౌపదిని, తన తల్లి చెప్పిన మాట ప్రకారం ఆమె అందరికి పత్ని అయింది. అయితే ఆమె అర్జునుడితో ఉండినది స్వల్పకాలమే. ఎక్కువగా నకులుడితోనే ఆమె కాలం గడిపింది. బాధలన్నీ భీముడితోనే పంచుకుంది. తన పగను తీర్చుకుంది. పాండవులు జూదంలో ఓడినప్పుడు ద్రౌపదిని జుట్టు పట్టుకుని ఈడ్చుకువచ్చి దుషాసనుని చూచి, భీముడు రౌద్రుడయి నీ రొమ్ములు చీల్చి రక్తంతో ద్రౌపది కురులు తడుపుతాను అన్నప్పుడు ద్రౌపది భీకరంగా అంతవరకు ఈ కురులు ముడి వేయను అని చెప్పి తన ప్రతిజ్ఞ నెరవేర్చుకుంది. విరాట రాజు కొలువులో ఉన్నప్పుడు సైరంధ్రిగా ఉన్న ద్రౌపదిని చూసి కీచకుడు మోహించినప్పుడు ముందు తప్పించుకుని తన బాధను భీముడితో చెప్పుకుని కుమిలి కుములి ఏడ్చింది. ఆ సమయంలో ద్రౌపదిని ఓదార్చింది. ఆమెకు ఊరట నిచ్చి మాటను చెప్పింది భీముడే. భీముడు చెప్పినట్లుగా నర్తనశాలకు కీచకుడిని రప్పించి, అక్కడ ద్రౌపది వేషంలో భీముడిని చూడగానే కోపోద్రిక్తుడైన కీచకుడు, భీమునితో ద్వంద్వయుద్ధంలో తలపడి చివరకు మరణిస్తాడు. ఆ విధంగా ద్రౌపది అనేక కష్టాలలో తన బాధలను ఒక్క భీముడితోనే పంచుకుంది. వారిద్దరి మధ్య శారీరక సంబంధం కంటే అనురాగ బంధమే ఎక్కువ పాండవులందరిలో ఆమె ఎక్కువగా నకులునితోనే గడిపింది. రమించిది కూడా. అయితే ద్రౌపది అందరిని సమంగా ప్రేమించినా, కాస్త ఎక్కువ పాలు నకునితోనే ఉండేది. అందానికి ఆమె ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చేది. పాండవులలో అందరు అందగాళ్ళే అయినా, నకులుడే అత్యంత అందగాడు.

- కనుమ ఎల్లారెడ్డి

# ఒత్తైనజుట్టుకి పాలకూర !



**తక్కిన ఆకుకూరలతో పోలిస్తే పాలకూర శిరోజాలకి ఎక్కువ మేలు చేస్తుందని తెలుసా? యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పాలకూర జుట్టు బలంగా ఎదగడానికి తోడ్పడుతుంది.**

కెరాటిన్, కొలాజిన్ ఈ రెండూ జుట్టు ఎదగడానికి చాలా అవసరం. విటమిన్ బి, సిలు పుష్కలంగా ఉండే పాలకూర ఈ రెండింటినీ సమృద్ధిగా అందించి జుట్టు రావడానికీ, వేగంగా పెరగడానికీ సాయం చేస్తుంది దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు మాడు ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి. పాలకూరలో పుష్కలంగా ఉండే ఇనుము వెంట్రుక మొదళ్లకు ఆక్సిజన్ అందించి అవి రాలకుండా చూస్తుంది. అలాగే వారంలో ఒకటి, రెండు సార్లు ఈ స్మూథీని తాగి చూడండి. శిరోజాలు ఆరోగ్యంగా బలంగా మారతాయి.

**పాలకూర స్మూథీ...**



**కావాల్సినవి :** అరటిపండు- ఒకటి, పాలకూర-అరకప్పు, బొప్పాయిముక్కలు-అరకప్పు, కొబ్బరిపాలు- అరకప్పు

**తయారీ :** వీటిని బ్లెండర్‌లో వేసి చక్కని స్మూథీలా అయ్యేంతవరకూ బ్లెండ్ చేసుకుంటే సరిపోతుంది. పాలకూరని ఆహారంలో ఎంత ఎక్కువగా చేర్చుకుంటే మీ శిరోజాలు అంత అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తాయి. ❑




## మోతేరా వేదికగా చివరిటెస్ట్‌పైనే

# టీమిండియా ఫోకస్

## ఆసీస్ వర్సెస్ భారత్ మెగా ఫైనల్ టెస్ట్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటికే మూడు టెస్టులు ముగిస్తే చివరిదైన నాలుగోటెస్టు ఈనెల 9న అహ్మదాబాద్‌వేదికగా మోతేరా స్టేడియంలోప్రారంభం అవుతోంది. తొలి రెండు టెస్టుల్లో గెలిచి ఉత్సాహం మీదున్న భారత్‌కు ఇండోర్‌లో ఆస్ట్రేలియా షాకిచ్చింది. టీమిండియా బ్యాటర్లు స్పిన్ ఉచ్చులో విలవిల్లాడారు. పర్యాటక జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో మ్యాచ్‌లో గెలిచింది. దీనితోప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరాలంటే చివరిటెస్టులోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి. దీనితో చివరి టెస్టుకోసం భారత జట్టులో మార్పులుచేసే అవకాశం కనిపిస్తోంది. టీమిండియా తుదిజట్టులో రెండులేదా మూడు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. మహ్మద్‌సిరాజ్‌స్థానంలో మహ్మద్ షమీని ఆడించే అవకాశం ఉంది. మూడో టస్టులో రాణించిన ఉమేశ్‌ఆదవ్‌ను చివరిటెస్టులోనూ కొనసాగించే ఛాన్స్ ఉంది. మొదటి రెండు టెస్టులు ఆడిన షమీ ఏడు వికెట్లు తీసాడు.

తెలుగుయువకుడు వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటివరకూ వవికెట్లవెనుక మంచి ప్రదర్శనేచేసాడు. క్యాచ్‌లు అందుకోడంలో స్టంపింగ్‌చేయడంలో చురుగ్గా వ్యాహరించాడు. బ్యాటింగ్‌పరంగా మాత్రం భరత్ ఇబ్బందిపడ్డాడు. ఢిల్లీ టెస్టులో పర్వాలేదనిపించినా ఇండోర్‌లోమాత్రం ఆకట్టుకోలేకపోయాడు. దీనితో ఆతడి స్థానంలో ఇషాన్‌కిషన్‌ను బరిలోకి దింపే అవకాశం లేకపోలేదు. జార్ఖండ్ తరపున దేశవాళీ క్రికెట్‌లో ఆడిన ఇషాన్‌కు స్పిన్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. బ్యాటింగ్‌పరంగా శ్రేయస్ అయ్యర్ నాలుగు ఇన్నింగ్‌ల్లో 42 పరుగులు మాత్రమేచేసాడు. అందులో ఒక ఇన్నింగ్స్‌లోచేసిన పరుగులే 26. దీనితో చివరి టెస్టులో ఆతడిని తప్పించి సూర్యకుమార్‌యాదవ్‌ను ఆడించే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఒక్కటెస్టు మ్యాచ్ మాత్రమే ఆడినా సూర్య మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇండోర్‌వేదికగా జరిగిన మూడో టెస్టులో మహ్మద్ సిరాజ్‌కు పెద్దగా ఛాన్స్‌రాలేదు. నాలుగోటెస్టులో ఒక్కపేసర్‌నుమాత్రమే బరిలోకి దించితే సిరాజ్‌స్థానంలో కుల్దీప్‌యాదవ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు. గత ఏడాది డిసెంబరులో కుల్దీప్ యాదవ్ ఎనిమిది వికెట్లతో సత్తా చాటాడు. ఒకవేళ ఇద్దరు పేసర్లను ఆడించాలని భావిస్తేమాత్రం ఈ సిరీస్ బౌలింగ్‌లో పెద్దగా ప్రభావంచూపలేకపోయిన అక్షర్‌పటేల్ స్థానంలో కుల్దీప్‌యాదవ్‌ను ఆడించే ఛాన్స్ ఉంది.

# ఐపిఎల్ 2023 సీజన్‌నుంచి 'డిఆర్ఎస్' పరిధి పెంపు!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ జట్లకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఐపిఎల్ 16వ సీజన్‌నుంచి డిఆర్ఎస్‌ను మరింత విస్తరిస్తున్నారు. ఔట్, నాటౌట్‌కే కాకుండా ఇకపై నోబాల్, వైడ్‌బాల్‌లకు కూడా ఆటగాళ్ల సమీక్ష కోరేలా నిబంధనలు మార్చారు. ఇప్పటికే వుమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో ఉపయోగిస్తున్నారు. వుమన్‌ప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌లో గుజరాత్ జెయింట్స్,ముంబయి ఇండియన్స్‌మధ్య మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రసీత్ వైడ్‌బాల్ పరంగా డిఆర్ఎస్‌కోరింది. పలితం హర్మన్‌కు అనుకూలంగా వచ్చింది. ఢిల్లీ కేపిటల్స్, ఆర్సీబి పోరులో కూడా ఈ రూల్‌ను వాడారు. మేఘన్ షూట్ ఫుల్‌టాస్‌గా వేసిన డెలివరీని అంపైర్ నోబాల్‌గా ప్రకటించలేదు. దాంతో బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ సమీక్ష కోరింది. సఫలం కాలేదు. యుపి వారియర్స్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ల్లోను ఇలాంటి సమీక్షలే కోరారు. ఒక్కోసారి అంపైర్‌తీసుకునే ఒక తప్పుడు నిర్ణయంతో మ్యాచ్ దమనమే మారిపోతున్నది. కొన్నిసార్లు గెలవాల్సిన మ్యాచ్‌లు ఓడిపోవాల్సి వస్తోంది. గతంలో ఇన్నింగ్స్ చివరి బంతులో నోబాల్ అయినా అంపైర్లు ఇవ్వకపోవడంతో భారీ విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు ఆటగాళ్లు ఔట్ అయి పెవిలియన్‌కు చేరారు. ఇకపై ఇలాంటి విమర్శలు రాకుండా ఉండేందుకు ఆటగాళ్లకు మరో అవకాశం ఇవ్వాలని బిసిసిఐ నిర్ణయించింది. ప్రస్తుతం జరుగుతున్న వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోనోబాల్, వైడ్‌బాల్‌కోసం సమీక్ష కోరేలా సిబంధనలు సవరించింది. గ్రౌండ్‌లో అంపైర్లు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించాలని క్రికెటర్లు కోరేఛాన్స్‌ఉంది. బ్యాటర్ ఔట్ అయ్యారోలేదో తెలుసుకోవచ్చు. వైడ్‌బాల్, నోబాల్ పరంగాను ఆన్‌ఫీల్డ్ అంపైర్‌నిర్ణయంపై సమీక్ష కోరవచ్చు అని డబ్ల్యుపిఎల్ నిబంధనల్లోనే చేర్చారు. రానున్న ఐపిఎల్ 2023సీజన్‌లోనూ ఈ రూల్ వర్తించనుంది.



# నవగిరేబ్యాట్‌పై ఎంఎస్‌డి07!

**ముంబయి:** భారత్‌లోప్రారంభం అయిన విమన్స్ ప్రీమియర్‌లీగ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్లేయర్లు ఒకరితో మరొకరు పోటీపడుతూ మంచి ఆటతీరు చూపుతున్నారు. ప్రతిమ్యాచ్‌కూడా ఆసక్తికరంగానే సాగుతోంది. తొలి డబుల్ హీడర్‌లోనే ఆర్సీబిపై ఢిల్లీ కేపిటల్స్ 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యూపి వారియర్స్ 3 వికెట్లతేడాతో గెలిచింది. యుపికి చెందిన కిరణ్ నవగిరే ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో అర్థసెంచరీతో సత్తాచాటింది. ఐదుఫోర్లు, రెండు సిక్స్‌లు బాదిన ఆమె 43 బంతుల్లో 53 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఆమె బ్యాటింగ్‌తో పాటు బ్యాట్‌మీద రాసిన అక్షరాలు కూడా ఆకట్టుకున్నాయి. కిరణ్ బ్యాట్‌పై స్పాన్సర్ లేబుళ్లు లేవు. దీనితో ఆమె తన బ్యాట్‌పై ఎంఎస్‌డి 07 అని స్కెచ్‌తో రాసుకుంది. గుజరాత్ జెయింట్స్ బౌలర్లపై నవగిరే ఎదురుదాడి చేస్తున్నపుడు వ్యాఖ్యాత ఆమె బ్యాట్‌పై ఉన్న అక్షరాలను గుర్తించారు. తన బ్యాట్‌పై ధోనీపేరు, ఆతడి జెర్సీ నంబర్ 07ను రాసుకున్న ఈ మహారాష్ట్రక్రికెటర్ తాను ధోనీకి ఏకలవ్య శిష్యురాలినని చెప్పకనే చెప్పింది. తాను దోనీని ఫాలో అవుతానని ఆతడిలా మ్యాచ్‌ఫినిష్‌చేయడమంటే ఇష్టమని చెప్పింది. అత్యంత నిరుపేదకుటుంబంనుంచి వచ్చిన కిరణ్ నవగిరే డబ్ల్యుపిఎల్‌లో బ్యాటింగ్‌చేస్తుండగా ఆమె తల్లితండ్రులు చిన్న ఎంట్లో అరుగుమీద నేలపై కూర్చుని ఫోన్లో ఆటను వీక్షించారు. కిరణ్‌బ్యాట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఆమెపై ధోనీ ఫ్యాన్స్‌తోపాటు నెటిజన్లు ప్రశంసల వర్షంకురిపించారు.




# పిఎస్ఎల్‌లో ఆఫ్రిది జట్టుకు తప్పని ఓటమి

**కరాచి:** పాకిస్తాన్ సూపర్‌లీగ్ 2023లో డిఫెండింగ్ ఛాంపియన్స్ లాహోర్ ఖలండర్స్‌కు తొలి ఓటమి ఎదురైంది. మంగళవారం పెషావర్ జాల్మీతోజరిగిన మ్యాచ్‌లో లాహోర్ ఖ్వాలండర్స్ 35 పరుగుల తేడాతో ఓటమి పాలయింది.

జట్టు కెప్టెన్ షాహీన్ ఆఫ్రిది 36 బంతుల్లో మూడుఫోర్లు ఐదు సిక్సులతో 52పరుగులుచేసాడు. హుస్సేన్ తలత్ 37 బంతుల్లో నాలుగు ఫోర్లు ఐదు సిక్సర్లతో 63 పరుగులుచేసి చితక్కొట్టినా ఓటమినుంచి తప్పించలేకపోయారు. పెషావర్ జాల్మీ బౌలింగ్‌లో అర్షద్ ఇక్బాల్, వహాబ్ రియాజ్‌లు చెరో మూడు వికెట్లు తీయగా అజ్మతుల్లా రెండు వికెట్లు తీసాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పెషావర్ జాల్మీ 19.3 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు నయీమ్ అయూబ్ 36 బంతుల్లో 68 పరుగులుచేసాడు. కెప్టెన్ బాబర్ ఆజమ్ 41 బంతుల్లో 50 పరుగులతో రాణించారు. ఇక కొహ్లెర్ కాడ్‌మోర్ 16 బంతుల్లో 36 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. లాహోర్ ఖలండర్స్ బౌలర్లలో షాహీన్ ఆఫ్రిది నాలుగు వికెట్లు తీయగా హ్యారిస్ రవూఫ్, జమాన్‌ఖాన్; రషీద్‌ఖాన్‌లు తలా రెండు వికెట్లు తీసారు.

# పరిస్థితిని బట్టి స్ట్రైక్‌రేట్ మారుతుంది!

## టీమిండియా సీనియర్‌బ్యాటర్ రాహుల్




**ముంబయి:** టీమిండియా బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో నాలుగు టెస్టుల సిరీస్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. టి20 ఫార్మాట్‌లో స్ట్రైక్‌రేట్‌పై సోషల్‌మీడియాలో తీవ్రస్థాయిలో కొనసాగుతున్న చర్చలపై టీమిండియా స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ స్పందించాడు. స్ట్రైక్‌రేట్‌పై అతిగా అంచనావేస్తున్నారని వ్యాఖ్యానించాడు. లఖ్‌నవూ కెప్టెన్ అయిన రాహుల్ గతసీజన్‌లో మెరుగ్గానే రాణించాడు.


లక్నో జట్టు కొత్త జెర్సీ లాంచ్ సందర్భంగా రాహుల్ గౌతమ్ గంభీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెఎల్‌రాహుల్‌మాట్లాడుతూ ఫార్మాట్ ఏదైనాసరే స్ట్రైక్‌రేట్ కీలకమే కానీ దానిని అతిగా అంచనావేసి చెప్పడం సరైనపద్ధతికాదన్నాడు. ఇదేమాట గతంలోకూడా చెప్పానని, మళ్లీ అదే చెపుతున్నట్లు పేర్కొన్నాడు. పరిస్థితిని బట్టి స్ట్రైక్‌రేట్ మారుతుందని, మీరు మ్యాచ్‌లో 140 పరుగులనే ఛేదించాల్సి వస్తే అప్పుడు స్ట్రైక్‌రేట్ 200 అవసరం లేదు. అందుకే మ్యాచ్‌ను బట్టి బ్యాటింగ్ దూకుడుగా చేయాల్సి ఉంటుందని తెలిపాడు. గడచిన కొన్నేళ్లుగా భారత్ తరపున గొప్పగా రాణించలేకపోతున్న కెఎల్‌రాహుల్‌పై ఆసీస్‌తో మూడో టెస్టులో వేటుపడింది. అయితే ఆతడిస్థానంలో వచ్చిన గిల్‌కూడా గొప్పగా ఏమీ ఆడలేదు. దీనితో నాలుగోటస్టులో రాహుల్‌కు చోటు కల్పించాలన్న డిమాండ్‌కూడా భారీ ఎత్తున వినవస్తోంది.

# పెట్టుబడులకు ఈ స్టాక్స్ అనుకూలం: యాక్సిస్ సెక్యూరిటీస్

**ముంబై, మార్చి 7:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువగా ఆసక్తి చూపుతు న్నాయి. అయితే చాలా మందికి ఉన్న సమస్య ఏమిటంటే ఎలాంటి కంపెనీలను, షేర్లను ఎంచుకుని ఇన్వెస్ట్ చేయాలనే అవగాహన తక్కువగా ఉంటుంది. ఇలాంటి కారణాల వల్ల చాలా మంది నష్టా లను పొందుతున్నారు. దేశంలోని ప్రఖ్యాత బ్రోకరేజ్ యాక్సిస్ సెక్యూరిటీస్ కొన్ని కంపెనీల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలను గుర్తించింది. దీర్ఘకాలంలో ఆ కంపెనీల్లో వృద్ధికి అవకాశం ఉన్నట్లు విశ్వసిస్తోంది. మొత్తం మార్కెట్‌కు మధ్యస్థ, దీర్ఘకాలిక దృక్పథం సానుకూలంగా ఉన్నప్పటికీ, స్వల్పకాలంలో మార్కెట్ అస్థిరత కనిపించవచ్చని బ్రోకరేజ్ హౌస్ పేర్కొంది. మంచి కంపెనీల షేర్లను బై ఆన్ డిప్స్ కింద కొనుగోలు చేయవచ్చని బ్రోకరేజ్ అభిప్రాయపడింది. ఈ నెలలో పెట్టుబడులు పెట్టేందుకు యాక్సిస్ బ్రోకరేజ్ అన్ని కంపెనీల షేర్లను ఇన్వెస్టర్లకు సూచిస్తోంది. ఇందుకోసం టాప్ కంపెనీలను పిక్ చేయడంతో పాటు వాటికి టార్గెట్ ధరలను కూడా బ్రోకరేజ్ వెల్లడించింది. ఐసిఐసిఐబ్యాంకు టార్గెట్ ప్రైస్ రూ.1,150, టెక్ మహీంద్రా టార్గెట్ ధర రూ.1,300, మారుతి సుజుకి ఇండియా టార్గెట్ ధర రూ.9,760, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టార్గెట్ ధర రూ.750, దాల్మియా భారత్ టార్గెట్ ధర రూ.2,120, ఫెడరల్ బ్యాంకు టార్గెట్ ధర రూ.170గా యాక్సిస్ సెక్యూరిటీస్ అంచనా వేసింది. యాక్సిస్ సెక్యూరిటీస్ తన ఇన్వెస్టర్ల కోసం మొత్తం 16 షేర్లను కొను గోలు కోసం సిఫార్సు చేసింది. ఇందులో వరుణ్‌బెవరేజెస్ టార్గెట్‌ధర రూ.1,500, అశోక్‌లేలాండ్ టార్గెట్‌ధర రూ.175, ఇన్ఫోసిస్ టార్గెట్‌ధర రూ.1,800, పిఎన్‌జి ఇన్‌ఫ్రా టార్గెట్ ధర రూ.390, ఐటిసి టార్గెట్ ధర రూ.377, హెల్త్ కేర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ టార్గెట్ ధర రూ.330, ప్రజ్ ఇండస్ట్రీస్ టార్గెట్ ధర రూ.550, సిసిఎల్ ప్రోడక్ట్స్ టార్గెట్ ధర రూ.650, పాలిక్యాబ్ ఇండి యా టార్గెట్ ధర రూ.3,390, బజాజ్ ఫైనాన్స్ టార్గెట్ ధర రూ.7,400గా సిఫార్సు చేసింది.

# మెటాలో మరోసారి ఉద్యోగాల కోత!

**వాషింగ్టన్, మార్చి 7:** ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటా మరింత మంది ఉద్యోగులను తొలగించే యోచనలో ఉన్నట్లు సమాచారం. బహుశా వచ్చే వారంలోనే సదరు ఉద్యోగులకు సమాచారాన్ని అందచేసే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. నవంబరులోనే మెటా 11వేల మందిని తొలగించిన విషయం విదితమే. భారీ ఎత్తున సిబ్బందిని తగ్గించుకునే యోచనలో మెటా ఉన్నట్లు తెలుస్తోంది. అవసరం లేని బృందాలన్నింటినీ తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఫలితంగా మరోసారి వేలాది మంది ఉద్యోగులు ఇంటిబాట పట్టకతప్పదని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మెటాకు వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గింది. దీంతో ఆర్థిక లక్ష్యాలను చేసుకోవడం కష్టతరంగా మారింది. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు అనివార్యమయ్యాయి. అందులో భాగంగానే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకుంటోంది. మరోవైపు వర్చువల్ రియాలిటీ వేదిక మెటావర్స్‌పై మెటా భారీ ఎత్తున ఖర్చు చేస్తోంది. దీని పరిశోధన, అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తోంది. దీని పరిశోధన, అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఆర్థిక వనరులను వెచ్చిస్తోంది. దీని నుంచి ఆదాయం రాబట్టుకోవడానికి ఇంకా సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత వనరులను జాగ్రత్తగా వినినియోగించుకొనేందుకు ఖర్చులను తగ్గించుకుంటోంది.





# బ్యూటీ వ్యాపారంలో రిలయన్స్ దూకుడు!

**న్యూఢిల్లీ, మార్చి 7:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ వేగంగా విస్తరిస్తోంది. అయితే అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ వ్యాపారం కుమార్తె ఇషాఅంబానీచేతికి వెళ్లిన తర్వాత గతంలో ఎన్నడూ చూడనివేగంతో దూసుకుపోతోంది. తాజాగా రిలయన్స్ రిటైల్ తన ఇ-కామర్స్ బ్యూటీ ప్లాట్‌ఫారమ్ తీరాను ప్రారంభించేందుకు సిద్ధమైంది. దీనికి తోడు త్వరలో తన ఆఫ్‌లైన్ స్టోర్లను విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి స్టోర్‌ను ముంబై నగరంలో ఏప్రిల్‌లో ఓపెన్ చేస్తోంది. రానున్న కాలంలో స్టోర్లను దేశం లోని తర నగరాలకూ విస్తరించేందుకు రిలయన్స్ గ్రూప్ సిద్ధంగా ఉంది. వీటిని 'షాప్-ఇన్-షాప్' , స్వతంత్ర ఫార్మాట్‌లలో ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ అధికారి ఒకరు వెల్లడించారు. కంపెనీ తన తీరా స్టోర్స్ ద్వారా మేకప్, స్కిన్ కేర్, హెయిర్ కేర్, బాతింగ్, సువాసన లు, మెన్స్ బ్యూటీ, లగ్జరీ ఉత్పత్తులను అందించ నుంది. ప్రస్తుతం ప్లాట్ ఫారమ్ రిలయన్స్ ఉద్యోగులందరికీ అందుబాటులో ఉంది. అయితే త్వరలో సాధారణ ప్రజల కోసం తెరవబడుతుందని రిలయన్స్ రిటైల్ డైరెక్టర్ వెల్లడించారు. తీరా స్టోర్‌లు వర్చువల్ ట్రై-ఆన్స్, కస్టమైజ్డ్ సిఫార్సుల వంటి అనేక సాంకేతిక సౌకర్యాలను కలిగి ఉంది. లగ్జరీ ఉత్పత్తులు తీరా రెడ్ అనే ప్రత్యేక వర్గం కింద రిటైల్ చేయబడతాయి. గత సంవత్సరం రిలయన్స్ రిటైల్ మేకప్ అండ్ పర్సనల్ కేర్ బ్రాండ్ ఇన్‌సైట్ కాస్మటిక్స్‌లో నియంత్రణ వాటాను కొనుగోలు చేసిన విషయం విదితమే.

# అకస్మాత్తుగా పనిచేయని ట్విట్టర్ లింక్స్

**వాషింగ్టన్, మార్చి 7:** సోమవారం రాత్రి ట్విట్టర్ అకస్మాత్తుగా కొన్నిగంటల పాటు నిలిచిపోయింది. ట్విట్టర్‌లో లింక్స్ పనిచేయక కొందరు ఇబ్బంది పడితే, మరికొందరికి తమ ఫీడ్‌లో ఇతరుల ట్వీట్స్ కనబడలేదు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈలోపు ట్విట్టర్ సిబ్బంది రంగంలోకి దిగడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ట్విట్టర్ ఎపిఐలో తప్పుడు ఆర్పులతో ఈ పరిస్థితి తలెత్తినట్లు ప్లాట్‌ఫార్మర్ అనే టెక్ రంగ విశ్లేషణ సంస్థ తాజాగా వెల్లడించింది. ఈ సమయంలో విధుల్లో ఒక్కరే ఇంజినీర్ ఉన్నారని, ఆయన చేసిన పొరపాటు ఫలితంగానే ట్విట్టర్ కొన్ని గంటల పాటు స్తంభించిపోయిందని పేర్కొంది. ఎపిఐ మార్పులతో ట్విట్టర్ స్తంభించిపోవడమే కాకుండా అంతర్గత వ్యవస్థల్లోనూ సమస్యలు తలెత్తినట్లు సమాచారం. దీంతో ఇతర విభాగాల్లోని ఇంజినీర్లు రంగంలోకి పరిస్థితిని చక్కదిద్దారు. ఘటనపై ఎలాన్ మస్క్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా ఈ విషయమై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎపిఐ కోడ్‌మొత్తం టచ్ చేసే కుప్పకూలేలా తయారైందని వ్యాఖ్యానించారు. కోడ్ మొత్తాన్ని మార్చాల్సి వస్తుందేమోనని కూడా అనుమానం వ్యక్తం చేశారు. ఖర్చుల తగ్గింపు పేరిట మస్క్ ట్విట్టర్‌లో ఉద్యోగుల తొలగింపునకు దిగాక సాంకేతిక సమస్యలు పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.